RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:226 హైదరాబాద్, గురువారం, 13 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

## ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా?: సీఎం రేవంత్‌రెడ్డి

%హైదరాబాద్: నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిందని, రాష్ట్ర సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను చెప్పినట్లు సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందనలు తెలిపారు. కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలన్నారు.

"కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50వేలకు పైగా నియామకాలు చేపట్టాం. ఉద్యోగ నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న



చిక్కుముళ్లు విప్పుతూ సమస్యలు పరిష్కరించాం. గతంలో సంతలో సరకులా ప్రశ్నపత్రాలు అమ్మారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని పెద్దలు చెప్పారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7లక్షల మంది విద్యార్థులు ఉన్నారు.

## నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష భేటీ: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు బహిరంగ లేఖ రాశారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలనుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

"జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణకు ప్రమాదం. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలి. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం. త్వరలోనే భేటీకి సంబంధించిన తేదీ, వేదిక



ప్రకటిస్తాం" అని లేఖలో పేర్కొన్నారు.

## రైతుల వెన్నంటే రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్

రైతు,యువత,మహిళ సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల కు సరైన ప్రాతినిధ్యం కల్పన కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. బుధవారం గవర్నర్ ఉమ్మడి సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు గవర్నర్ ని స్పీకర్ మండలి చైర్మన్ సీఎం సహా పలువురు మంత్రులు స్వాగతం పలికారు. సభ లో ప్రసంగించిన గవర్నర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.రైతులకు తమ ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని అన్నారు.దీంతో పాటు రైతు కూలీలకు సైతం దన్నుగా నిలుస్తుందని చెప్పారు.తెలంగాణ ఇప్పటికే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా రూపాంతరం చెందుతుందని అన్నారు.మహిళ శక్తి ని



గుర్తించిన ప్రభుత్వం వారికి చేయూత ను అందించేందుకు అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కాగా యువత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని గవర్నర్ తెలిపారు.నైపుణ్యత పెంపొందించేందుకు స్కిల్ వర్సిటీ సహా పలు సంస్థలను ఏర్పాటు చేసిందన్నారు.వైద్య,విద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.హైదరాబాద్ ను ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దామని అన్నారు . కాగా శాసనసభ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరయ్యారు. సమావేశాల ప్రారంభానికి ముందు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు.

## క్యాబినెట్‌లోకి రాములమ్మ?

హైదరాబాద్, మార్చి 13,

కాంగ్రెస్ ఎమ్మెల్సీగా అనూహ్యంగా విజయశాంతి పేరును తెరమీదకు తెచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ప్రకటించిన మూడు పేర్లలో అద్దంకి దయాకర్ మినహా శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఉంటాయని ఎవరూ పెద్దగా ఎక్స్‌పెక్ట్ చేయలేదు. కానీ హఠాత్తుగా రాములమ్మను రంగంలోకి దించడం వెనుక కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్ వేసిందంటున్నారు. బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న కల్వకుంట్ల కవితకు దీటుగా ఉండే మహిళానేతగా విజయశాంతిని ప్రొజెక్ట్ చేయబోతోందట కాంగ్రెస్. అటు మండలిలో..ఇటు ప్రజాక్షేత్రంలో కవితను సమర్ధవంతంగా విజయశాంతి ఎదుర్కొంటారన్న భావిస్తున్నారట కాంగ్రెస్ నేతలు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విజయశాంతి సైలెంట్‌గా ఉంటున్నారు.ఓ రకంగా రాజకీయాలకు అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆమె పెద్దగా యాక్టీవ్‌గా లేరనే చెప్పాలి. అప్పుడప్పుడు పలు అంశాలపై ట్వీట్స్ చేయడం తప్పితే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడమే మానేశారు రాములమ్మ. ఇదిగో ఇలాంటి సమయంలోనే అనూహ్యంగా ఎమ్మెల్సీగా విజయశాంతి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం ఆసక్తికరంగా మారింది.అయితే అంతా అనుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని హఠాత్తుగా ఏమి రంగంలోకి ఏమీ దింపలేదని తెలుస్తోంది. పక్కా ప్రణాళికతో, ముందు చూపుతోనే రాములమ్మను తెరపైకి తీసుకువచ్చారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కూతురు కవిత చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు.అన్ని రాజకీయ అంశాల్లో తనదైన స్టైల్లో స్పందిస్తున్నారు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను మండలి నుంచి మొదలు అన్ని సందర్భాల్లో తీవ్రస్థాయిలో ఎండగడుతూ వస్తున్నారు. శాసనమండలిలో కవిత లేవనెత్తే అంశాలపై అధికార పక్షం సమర్థవంతంగా స్పందించడం లేదన్న టాక్ వినిపిస్తోంది. అందుకే కవితకు దీటుగా ఉండే మహిళా నేత అవసరం ఉందని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని తెరపైకి తీసుకొచ్చిందని అంటున్నారు.శాసనమండలిలో కవిత



ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉండగా..ఇప్పుడు విజయశాంతి కూడా ఎమ్మెల్సీగా మండలిలో అడుగుపెట్టబోతున్నారు. దీంతో ఇకపై మండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగే చర్చలు రసవత్తరంగా మారనున్నాయని భావిస్తున్నారు. మండలిలోనే కాకుండా రాజకీయంగా పలు అంశాల్లోనూ కవితను రాములమ్మ దీటుగా ఎదుర్కొని, అన్ని విషయాలలో సమర్ధవంతంగా సమాధానం చెబుతారని అంచనా వేస్తున్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే సమయంలో, విమర్శలు చేయడంలోనూ కవితను ఎదుర్కోవడంలో విజయశాంతి వాక్చాతుర్యం పనిచేస్తుందని కాంగ్రెస్ నేతలు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. అంతే కాదు గతంలో బీఆర్ఎస్‌లో కేసీఆర్‌తో కలిసి పనిచేసిన రాములమ్మ .. గులాబీ పార్టీని కూడా అన్ని అంశాల్లో కార్నర్ చేయడంలో సక్సెస్ అవుతారని అంచనా వేస్తున్నారు.కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను రాజకీయంగా దీటుగా విమర్శించే మహిళా నేతగా రాములమ్మను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశం లేకపోలేదని టాక్ గాంధీభవన్ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాములమ్మను పార్టీలో చేర్చుకున్నప్పుడు ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారట హస్తం పార్టీ పెద్దలు.అటు హామీని అమలు చేయడంతో పాటు ఇటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మీద బాణాలు ఎక్కుపెట్టేందుకు రాములమ్మ వాక్చాతుర్యం పనికొస్తుందని భావించారట కాంగ్రెస్ నేతలు. విజయశాంతి బీఆర్ఎస్‌ను ఎంతవరకు కార్నర్ చేయగలుగుతారో చూడాలి మరి.

## గవర్నర్ ప్రసంగం పెండ్లిలో చావు డప్పు కొట్టినట్లు ఉన్నది

### - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ మార్చి 13

ఇది గవర్నర్ ప్రసంగం కాదు గాంధీ భవన్ ప్రసంగమని ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ను మోసం చేసింది. బీసీల కోసం మాట్లాడిన ఎమ్మెల్సీని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాంగ్రెస్ తల్లిని సచివాలయంలో పెట్టారు, కాంగ్రెస్ తండ్రిని సచివాలయం బయట పెట్టారు.మేము అధికారంలోకి రాగానే కాంగ్రెస్ తల్లిని, తండ్రిని భద్రంగా గాంధీ భవన్ కు పంపిస్తాం.

ఎక్కడ పెట్టుకుంటారో పెట్టుకొండి.రాష్ట్రంలో 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.వారి కుటుంబాలకు భరోసా ఇచ్చే ఒక్కమాట గవర్నర్ నోటి నుంచి రాలేదు.రాష్ట్రంలో 35 శాతం కూడ రైతు రుణమాఫీ జరగలేదు.ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రైతు రుణమాఫీ 100 శాతం పూర్తి అయిందని రైతులు సంతోషంగా ఉన్నారని గవర్నర్ తో అబద్ధాలు చెప్పించారు.సాగు , తాగు నీటి సంక్షోభం రోజురోజుకు ఎక్కువ అయిపోతుంది. రేవంత్ రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి.సచివాలయంలో 20 శాతం కమిషన్ ల కోసం ధర్నాలు చేశారు.నో విజన్, ఓన్లి కమిషన్.కమిషన్



నుంచి వచ్చిన డబ్బులను ఢిల్లికీ మూటలు పంపుతున్నారు.ఒక లక్ష 62 వేళ కోట్ల రూపాయలు అప్పులు చేశారు.మా హయంలో నాలుగు గున్నర లక్షల కోట్లకు పైగా వ్యవసాయానికి ఖర్చు చేశాం.వరి ధాన్యం పెరిగిందని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు.ఊర్లోలల్లో కాంగ్రెస్ నాయకులను తన్ని తరిమి కొడుతున్నారు.30 శాతం కమిషన్ ఇస్తేనే మంత్రులు పనిచేస్తున్నారని స్వయంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చెప్తున్నారు. ఒక్క గ్యారెంటీ , 420 హామీల్లో ఒక్క హామీ ఇవ్వకుండా లక్ష 60 వేళ కోట్ల రూపాయిలు అప్పులు చేశారని అన్నారు.

## రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పెద్దఎత్తున పోటీ

హైదరాబాద్, మార్చి 13

తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ రేసు ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను ఎమ్మెల్యేల సంఖ్య ఆధారంగా అధికార కాంగ్రెస్‌కు నాలుగు, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ సీటు దక్కనున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నాలుగు ఎమ్మెల్సీ పదవులు దక్కనుండటంతో చాలా మంది ఆశలు పెట్టుకున్నారు.ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న వారంతా సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలు ఢిల్లీ పెద్దల వరకు విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. ఈసారి తమకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో సామాజికవర్గాల వారీగా, పార్టీ కోసం పనిచేసిన వారిలో ఎవరికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది.నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు దక్కుతాయని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలకు నిరాశపరిచే విషయం ఒకటి తెలిసిందట. నాలుగు ఎమ్మెల్సీ పదవుల్లో ఒక ఎమ్మెల్సీ పదవిని కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ కోరుతోంది. పొత్తులో భాగంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ పదవులను ఇస్తామని హామీ ఇవ్వగా..ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో ఒక బెర్తును ఇవ్వాలని వారు కోరుతున్నారు. దీంతో మిత్ర ధర్మాన్ని పాటించి సీపీఐకి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.నాలుగు ఎమ్మెల్సీ పదవుల్లో ఒకటి సీపీఐకి వెళ్లినా.. మూడు ఎమ్మెల్సీ పదవులు ఉంటాయని సరిపెట్టుకున్నారు కాంగ్రెస్ నేతలు. అయితే ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో మరో ఎమ్మెల్సీ సీటు ఎంఐఎంకు వెళ్లే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గడువు ముగుస్తున్న ఐదు ఎమ్మెల్సీల్లో ఒకరు ఎంఐఎం నేత ఉన్నారు. దీంతో ఆ ఎమ్మెల్సీ సీటును తిరిగి నిలబెట్టుకునేందుకు ఎంఐఎం ప్రయత్నిస్తోందట.తమకు ఓ ఎమ్మెల్సీ సీటు ఇవ్వాలని ఎంఐఎం సీఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్‌తో ఉన్న విధంగానే ఫ్రెండ్లీగా ఉందామని, భవిష్యత్‌లో కలిసి ముందుకు వెళ్తామని ఎంఐఎం, సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం.భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఎంఐఎంతో దోస్తీ చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. లోకల్‌బాడీ, గ్రేటర్ ఎన్నికల్లో ఎంఐఎం సహకారం అవసరమని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. అందుకే ఒక ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలంటున్న ఎంఐఎం విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందించే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.సీపీఐ, ఎంఐఎంకు చెరో ఎమ్మెల్సీ సీటు కేటాయించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి దాదాపు నిర్ణయం తీసుకోగా.. అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టి అనుమతి తీసుకోనున్నట్లు సమాచారం. ఇలా నాలుగు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు పోగా మిగిలిన రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పెద్దఎత్తున పోటీ ఉండటంతో ఎవరికి ఇవ్వాలన్నదానిపై తర్జనభర్జన కొనసాగుతోందట.ఆ రెండు సీట్ల కోసం దాదాపు పది మంది హస్తం నేతలు రేసులో ఉన్నారు. కొందరు ఆశావహులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సఖ్యతతో ఉంటూ లాబీయింగ్ చేస్తుంటే మరికొందరు ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేస్తున్నారట. ఆ రెండు బెర్తుల్లో పదవులు పొందే హస్తం పార్టీ అదృష్టవంతులు ఎవరో చూడాలి మరి.

=====================

## హైడ్రాకు ఫిర్యాదుల వెల్లువ..

### పెండింగ్‌లో 10వేలకు పైగా పిటిషన్లు

%హైదరాబాద్: ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి హైడ్రా చేస్తున్న కృషిని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఒకప్పటి చెరువుల పరిస్థితి, ఇప్పటి పట్టణీకరణ, హైడ్రా చేస్తున్న పనులపై బుధవారం ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజావాణికి నేరుగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా.. ఇంకా 10వేలకు పైగా పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.



భారత శక్తి
VOICE OF INDIAN

# సురక్షిత మంచినీరు ఎండమావేనా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది.దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది.ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందిఅధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# రాజధాని అయినా... మురికి వాడే...

విజయవాడ, మార్చి 12, (

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి 11ఏళ్లు పూర్తయ్యాయి. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగిసి ఏడాది సమీపిస్తోంది. విభజన గాయాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. పదేళ్లలో హైదరాబాద్ స్థాయిలో కాకపోయినా కనీసం ఓ మాదిరి నగరాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ పదేళ్లలో అభివృద్ధి చేసుకోలేక పోయింది.విజయవాడ నగరానికి పొరుగునే ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నగరం అమరావతి ఉంది. అమరావతి కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నా విజయవాడ రూపు రేఖలు మార్చే ప్రయత్నాలు మాత్రం జరగవు. విభజన తర్వాత పదేళ్లుగా విజయవాడ కేంద్రంగానే పాలనా వ్యవహారాలు సాగుతున్నా దానిని బాగు చేసే ఆలోచన మాత్రం పాలకుల్లో కనిపించడం లేదు. 2014 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగిన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చింది. కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఆంధ్రప్రదేశ్ తలరాత మారిపోతుందని అంతా భావించారు. 2014 డిసెంబర్‌లో రాజధాని ప్రాంతంపై స్పష్టత వచ్చిందిముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి చంద్రబాబు విజయవాడ కేంద్రంగానే రాజధాని కార్యకలాపాలు సాగుతాయని క్లారిటీతో ఉన్నారు. రాజధాని ఎక్కడ ఏర్పాటవుతుందనే స్పష్టత దాదాపు ఆర్నెల్ల తర్వాత వచ్చినా చంద్రబాబు మాత్రం విజయవాడ కేంద్రంగానే పాలనా వ్యవహారాలు చక్కబెట్టడానికి మొగ్గు చూపారు. హైదరాబాద్ నుంచి పాలనా వ్యవహారాలు నడిపించడం సరికాదనే ఉద్దేశంతో 2014లోనే విజయవాడలో నిర్మించిన పులిచింతల ఎస్‌ఈ కార్యాలయంలో సిఎం క్యాంపు కార్యాలయంగా మార్చారు. మొదట్లో దానిని అప్పటి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా కార్యాలయంగా చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత దానినే సిఎం క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నారు.దాదాపు ఏడాదిన్నర పాటు విజయవాడలో ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలోనే సిఎంఓ నడిచింది. చంద్రబాబు ఉండవల్లి మకాం మార్చిన తర్వాత కొంత కాలం పాటు దానిని ఏపీ హైకోర్టుగా వినియోగించారు. ఆ తర్వాత దానిని గవర్నర్ బస చేయడానికి వీలుగా రాజ్‌భవన్ చేశారు. 2014-19 మధ్య కాలంలో విజయవాడలో అంతకు మించి పెద్దగా మార్పు ఏమి రాలేదు. 2015 మే తర్వాత హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలను విజయవాడ తరలించాలని నిర్ణయించడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో కమిషనరేట్లు, ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. విజయవాడ శివార్లలో ఉన్న ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, తాడేపల్లి, ప్రసాదం పాడులో అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటయ్యాయి.మరికొన్ని కార్యాలయాలను విజయవాడ బస్టాండ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశారు. పదేళ్లుగా అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు సాగుతున్నాయి. పదేళ్లలో ప్రభుత్వ శాఖలు చెల్లించిన అద్దెలతో ఈ పాటికి వాటికి సొంత భవనాలు సమకూరి ఉండేవి. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని పట్టించుకోలేదు.పదేళ్లుగా విజయవాడ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ పరిపాలనా వ్యవహారాలు సాగుతున్నా విజయవాడ నగరంలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. 2002-2003లో చివరి సారి విజయవాడలో రోడ్లను విస్తరించారు. ఆ తర్వాత 2016 పుష్కరాల సమయంలో మరికొన్ని రోడ్లను విస్తరించారు. 2014లో, 2024లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ఏర్పాటైన ప్రత్యేకంగా విజయవాడ నగరాభివృద్ధి కోసం ఒక్క రుపాయి కూడా ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయలేదు. వరద నీటి ముంపు నివారణ కోసం కేంద్రం ఇచ్చిన వెయ్యి కోట్లను వరదలు రాని ప్రాంతాల్లో మురుగు నీటి కాల్వల కోసం ఖర్చు పెట్టేశారు. అవి కూడా అసంపూర్ణంగా ముగిశాయి.రాష్ట్ర విభజన తర్వాత విజయవాడలో పట్టణీకీకరణ విపరీతంగా పెరిగింది. నగరంలో రద్దీ పెరిగింది. కానీ అభివృద్ధి జాడలు మాత్రం లేవు. ఇప్పటికీ ప్రభుత్వం సభలు సమావేశాలు పెట్టుకోవాలంటే ప్రైవేట్ హోటళ్లనే ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. రాజధాని స్థాయి నగరంగా విజయవాడ ఎదిగినా అందుకు తగ్గ ఏ హంగు ఆర్భాటం అక్కడ కనిపించవు. అందుకే ఆలిండియా సర్వీస్ అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు పదేళ్లుగా శుక్రవారం మధ్యాహ్నం మాయమై సోమవారం ప్రత్యక్షం అవుతుంటారు.

విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి పట్టణాభివృద్ధి సంస్థగా ఉన్న ఉడాను రాజధాని నిర్మాణం కోసం సీఆర్‌డిఏగా మార్చారు. ఈ క్రమంలో సీఆర్‌డిఏ అంటే అమరావతి మాత్రమే అన్నట్టు మారిపోయింది. మిగిలిన పట్టణాల్లో అభివృద్ధి ఊసు లేకుండా పోయింది. సీఆర్‌డిఏ పరిధిలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 56 మండలాలు ఉంటే రాజధాని నిర్మాణం కోసం భూమిలిచ్చిన 29 గ్రామాలు తప్ప మరో ధ్యాస లేకుండా పోయిందని సీపీఎం నాయకుడు చిగురుపాటి బాబు రావు ఆరోపించారు. సీఆర్‌డిఏ చట్టంలో ఇండిస్ట్రియల్, ఇన్ ఫ్రా స్ట్రక్చర్, సీఆర్‌డిఏ పరిధిలోని నగరాలు, పట్టణాల అభివృద్ధి కోసం పదేళ్లలో ప్రత్యేకంగా ఏమి ఖర్చు చేయలేదని గుర్తు చేశారు.2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు రాజధాని ప్రాంతంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టినా వాటిని తాత్కలిక రాజధానిగా చెప్పుకుంటూ వచ్చారు. అంతర్జాతీయ సంస్థల డిజైన్లు, దేశ విదేశాల్లో పర్యటనలు, ప్రపంచ స్థాయి నగర నిర్మాణం కోసం తపించారు. ఈ క్రమంలో విజయవాడ, గుంటూరు నగరాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టలేదు. దీంతో కనీసం మధ్య స్థాయి నగరాలుగా కూడా అవి ఎదగలేకపోయాయి.2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ మరో రకమైన గండాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.చంద్రబాబు ప్రారంభించిన అమరావతి నిర్మాణాన్ని కొనసాగించడానికి ఇష్టపడని వైసీపీ అధ్యక్షుడు జగన్, విశాఖపట్నాన్ని గమ్యస్థానంగా మార్చుకోవాలని భావించారు. కాస్మోపాలిటిన్ కల్చర్ ఉన్న విశాఖతో ఆంధ్రప్రదేశ్ ఎక్కువ అభివృద్ధి చెందుతుందని భావించారు. దీంతో అమరావతి ఐదేళ్లు పక్కకు పోయింది. అదే సమయంలో ఐదేళ్లుగా విజయవాడ పొరుగునే ఉంటున్నా నగరాన్ని అభివృద్ధి చేయడం, పరిశ్రమల్ని ఆకర్షించడం, ఉపాధి కల్పించే ప్రాజెక్టులు విజయవాడకు తీసుకు రావడం వంటివి ఏమి జరగలేదు. ఇలా టీడీపీ అధికారంలో ఉన్నపుడు, వైసీపీ హయంలోను విజయవాడ నష్టపోయింది.

2014- 19 మధ్య కాలంలో విజయవాడ కేంద్రంగా రియల్ ఎస్టేట్ బూమ్ విపరీతంగా పెరిగింది. ఆరేళ్లుగా అది కోలుకోలేదు. గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విజయవాడ మార్కెట్‌లో స్తబ్ధత పోలేదు. పెట్టుబడుల్లో అపనమ్మకం, అనిశ్చితి కొనసాగుతున్నాయి. నిర్మాణాలు పూర్తైనా రెండు మూడేళ్లుగా ఖాళీగా ఉన్నవి గణనీయంగా ఉన్నాయి.అమరావతి నిర్మాణానికి చాలా సమయం ఉందని చంద్రబాబు భావించడం, ఆ తర్వాత అమరావతి కాకుండా విశాఖ వెళ్లిపోవాలని జగన్ భావించడం రెండూ విజయవాడను తీవ్రంగా దెబ్బతీశాయి. పొరుగు రాష్ట్రాల్లో మాదరి ఏపీలో కళ్లు జిగేల్ అనిపించే స్థాయిలో కాకున్నా కనీసం ఓ మోస్తరు అభివృద్ధి కూడా జరగలేదు. దీంతో ఇప్పటికి ఉపాధి కోసం హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలకు వెళ్లిపోవాల్సిన పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు.మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం వేల కోట్లను ఖర్చు చేస్తోంది. అందులో పదో వంతు ఖర్చుతో మరో రెండు, మూడు నగరాల్లో చేపట్టాల్సిన అవసరం ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌లో డబ్బులు పెట్టాలనుకునే పెట్టుబడిదారుల కళ్లకు జిగేల్మని కనిపించే ఒక పెద్ద నగరం, స్థిరమైన నగరం కనిపించడం లేదు. అమరావతితో పాటు విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాలకు మరో నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన ఉంది. ఈ దిశగా ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదు.

# సగం మందికి మెట్రోకు దూరమే

విజయవాడ, మార్చి 12,

ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీల్లో భాగమైన విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టుల డిపిఆర్‌లో విజయవాడ నగరంలో ప్రతిపాదించిన అలైన్మెంట్ చర్చనీయాంశంగా మారింది. విజయవాడలో సగం నగరాన్ని పూర్తిగా విస్మరించి తొలిదశ మార్గాన్ని ప్రతిపాదించడంతో దాని అసలు లక్ష్యం ఎంత మేరకు సాధ్యమవుతుందనే చర్చ జరుగుతోంది.విజయవాడ మెట్రో ప్రాజెక్టు ప్రతిపాదనలకు పదేళ్లు నిండి పోయాయి. ఢిల్లీ మెట్రో పాజెక్టుతో పాటు కొంకణ్ రైల్వే ప్రాజెక్టుల్ని తీర్చిదిద్దిన శ్రీధరన్ నేతృత్వంలో తొలిదశలో విజయవాడ మెట్రో చర్చలు నడిచాయి. ఆ తర్వాత విజయవాడ మెట్రో చర్చల నుంచి శ్రీధరన్ తప్పుకున్నారు. ఆయన స్థానంలో హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో కీలకంగా పనిచేసిన రామకృష్ణా రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.విజయవాడ మెట్రో ప్రాజెక్టు కసరత్తు మొదట్లో శరవేగంగా జరిగినా ఆ తర్వాత భూ సేకరణ సమస్యతో వెనకడుగు వేసింది. విజయవాడ నగరంలో మెట్రోకు అవసరమైన స్థల సేకరణపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రధానమైన మహాత్మగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డులో విలువైన భూముల్ని మెట్రో నిర్మాణం కోసం వదులు కోవడంపై అభ్యంతరాలతో ప్రాజెక్టు ఆలస్యమైంది.విజయవాడకు మెట్రో బదులు లైట్ మెట్రోతో పాటు తక్కువ భూసేకరణ అవసం అయ్యే రకరకాల ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఈలోపు ఐదేళ్లు గడిచి 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టేసింది. విభజన హామీల్లో భాగంగా కేంద్రం నుంచి విజయవాడ, విశాఖలకు మెట్రో ప్రాజెక్టులు రావాల్సి ఉన్నా వాటిని పట్టించుకోకుండానే మరో ఐదేళ్లు గడిచిపోయాయి. 2024లో మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే విజయవాడ మెట్రోలో కదలిక మొదలైంది.విజయవాడ మెట్రో తొలినాళ్ల నుంచి నగరంలో ఓ ప్రాంతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటూ డిపిఆర్‌లు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో నగరంలో అత్యంత రద్దీగా ఉండే పశ్చిమ ప్రాంతాన్ని మెట్రో ప్రాజెక్టులో విస్మరించారు. నగరంలోని పాతబస్తీ ప్రాంతాన్ని విస్మరించి ఈ ప్రణాళికలు రూపొందించారు. విజయవాడ నగరంలో చుట్టుపక్కల ఉన్న గ్రామాలను కలుపుకుని ప్రస్తుతం 15-20లక్షల జనాభా మాత్రమే ఉంది. నగరంలో ప్రధానమైన రెండు రోడ్లలో మాత్రమే మెట్రో కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నారు. పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌కు కిలో మీటర్ లోపు దూరంలో ఉన్న దుర్గగుడి, పాతబస్తీ కాళేశ్వరరావు మార్కెట్, విజయవాడ రైల్వే స్టేషన్ పశ్చిమ భాగం వంటి వాటిని మెట్రో ప్రాజెక్టులో భాగం చేయలేదు.పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి మొదలై అక్కడే ముగిసే రెండు కారిడార్లలో ఎంత మంది ప్రయాణిస్తారనే సందేహాలు కూడా ఉన్నాయి. విజయవాడ రైల్వే స్టేషన్‌కు ప్రస్తుతం ఐదు మార్గాలు ఉన్నాయి. పశ్చిమం వైపు రెండు టెర్మినళ్లు ఉన్నాయి. రైల్వే స్టేషన్ నుంచి గమ్య స్థానాలకు వెళ్లాలనుకునే ప్రయాణికులు కిలో మీటర్ ప్రయాణించే మెట్రో ఎక్కే బదులు ప్రత్యామ్నయ మార్గాల్లో వెళ్లి పోతారు.నగరానికి పశ్చిమం వైపున ఉన్న పాతబస్తీ, భవానీ పురం, గొల్లపూడి, ఇబ్రహీం పట్నం ప్రాంతాల్లో పట్టణీకరణ పదేళ్లలో గణనీయంగా పెరిగింది. నగర జనాభాలో సగం మంది పశ్చిమ ప్రాంతంలో నివసిస్తారు. తాజా డిపిఆర్‌లో విజయవాడ పశ్చిమ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారు. విజయవాడలో ప్రధానంగా ఉపాధినిచ్చే రంగాల్లో ఆటో మొబైల్ రంగంతో పాటు సేవా రంగం ప్రధానమైనవి. ఈ క్రమంలో నిత్యం పెద్ద సంఖ్యలో ఉపాధి కోసం పశ్చి ప్రాంతం నుంచి తూర్పు వైపు ప్రయాణిస్తారు. ప్రస్తుత డిజైన్‌తో వారికి ఎలాంటి ఉపయోగం ఉండదు.బస్టాండ్ కూడలిగా మెట్రో కారిడార్లు మొదలైతే కాలేజీ విద్యార్థులకు తప్ప మిగిలిన వారికి పెద్దగా దానితో ఉపయోగం ఉండదు. విస్తృత ప్రయోజనాలు, ప్రజా రవాణా లక్ష్యాలను విస్మరించి కారిడార్లను డిజైన్ చేశారనే విమర్శలు ఉన్నాయి. తొలి దశలోనే ఎక్కువ మంది ప్రయాణికులకు ఉపయోగపడేలా కనెక్టివిటీ కల్పించడంలో విఫలం అయ్యారు.



విజయవాడ-అమరావతి మెట్రో రైల్ డీపీఆర్‌కు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. విజయవాడ మెట్రో ప్రాజెక్టు ఫేజ్-1 లో కారిడార్ 1ఎ, 1బిగా నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం 38.4 కి.మీ మేర నిర్మిస్తారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టు డీపీఆర్‌ను మెట్రో రైల్ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు తొలి దశ పనులకు మొత్తం రూ.11,009 కోట్ల వ్యయం అంచనా వేసింది ప్రభుత్వం. భూసేకరణకు రూ.1152 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా మెట్రో రైల్ కార్పొరేషన్ డీపీఆర్ సిద్ధం చేసింది. విజయవాడ మెట్రో ఫేజ్-2 మూడో కారిడార్‌ను దాదాపు 27.75 కి.మీల మేర నిర్మించనున్నారు.విజయవాడ మెట్రో కారిడార్ 1ఎ లో గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ వరకు, కారిడార్ 1బిలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు, మూడో కారిడార్ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి వరకు రెండు దశల్లో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మూడు కారిడార్లలో సగం విజయవాడ నగరాన్ని పూర్తిగా వదిలేశారు. పాతబస్తీతో పాటు విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో ఉన్న నివాస ప్రాంతాలకు మెట్రోలో భాగస్వామ్యం కల్పించలేదు.

# తల్లికి వందనానికి కండిషన్లు...

నెల్లూరు, మార్చి 13,

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను శాసనసభలో పెట్టారు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశారు. అయితే లేనిపోని పథకాలపై దృష్టి పెట్టకుండా.. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు, ప్రధానమైన వాటినే అమలు చేయాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు.కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అయితే తొలి మూడు నెలల సొంత శాఖలపై పట్టు సాధించేందుకు మంత్రులు ప్రయత్నించారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టింది. మధ్యలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పల్లె పండుగ వంటి కార్యక్రమాలు నిర్వహణపై ఫోకస్ చేసింది. అయితే పాలన వరకు ఒకే కానీ సంక్షేమ పథకాల విషయంలో మాత్రం వెనుకబడింది. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు ప్రజల్లో ప్రభావితం చేసే సంక్షేమ పథకాల అమలుకు నిర్ణయం తీసుకున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను శాసనసభలో పెట్టారు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశారు. అయితే లేనిపోని పథకాలపై దృష్టి పెట్టకుండా.. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు, ప్రధానమైన వాటినే అమలు చేయాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనాలని చంద్రబాబు స్ట్రాంగ్ గా డిసైడ్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి.. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూలత మార్చుకోవాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే అంతర్గత సర్వేలు కూడా పూర్తి చేసిన చంద్రబాబు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పథకాన్ని అమలు చేయాలని చూస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి పేరిట పథకాన్ని అమలు చేసేవారు. ఇంట్లో ఒక పిల్లాడికి మాత్రమే పథకం వర్తింపజేశారు. ఏటా చదువుకు ప్రోత్సాహం కింద పదిహేను వేల రూపాయల మొత్తాన్ని అందించేవారు. అయితే తొలి సంవత్సరం వెయ్యి రూపాయలు కోత విధించారు. తరువాత ఏడాది రెండు వేల రూపాయలు తగ్గించేశారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకు 15000 రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. ఇప్పుడు ఆ హామీ అమలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. అయితే ఈ పథకం అమలు చేస్తే ప్రజల్లో ఒక రకమైన మార్పు ఖాయమని.. కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలత కూడా వస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తూ పనులు చేపడుతున్నారు. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ఒకవైపు అభివృద్ధి చూపిస్తూనే.. ఇంకోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పాజిటివ్ రావడం ఖాయమని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. అందుకే ఎంత కష్టమైనా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేయాలని చూస్తున్నారు. మరి ఇందులో ఎంతవరకు సఫలీకృతం అవుతారో చూడాలి.

## ఇందిరమ్మ ఇళ్లల్లో నాణ్యత లేదు

నల్గోండ మార్చి 12,

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. ఇందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇళ్లను కేటాయించింది. అయితే కొన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనే ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ లను నిర్మించారు. గృహ నిర్మాణ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణం జరిగింది. తాజాగా.. మూడు రోజుల కిందట.. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ప్రారంభించారు. అయితే ఇళ్ల నిర్మాణంలో నాణ్యతలేమి కొట్టి వచ్చినట్టు కనిపిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగమ వర్షిత్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి ఇంటి నిర్మాణంలో అప్పుడే కూలిపోయిన మెట్లను చూపిస్తూ సోషల్ మీడియాలో వీడియోలు విడుదల చేశారు. ఈ వీడియో నల్గొండ జిల్లా సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది.

## యధేచ్ఛగా ఇసుకను తవ్వేస్తున్నారు

### పట్టించుకోని రెవిన్యూ అధికారులు

ములుగు మార్చి 12,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీరు పేద కుటుంబాలకు ఇండ్ల కోసం వాగులోనుండి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా రైతులకు మిర్చి కల్లాలకు గాని, నూతన ఇండ్లకు తోలుకోవచ్చని ఆదేశించింది. కొంతమంది దీనిని ఆసరాగా చేసుకుని యూనియన్ పేరుతో ఇష్టారాజ్యంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా హనుమంతు వాగును తవ్వేస్తున్నారు.జిల్లాలోని కన్నాయిగూడెం మండలం బుట్టయిగూడెం గ్రామంలో కొద్దిరోజుల క్రితం ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్ల యూనియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ ఉంటే ఇసుక పుష్కలంగా తవ్వుకోవచ్చని, అంతేకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ఎవరైనా ప్రశ్నిస్తే మాకు యూనియన్ ఉందని అధ్యక్షుడు పేరు చెప్పి, విచ్చలవిడిగా రవాణా చేసుకోవచ్చనే దిశగా అక్రమార్కులు ఆలోచిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సపోర్ట్ దండిగా ఉండడంతో రెచ్చిపోతున్న ఇసుక అక్రమార్కులు ఒక్క ఇసుక లోడ్ ట్రాక్టర్ కు 1200 రూపాయలు తీసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెవిన్యూ అధికారుల కళ్ళముందే ఇంత జరుగుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గాంధీ నగర్లో దొంగల కాల్పులు

చిత్తూరు మార్చి 12,

చిత్తూరు జిల్లా గాంధీనగర్లో కాల్పుల కలకలం రేగింది. ఓ షాపులోకి చొరబడ్డ ఆరుగురు దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించారు. అప్రమత్తమైన యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు వెంటనే వచ్చి దొంగలను పట్టుకొనే ప్రయత్నం చేశారు. దీంతో ఓ వ్యక్తి మొదటి అంతస్తు నుంచి దూకడంతో గాయాలయ్యాయి. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు అతడితో సహా ముగ్గురిని అరెస్ట్ చేశారు. 2 తుపాకులు, బుల్లెట్లు స్వాధీనం చేసుకునట్లు సమాచారం.

## విదేశాల్లో విద్యకు సమాచారం

హైదరాబాద్విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అక్కడి యూనివర్సిటీల్లోని విద్య, ఉపాధితో పాటు పలు రకాల సమాచారం కోసం ఏఐఆర్సీ(అసోసియేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎన్రోల్మెంట్ మేనేజ్మెంట్) సంస్థతో సిఫియా(కన్సార్టియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్) ఒప్పందం దోహదం చేస్తుందని సిఫియా అధ్యక్షుడు శేఖర్ భూపతి అన్నారు. బంజారాహిల్స్లోని తాజ్డక్కన్ హోటల్లో ప్రపంచ వ్యాప్తంగా 450 సంస్థలతో అనుబంధం కలిగిన అమెరికాకు చెందిన ఏఐఆర్సీ సంస్థతో కన్సార్టియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్ సంస్థ ఒప్పందాన్ని కుదర్చుకుంది. ఈ ఒప్పందం వల్ల విద్యార్థులకు అమెరికా, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా దేశాల్లోని యూనివర్సిటీల్లో విద్యార్థుల ఏం కోరుకుంటున్నారో, ఎటువంటి కోర్సులు అవసరం అవుతున్నాయో అక్కడి యూనివర్సిటీ ప్రతినిధులు, ప్రభుత్వాలతో చర్చించేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. చాలా మంది సోషల్ మీడియాలో కొన్ని కనీస సమాచారం లేని న్యూస్ ఛానెల్స్ చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు అపోహ చెందుతున్నారని వారందరి ప్రశ్నలకు సమాధానంగా ఈ వేదిక పని చేస్తుందని ఏఐఆర్సీ ఈడీ డాక్టర్ క్లే హార్మన్ తెలిపారు. అమెరికాలో ఇప్పుడు యూనివర్సిటీల్లో విద్యార్థులకు ఉన్న రూల్స్ కొత్తవేవి కాదని అవి గతంలో కూడా ఉన్నవేనని కానీ కొంత మంది అవేవే ట్రంప్ వచ్చిన తర్వాత పెట్టినట్లు ప్రచారం చేస్తున్నారని అది కరెక్టు కాదని వారు అన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు విదేశాల్లో చదువుకునే విద్యార్థులు సంఖ్య అంతకంతకు పెరుగుతున్నదని అందులోనూ హైదరాబాద్ విద్యార్థుల సంఖ్య ఇంకా పెరుగుతున్నదని అన్నారు. వీసా పొందడంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి సరైన అవగాహన కల్పించి వీసా పొందేలా చేయడంలో ఆయా ఏజెన్సీలు కృషి చేయాలని వారికి పూర్తి అవగాహన ఉంటే వీసా పొందండం పెద్ద కష్టమేమి కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్సీ అధ్యక్షుడు డాక్టర్ రాబర్ట్ సమ్మర్స్ సిఫియా ఉపాధ్యక్షుడు సూర్య గణేష్ వాల్మీకి, సెక్రటరీ నవీన్ యాతపు, జాయింట్ సెక్రటరీ, గ్లోబల్ ట్రీ వ్యవస్థాపకులు శుభకర్ ఆలపాటి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణానికి రూ.64వేల కోట్ల ఖర్చు

విజయవాడ, మార్చి 12,

రాజధాని నిర్మాణానికి దాదాపు రూ.64వేల కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ ఏపీ అసెంబ్లీలో ప్రకటించారు. రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు, భూములు అమ్మడం,లీజుల ద్వారా నిధులు సేకరిస్తామన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు.అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు,భవన నిర్మాణాలు,ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందని వివరించారు. .ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.బహుళ పక్ష ఏజెన్సీలు, బ్యాంకుల నుండి లోన్ లు,కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటులను పొందడం ద్వారా అమరావతికి నిధుల సేకరిస్తున్నామని చెప్పారు. రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.2019-24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని...ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి గారు ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేసారని చెప్పారు.రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు,ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని చెప్పారు. ఐఈచి బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుందని, హడ్కో



నుంచి 11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుందని చెప్పారు.కేంద్రం గ్రాంట్ కింద మరో 1560 కోట్లు ఇస్తుందని అమరావతి లోపల భూములు అమ్మడం,లీజు ద్వారా అలాగే జాతీయ,అంతర్జాతీయ మార్కెట్ లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో తెలిపారు.అమరావతిలో 106 ప్రభుత్వ,ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో...మిగతావి రెండేళ్ళ,అసెంబ్లీ,సెక్రటేరియట్,హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.2014-19 మధ్యలో అమరావతిలో 131 సంస్థలకు 1277 ఎకరాలు కేటాయించగా....గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలతో కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు.గతంలో కేటాయించిన మొత్తం 31 సంస్థలకు 629.3 ఎకరాలు కొనసాగిస్తుండగా, రెండు సంస్థలకు 5.5 ఎకరాలు వేరొక ప్రాంతాల్లో కేటాయిస్తున్నామన్నారు.మరో 16 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయడంతో పాటు వేరొక చోట 48.74 ఎకరాలు కేటాయించామన్నారు.మరోవైపు 13 సంస్థలకు 177.24 ఎకరాలు గతంలో చేసిన కేటాయింపులు రద్దు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొత్తంగా 683.6 ఎకరాలను వివిధ సంస్థలకు కేటాయిస్తూ ఈనెల 10న జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ గారు ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని చేయలేదన్నారు.గత ఐదేళ్లలో రాజధాని కి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారని శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ - 5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారని వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నామని చెప్పారు.వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామన్నారు.

# యాక్షన్.. రియాక్షన్...

తిరుపతి, మార్చి 13,

వైసీపీ ప్రభుత్వం యాక్షన్‌కు ఇప్పుడు ఎన్ డీఏ ప్రభుత్వం రియాక్షన్. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయి, తమను ఇబ్బంది పెట్టిన నేతల టార్గెట్‌గా పావులు కదుపుతున్నారనేది ఓపెన్ సీక్రెట్. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా పని చేసిన వారితో పాటు పార్టీని భుజానికెత్తుకుని.. అప్పటి ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన నేతలపై వరుస కేసులు బుక్ అవుతున్న పరిస్థితి. ఎవరికీ మినహాయింపు ఉండదన్నట్టుగా అడుగులు వేస్తోంది కూటమి ప్రభుత్వం.లేటెస్ట్‌గా మాజీ ఎంపీ విజయసాయికి ఏపీ సీఐడీ నోటీసులు ఇచ్చింది. రాజకీయ సన్యాసం తీసుకున్నప్పటికీ ఆయనను వదిలట్లేదన్న చర్చ జరుగుతోంది. కాకినాడ పోర్టు వాటాల బదిలీ ఇష్యూలో విచారణకు హాజరుకావాలంటూ విజయసాయిరెడ్డికి ఏపీ సీఐడీ నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తర్వాత నెక్ట్స్ ఎవరు? అన్న ప్రశ్నకు సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌తో సస్పెన్స్‌కు తెరదించినట్లు అయింది. ఇప్పుడు పోసాని తర్వాత ఉమ్మడి కృష్ణా లేదా రాయలసీమ నేతలు క్యూలో ఉండొచ్చన్న టాక్ వినిపిస్తుండగా.. ఎవరి ఊహలకు అందకుండా వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి కేసు తెరమీదకు వచ్చింది.కాకినాడ సీపోర్టు వాటాలను బలవంతంగా లాక్కున్నారనే ఆరోపణలపై గతేడాది డిసెంబర్‌లో విజయసాయిరెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసులో ఇప్పటికే ఈడీ విచారణను ఎదుర్కొన్న విజయసాయిరెడ్డికి ఇప్పుడు సీఐడీ నుంచి పిలుపు వచ్చింది.కాకినాడ సీపోర్టు యాజమాని కేవీ రావు ఫిర్యాదుతో విజయసాయిరెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదైంది. అయితే ఈ విషయంపై దర్యాప్తు సంస్థలు ఫోకస్ చేయడంతో కాకినాడ పోర్టు వాటాలు దక్కించుకున్న అరబిందో కంపెనీ సీపోర్టు వాటాలను వెనక్కి ఇచ్చింది. పెద్దల సమక్షంలో రాజీ కుదిరినా, కేసు మాత్రం వాపసు తీసుకోకపోవడంతో సీఐడీ రంగంలోకి దిగింది. దాంతో వైసీపీ మాజీ నేతకు ఉచ్చు బిగించేలా అడుగులు వేస్తోందని అంటున్నారు.వాస్తవానికి కేసు రాజీ అయిన తర్వాత పోలీసు చర్యలు ఉండవని విజయసాయి భావించినట్లు చెబుతున్నారు. కానీ వాటాలు రిటర్న్ ఇవ్వడంతోనే ఇంకా ఇరికిపోయారన్న చర్చ జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి చంద్రబాబుపై అడ్డగోలుగా మాట్లాడారని.. టీడీపీ నేతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని కూటమి నేతలు చెబుతున్నారు. కాబట్టి రాజకీయాల్లో ఉన్నా లేకున్నా అడ్డగోలుగా వ్యవహరించినోళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు.కాకినాడ సీపోర్టు కేసే కాదు.. మాజీ స్పీకర్ కోడెల కేసు కూడా..విజయసాయిరెడ్డి మెడకే చుట్టుకునేలా కనిపిస్తోంది. 2019లో కోడెల శివప్రసాదరావు సూసైడ్ చేసుకున్నారు. కోడెల ఆత్మహత్య వెనక అప్పటి వైసీపీ ప్రభుత్వం వేధింపులు ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపించారు. అలా రాజకీయ రచ్చ నడుస్తూ వచ్చింది. ఇంతలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చేసింది. కోడెల ఆత్మహత్య వెనక వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నారని ఆరోపిస్తూ టీడీపీ నేతలు నరసరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆరేళ్ల క్రితం నాటి కోడెల కేసు ఇప్పుడు మళ్లీ జీవం పోసుకుని ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. రాజకీయాలకు గుడ్‌బై చెప్పినప్పటికీ కాకినాడ పోర్టు వాటాల వ్యవహారం, కోడెల కేసు విజయసాయిరెడ్డికి తలనొప్పిగా మారే అవకాశం ఉంది.ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపిస్తోంది కూటమి. ఈ విషయంపై ఏపీ అసెంబ్లీలో చర్చ జరిగిన తెల్లారే ఏసీబీ విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఆడుదాం ఆంధ్రా కోసం గత ప్రభుత్వం రూ.120 కోట్లు విడుదల చేస్తే..అందులో మేజర్ అమౌంట్ పక్కదారి పట్టినట్లు అలిగేషన్స్ చేస్తున్నారు టీడీపీ నేతలు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టినప్పుడు ఏపీ స్పోర్ట్స్ మినిస్టర్‌గా ఆర్కే రోజా ఉన్నారు. ఆమె టర్మ్‌లోనే పెద్దఎత్తున స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్నారు కూటమి నేతలు. ఇప్పుడు ఏసీబీ విచారణతో రోజా చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నం జరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. రోజా కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేశ్, పవన్‌పై సెటైర్లు వేయడం వంటివి గుర్తు చేస్తున్నారు.ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ప్రెస్‌మీట్లు పెడుతూ కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ వస్తున్నారు. ఇలా గత సర్కార్ హయాంలో చెలరేగిన వారిపై వరుస కేసులు నమోదవుతూ వస్తున్నాయి. నెక్ట్స్ టార్గెట్ ఎవరో చూడాలి మరి.

# వాటాల కోసం ఎమ్మెల్యే డిమాండ్

ఒంగోలు, మార్చి 13,

ఏపీలో కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. అనవసర విషయాల్లో జోక్యం వద్దు అంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా సరే కొందరు ఎమ్మెల్యేలు పెడచెవిన పెడుతున్నారు. అధినేత ఆదేశాలను పట్టించుకోవడం లేదు. తాజాగా ఓ ఎమ్మెల్యే వ్యవహార శైలి వివాదాస్పదం అవుతోంది. తన నియోజకవర్గంలో జరుగుతున్న రామాయపట్నం పోర్టు పనుల్లో తనకు వాటాలు కావాల్సిందేనని ఆ ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. అయితే అందుకు ఆ కాంట్రాక్టు సంస్థ నిరాకరించడంతో తన ప్రతాపాన్ని చూపుతున్నారు. పోర్టు నిర్మాణానికి తరలిస్తున్న కంకర, ఇసుక లారీలను అడ్డగిస్తున్నారు. తప్పుడు కేసులతో వేధింపులకు దిగుతున్నారు. ప్రతి ట్రిప్పునకు వెయ్యి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం సీఎం కార్యాలయానికి చేరింది. సీఎంవో నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన ఆ ఎమ్మెల్యే వెనక్కి తగ్గడం లేదు. దందాను కొనసాగిస్తుండడం హాట్ టాపిక్ అవుతోంది.రామాయపట్నం పోర్టు నిర్మాణం పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. పనులను శరవేగంగా పూర్తి చేయాలని ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పోర్టు నిర్మాణంలో దందా జరిగింది. అది పనులపై ప్రభావం చూపింది. ఆ పరిస్థితి లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. స్వయంగా టిడిపి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సరికొత్త దందాకు దిగినట్లు టిడిపి అనుకూల మీడియాలోనే ప్రచారం ప్రారంభమైంది. పోర్టు నిర్మాణ పనుల్లో తనకు వాటా ఇవ్వాలని ఇంటూరి గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అందుకు సదరు కాంట్రాక్టు సంస్థ సమ్మతించలేదు. దీంతో ఇంటూరి తన ప్రతాపాన్ని చూపడం మొదలుపెట్టారు. భయపెట్టి అయినా సరే కాంట్రాక్టు సంస్థను దానికి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. పోర్టు నిర్మాణాల కోసం కంకర, ఇసుక తెస్తున్న లారీలకు అడ్డం పడ్డారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ వెళ్లకుండా చేయడం ద్వారా నిర్మాణ సంస్థను తన దారికి తెచ్చుకోవాలన్నది ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది.వాటాల కోసం పెద్ద డిమాండ్లు తెరపైకి తెచ్చారు ఇంటూరి నాగేశ్వరరావు అవి వర్కౌట్ కాకపోయేసరికి.. నయా దందాకు దిగారు. కాదంటే ఒక్కో లారీ ట్రిప్పునకు వెయ్యి రూపాయల చొప్పున తనకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే సదరు సంస్థ ఒప్పుకోకపోవడంతో పోలీసులను అడ్డం పెట్టుకొని లారీలను రోడ్డుపై నిలిపివేయిస్తున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. పోర్టు పనులు ముందుకు సాగకుండా అరాచకం సృష్టిస్తున్నారు. అయితే జిల్లాలో జరుగుతున్న ఈ దందా గురించి ప్రకాశం జిల్లా నేతలు ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. చాలామంది ఇప్పటికే నేరుగా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. దీనిపై సీఎంఓ సీరియస్ గా స్పందించింది. జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. అయితే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అరాచకం మాత్రం ఆగలేదని తెలుస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు ఎలా స్పందిస్తారో చూడాలి.

## హామీ మేరకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

### -జాజుల శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్

కామారెడ్డి డిక్లరేషన్ సందర్భంగా బీసీ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కామారెడ్డి డిక్లరేషన్కు విరుద్ధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి బడ్జెట్ నుంచే 20 శాతం నిధులు బీసీల కోసం ఖర్చు చేస్తామని హామీ ఇచ్చి మోసగించారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా అందులో బీసీల కోసం కేవలం 9200 కోట్లు కేటాయించాలని అన్నారు. అందులో ఖర్చు చేసింది కేవలం 6150 కోట్లు మాత్రమేనని మండిపడ్డారు. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే ఏడాది ప్రవేశపెట్టే బడ్జెట్లో జనాభా కనుగుణంగా 42 శాతం బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్మెంట్ నేర్చుకోవడంతో బీసీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోతే వందలాది విద్యార్థులకు నిరసన చేయడంతో పాటు రక్తంతో రాహుల్ కు లేఖ రాస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఓవర్సీస్ విద్యా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## విజయనగరంలో యువత పోరు

విజయనగరం

వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా విజయనగరం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కంటోన్మెంట్ వద్ద జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వై.యస్.ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం అక్కడ నుంచి విద్యార్థులు నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసన గలం పోరులో భాగంగా జిల్లా కేడర్ తో కలిసి విజయనగరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాజీ శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి, బొత్సా అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పల నాయుడు, సంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు, కడుబండి శ్రీనివాసరావు, రాజాం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజేష్ తలే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం జిల్లా వివిధ అనుబంధ సంఘాలు అధ్యక్షులు, విద్యార్థులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు లో చైన్ స్నాచింగ్

హైదరాబాద్కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు లో చైన్ స్నాచింగ్ నమోదయింది. టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఓ ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళానీ నీళ్లు ఇవ్వమని యువకుడు అడిగాడు. ఇంటి లోపలికి వెళ్ళిన అంజలి వెంటే వెళ్లి ఆమె మెడలో నుండి రెండున్నర తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లాడు. కేపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు ఘటన జరిగింది.

## బాపట్లలో యువత పోరులో ఉద్రికత

బాపట్లబాపట్ల జిల్లాలో వైకాపా తలపెట్టిన యువత పోరులో యువత కదం తొక్కింది. జిల్లా లో అన్ని నియోజకవర్గాల నుండి వైసీపీ నాయకులు భారీగా తరలివచ్చారు. వైయస్సార్సీపి విద్యార్థి ఫీజు రీయంబర్స్మెంట్ కార్యక్రమంలో కలెక్టరేట్ వద్ద పోలీసులు సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్లోకి వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు వెళ్లిపోయారు.

## విగ్రహాల చోరి కేసులో ఇద్దరు మహిళలు అరెస్టు

హైదరాబాద్

పంచలోహ విగ్రహాలను ఓ ఇద్దరు మహిళలు చోరీ చేశారు. ఈ విగ్రహాల చోరి కేసును ఎస్ఆర్ నగర్ పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. భక్తుల రూపంలో వచ్చిన ఇద్దరు మహిళలు తమ మాటలతో అర్చకుడిని బోల్తా కొట్టించి దేవుళ్ళను ఎత్తుకెళ్లారు. సీసీటీవి ఫుటేజ్లో లభ్యమైన వీడియో దృశ్యాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి ఆ మహిళా దొంగల్ని అరెస్ట్ చేసి వారి నుంచి పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు.

సమీపంలోని గురుమూర్తినగర్లోని శ్రీ వినాయక టెంపుల్కు ఈనెల 8వ తేదీ ఉదయం బంజారాహిల్స్ ఎన్బీటీ నగర్కు చెందిన స్వర్ణలత(29), పావని(26)లనే ఇద్దరు మహిళలు భక్తుల వేషంలో వచ్చారు. గర్భగుడిలో పూజలు చేసిన అర్చకుడు నవీన్ కుమార్ తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచి పెడుతుండగా.. అదునుచూసి శివపార్వతుల పంచలోహ విగ్రహాలను స్వర్ణలత, పావని కాజేశారు. వెంట తెచ్చుకున్న చేతి సంచిలో పంచలోహ విగ్రహాలను వేసుకుని అక్కడి నుంచి ఉడాయించారు.

కొద్ది సేపటి తర్వాత గర్భగుడిలోకి వెళ్లిన అర్చకుడికి అక్కడ దేవుళ్ళు కనిపించలేదు. ఆలయ ఈఓ నరేందర్ రెడ్డికి చెప్పగా ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు గుడిలోని సీసీటీవి ఫుటేజ్ను పరిశీలించారు. ఇద్దరు మహిళలు భక్తుల్లా వచ్చి ఈ చోరీకి పాల్పడినట్లు గ్రహించారు. ఎన్బీటీ నగర్కు చెందిన స్వర్ణలత, పావనిలే చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలడంతో మహిళలిద్దర్నీ అరెస్ట్ చేసి.. వారివద్ద నుంచి పంచలోహ శివపార్వతుల విగ్రహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

## గవర్నర్ కు ఘన స్వాగతం

హైదరాబాద్.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశంలో ఉభయ సభల సభ్యులను ఉద్యేశించి రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడారు.

అంతకుముందు అయనకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు తదితరులు స్వాగతం పలికారు..

## మినర్వా గ్రాండ్ యాజమాన్యంపై కేసు

తిరుపతి

సోమవారం అర్ధరాత్రి మినర్వా గ్రాండ్ రూమ్ నెంబర్ 304 లో స్లాబ్ పెచ్చులు ఊడిన ఘటన తెలిసిందే. స్లాబ్ పెచ్చులు పడిన ఘటనలో ఇరువురు ఎన్నారై లకు గాయాలు అయ్యాయి. అమెరికాలోని చికాగోలో నివాసముంటున్న చిన్ని చిల్లకుర్తి(66) తల్లి ప్రేమలత రామయ్య (85) లకు గాయాలు కావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స జరిపించారు. తన అక్క ,తల్లికి గాయాలైనట్లు మిచిగనం (యూఎస్యే) లో నివాసముంటున్న రాణి తుళ్లూరు ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఆ ఫిర్యాదు మేరకు తిరుపతి ఈస్ట్ సీఐ రామకృష్ణ కేసు నమోదు చేసారు.

## పార్లమెంట్లో ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

న్యూఢిల్లీ

ఢిల్లీలో పార్లమెంటరీ వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ 15వ ఆవిర్భావ వేడులకను ఘనంగా నిర్వహించారు, దివంగత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం గురుమూర్తి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తమ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి సారథ్యంలో సుపరిపాలన సాగిందన్నారు. తద్వారా ప్రజల గుండెల్లో వైఎస్సార్సీపీ నిలిచిందన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన పార్టీ నేడు 15 వ వసంతంలో అడుగు పెడుతున్న ఈ రోజు మనమంతా గర్వించాల్సిన రోజు అని అన్నారు. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలబడి వైఎస్సార్సీపీ బలోపేతనికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వైవి సుబ్బారెడ్డి, మిధున్ రెడ్డి, మేడా రఘునాథ రెడ్డి, అయోధ్య రామి రెడ్డి, గొల్ల బాబూరావు, గుమ్మా తనూజా రాణి పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖలోకి కాశీనాయన ఆశ్రమం..?

### మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి

బద్వేలుబద్వేలు నియోజకవర్గం కాశీనాయన ఆశ్రమంలో కూల్చివేతలపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. 'ఆశ్రమం అటవీ ప్రాంతంలో ఉంది. అటవీ శాఖ నిబంధనలు సంక్లిష్టంగా ఉన్నాయి. దురదృష్టవశాత్తు ఆ శాఖ అధికారులు నిర్మాణాలను కూల్చివేశారు. కాశీనాయన ఆశ్రమాన్ని దేవాదాయ శాఖలోకి తీసుకోవాలని ఆదినారాయణ రెడ్డితో పాటు ఇతర ఎమ్మెల్యే ల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. సీఎంతో చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటాం' అని ఆనం ప్రకటించారు.×

## 18 నెలల్లో ఉప్పల్ - నారపల్లి ఫ్లై ఓవర్ పూర్తి

హైదరాబాద్రెండు సంవత్సరాలలో వరంగల్ లో ఫ్లైట్ ఎగురుతదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. . 18 నెలల్లో ఉప్పల్ – నారపల్లి ఫ్లై ఓవర్ పూర్తి చేస్తాం. రామగుండం , ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ ల గురించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో చర్చించామని అన్నారు

# దువ్వాడ వాణి...అస్సలు తగ్గట్లేదుగా...

శ్రీకాకుళం, మార్చి 13, (

ఏపీలో పాపులర్ జంట ఎవరంటే దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి. సినీ సెలబ్రిటీస్ కి మించి విపరీతమైన పాపులారిటీ సాధించింది ఈ జంట. ఈ జంట కోసం మీడియా సైతం పరితపిస్తోంది. ఒకవైపు వ్యాపార విస్తరణలో ఉన్న ఈ జంట.. అప్పుడప్పుడు టీవీ ఇంటర్వ్యూలో కనిపిస్తోంది. జనాలకు వినోదం పంచుతోంది. టీవీ ఛానల్ లకు టీఆర్పి రేట్లు పెంచుతోంది. అందుకే వీరిని ఇంటర్వ్యూ చేసేందుకు మీడియా ఛానళ్లు సైతం క్యూ కడుతున్నాయి. మొన్న ఆ మధ్యన రిపీటెటెడ్ న్యూస్ ఛానల్ సైతం ఈ జంటను ఇంటర్వ్యూ చేసేందుకు విలువైన సమయాన్ని కేటాయించిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అయితే తాజాగా ఓ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడారు దివ్వెల మాధురిముందుగా ఒంటరిగా వచ్చారు మాధురి. దువ్వాడ శ్రీనివాస్ రాకపోవడానికి సంబంధిత హోస్ట్ ప్రశ్నించారు. దువ్వాడ శ్రీనివాసుతో విభేదాలు వచ్చాయి అంటూ ఆరోపణలు వస్తున్నాయని.. అందుకే దువ్వాడ శ్రీనివాస్ రాలేదా అంటూ ప్రశ్నించారు. అయితే వెను వెంటనే తన సెల్ ఫోన్ తీసుకొని దువ్వాడ శ్రీనివాస్ కు ఫోన్ చేశారు మాధురి. ఎక్కడ ఉన్నారంటూ అడిగేసరికి.. సిటీలో ఉన్నానని చెప్పుకొచ్చారు. వెంటనే అక్కడకు రావాలా అంటూ ప్రశ్నించారు. అక్కడకు కొద్దిసేపటికే ఇంటర్వ్యూలో జాయిన్ అయ్యారు దువ్వాడ శ్రీనివాస్. ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను సైతం వెల్లడించారు. ప్రస్తుతం ఇవి వైరల్ అవుతున్నాయి.తమ అధినేత జగన్మోహన్ రెడ్డి తమను పక్కన పెట్టారన్న ఆరోపణల్లో అస్సలు నిజం లేదన్నారు దువ్వాడ. తనకు అపాయింట్మెంట్ ఇవ్వలేదన్న వార్తల్లో నిజం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి తమ వ్యక్తిగత జీవితం అని చెప్పుకున్నారే తప్ప.. ఎప్పుడు కలుగజేసుకున్న దాఖలాలు లేవని కూడా తేల్చి చెప్పారు దువ్వాడ శ్రీనివాస్. అదే సమయంలో మాధురి తన ఇంటర్వ్యూలో సంచలన విషయాలు బయట పెట్టారు. త్వరలో



తాను సినిమాల్లోకి రాబోతున్నట్లు కూడా చెప్పుకొచ్చారు. కే జి ఎఫ్ తరహాలో సినిమా చేస్తానని కూడా తేల్చేశారు. దువ్వాడ శ్రీనివాస్ రాక మునుపే.. తన నటన కౌశల్యంతో మెప్పించారు. అటు ఇటుగా వాక్ చేస్తూ అలరించారు. ఎట్టి పరిస్థితుల్లో తగ్గేదేలే అంటూ తెగేసి చెప్పారు

ఏ క్షణమైనా దువ్వాడ అరెస్ట్...

వైఎస్ఆర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను పోలీసులు అరెస్టు చేయనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఆయన అరెస్టు తప్పదని సమాచారం. ఏ క్షణంలోనైనా ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉందని అధికారిక వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో దువ్వాడ శ్రీనివాస్ పై కేసులు నమోదవుతున్నాయి. ఉభయగోదావరి జిల్లాలతో పాటు ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో దువ్వాడ శ్రీనివాస్ పై జనసేన నేతలు కేసులు పెట్టారు.ప్రభుత్వ హయాంలో అప్పటి జనసేన అధినేత, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై పలుమార్లు దూషించారు దువ్వాడ శ్రీనివాస్. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై కూడా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఆయనపై తిట్లు అందించారు కూడా. అయితే అప్పట్లో జనసేన నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయితే ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు జగన్మోహన్ రెడ్డి తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కొద్దిసేపు ఉండి బయటకు వెళ్ళిపోయారు. ఈ సందర్భంలో కూడా దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. వాటిపైనే జనసేన నేతలు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు దువ్వాడ శ్రీనివాస్ పై కేసులు నమోదయ్యాయి.ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు హాజరైనప్పుడు పవన్ కళ్యాణ్ కనిపించలేదని.. ఆయన మారువేషంలో ఉండిపోయారని ఎద్దేవా చేశారు దువ్వాడ శ్రీనివాస్. అంతటితో ఆగకుండా అసెంబ్లీలో మాట్లాడకుండా ఉండేందుకు చంద్రబాబు నెలకు 50 కోట్ల రూపాయల చొప్పున పవన్ కళ్యాణ్ కు చెల్లిస్తున్నట్లు సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా జనసేన నేతలు రియాక్ట్ అయ్యారు. అరెస్టుకు సిద్ధంగా ఉండాలని దువ్వాడ శ్రీనివాస్ కు సవాల్ చేశారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దువ్వాడ చేసిన వ్యాఖ్యలు, తాజాగా చేసిన కామెంట్స్ పై పెద్ద ఎత్తున కేసులు నమోదవుతున్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన మరుక్షణం దువ్వాడ శ్రీనివాస్ అరెస్టు తప్పదని ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే వల్లభనేని వంశీ మోహన్ అరెస్టు అయ్యారు. రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనపై కేసుల మీద కేసులు నమోదవుతున్నాయి. మరోవైపు పోసాని కృష్ణ మురళి అరెస్టు కూడా జరిగింది. ఆయనపై సైతం కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఇటీవల ఆయనకు బెయిల్ లభించింది. ఈ తరుణంలో నెక్స్ట్ అరెస్టు ఎవరన్నది తెలియాల్సి ఉంది. కానీ తాజా పరిణామాలు చూస్తుంటే దువ్వాడ శ్రీనివాస్ అరెస్ట్ ఖాయమని తెలుస్తోంది.

## భారతదేశంలో మహిళకు సముచిత గౌరవం

### - విజయ భారతి, ఎన్హెచ్ఆర్సి సభ్యురాలు

విజయవాడ

భారతదేశంలో పురుషులతో సమానంగా మహిళలకు గౌరవం, అవకాశాలు కల్పించబడుతున్నాయని, అన్ని రంగాల్లోనూ వారు ప్రగతి సాధిస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి పేర్కొన్నారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జయప్రద ఫౌండేషన్ విజయవాడలో "మహిళా శక్తి సమ్మేళనం" కార్యక్రమాన్ని నిర్వహించింది. అమరావతి రోటరీ క్లబ్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయ భారతి మాట్లాడుతూ, జయప్రద ఫౌండేషన్ గ్రామాలను దత్తత తీసుకుని చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు అమూల్యమైనవని ప్రశంసించారు.

2018లో జయప్రద ఫౌండేషన్ వత్సవాయి

జిల్లాలోని లింగాల, పోచవరం, గంగవెల్లి గ్రామాలను దత్తత తీసుకుని, అక్కడి ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సహాయపడుతూ, పేద పిల్లలకు స్కాలర్షిప్లు, విద్యా సహాయం అందిస్తోందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమరావతి బోన్సాయ్ సొసైటీ అధ్యక్షురాలు అమృత కుమార్ మాట్లాడుతూ, ఆడపిల్లలకు విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు స్కాలర్షిప్ల తో పాటు మెన్స్ట్రువల్ హైజీన్ అవేర్నెస్ ప్రోగ్రామ్ లు నిర్వహించి శానిటరీ ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేయడం ఆదర్శ దాయకం అని పేర్కొన్నారు.

మహిళలకు సాధికారిత కోసం స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తూ, కుట్టు మిషన్ల పంపిణీ, మహిళలకు ఉచిత వైద్య శిబిరాలు, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు, అవసరమైన వారికి ఉచిత మందులు మరియు శస్త్రచికిత్సలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు గద్దె అనురాధ, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్.

విద్యార్థులకు పరిశుభ్రమైన తాగు నీరు అందించాలనే లక్ష్యంతో, కొన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను జయప్రద ఫౌండేషన్ ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు ఉపద్రష్ట అరుణశ్రీ, రాష్ట్ర ఇంచార్జి, సంస్కృత సంస్కృత భారతి బాలకేంద్ర.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టి.డి. జనార్దన్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, అలాగే డాక్టర్ అక్కినేని మణి, అక్కినేని హాస్పిటల్స్; విజయలక్ష్మి, మాజీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కలశాల; విమల చిగురుపాటి, సుదీక్షణ్ ఫౌండేషన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

## వికలాంగులకు ఇంటి స్థలం మూడు ఎకరాల సాగుభూమి ఇవ్వాలి.

బద్వేలు

సరైన సహకారం లేక నిర్భాగ్యులైన దుర్భర జీవితం గడుపుతున్న వికలాంగులకు ఇంటి పట్టాలు సాగు భూములు ఇవ్వలేని అధికారుల వైఖరి మార్చుకోకపోతే చరిత్ర హీనులు అవుతారని వికలాంగుల ఇండ్ల స్థలాల సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. బుధవారం బుధవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు ఇంటి స్థలాలు సాగు భూములు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగులు ఎన్నో స్థానాల పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎం రమణ షేక్ కదిరుల్ల, నాయకులు మురళి వెంకటసుబ్బయ్య ప్రసన్న ఖాదర్ బాషా గురయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు మాకు ఇంటి స్థలాలు సాగు భూములు కేటాయించండి అని కార్యాలను చుట్టూ అధికారాల చుట్టూ ప్రదర్శనలు చేసిన మా గోడును పట్టించుకోకపోవడం శోషనీయమని వారు పేర్కొన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 17న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి 400 50 పై సిలువ అప్లికేషన్లు అప్పుడు ఏఓ గారికి ఇచ్చామని వాటిపైన ఇప్పటికీ అధికారులకు స్పందన లేకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఆర్డీవో గారు చొరవ తీసుకొని మేము పెట్టిన అప్లికేషన్లకు వెంటనే ఎంక్వయిరీ జరిపి మాకు ఇంటి స్థలాలు సాగుభూములు ఇవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

## గవర్నర్కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్

కేటీఆర్ కామెంట్స్ కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని అవమాన పరిచే విదంగా కేటీఆర్ మాట్లాడ్డం ఆయన అహంకారానికి పరాకాష్ట. అధికారం పోయి రోడ్డు మీద పడ్డా కూడా కేటిఆర్ కు అహంకారం పోలేదు. గవర్నర్కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి. గవర్నర్లను అవమానించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేస్తామంటూ కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. దమ్ముంటే విగ్రహాలపై చేయి వేసి చూడు కేటీఆర్. కాంగ్రెస్ కార్యకర్తలు బట్టలూడదీసి కొడతారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడి కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు. రైతు రుణ మాఫీ లెక్కలు తెలియకుండా కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. కేటీఆర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుంది. కేసిఆర్ కుటుంబం గొప్పగా చెప్పుకుంటున్న కాళేశ్వరం, మేడిగడ్డ నాణ్యత ఏంటో బయపడినా మళ్లీ వాటి గురించి మాట్లాడడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం.

కేసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ఒక ఏటీఎంలా ఉపయోగపడింది. కులగణనలలో తప్పుడు లెక్కలు చెబుతున్నామని అంటున్న మీరు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పదేళ్లుగా అధికారంలో ఉన్న ఎందుకు బహిర్గతం చేయలేదు..? కేసిఆర్ ఇప్పటికైనా ప్రతి పక్షనేతగా అసెంబ్లీకి రావడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రతిపక్ష నేతగా కేసిఆర్ అసెంబ్లీ హాజరై ... ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేస్తే బెటర్. రైతు ఆత్మహత్యల గురించి కేటీఆర్ మాట్లాడటానికి సిగ్గుండాలి, బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే రైతు ఆత్మహత్యలలో తెలంగాణ రెండో స్థానంలో ఉండేది. బిఆర్ఎస్ పాలనలో రైతన్నలు వరికుప్పల మీద పడి చనిపోయిన ఘటనలు ఇంకా కళ్ళముందే కదలడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసిఆర్ కుటుంబం లక్ష కోట్లు దండుకుంది. కుల గణన సర్వేలో పాల్గొనకుండా సర్వేను తప్పు పట్టే అర్హత కేటీఆర్ కు లేదు. చారిత్రాత్మక నిర్ణయాలైన కుల గణన ,ఎస్సీ వర్గీకరణ చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడానికి సిగ్గుండాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతోంది. పదేళ్ల పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేసిన సన్నాసులు ఎవరో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకో కేటీఆర్. మీరు చేసిన అప్పులకే వడ్డీలు చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించింది. అప్పుల గురించి కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి పరాకాష్ట. వరంగల్ డిక్లరేషన్ హామీకి కట్టుబడి రైతు రుణ మాఫీ చేసాము, రైతు భరోసా ఇస్తున్నాం, కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం అని నిరూపించుకున్నాం. ఏడాదిలో చరిత్రలో నిలిచిపోయే కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేశాం. ఏడాదిలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. పదేళ్లలో కార్పొరేషన్ల ను పట్టించుకున్న పాపనపోలేదని అన్నారు.

==========================చీచీచీచీ

## రైతుల కోసం మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదు

హైదరాబాద్కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే బి.ఆర్.ఎస్ కు మింగుడు పడటం లేదని ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య ఎద్దేవా చేశారు. శాసనసభ ఆవరణలో మీడియా తో మాట్లాడిన ఆయన తమ నేత రాహుల్ గాంధీ వరంగల్ లో బీసీ డిక్లరేషన్ ను విడుదల చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.అధికారం కోసమే విపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డురామని అన్నారు.ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బి.ఆర్.ఎస్ పార్టీకి లేదని అన్నారు.

## కనీస అవసరమైన ఆధార్ కార్డుకు దూరంగా గిరిజనులు

### గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది

### అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి

సర్వేపల్లి నియోజకవర్గంలోని పైనాపురం పంచాయతీలో రెండు గిరిజన కాలనీలున్నాయి.. చిన్న సంఘం కాలనీలో 88 మందికి ఆధార్ కార్డులు, 60 కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు, 19 మందికి అర్హత ఉన్నా పింఛన్ రావడం లేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తోటపల్లిగూడూరు మండలం మాచర్లవారిపాళెం సచివాలయం పరిధిలో మాచర్లవారిపాళెం, మల్లికార్జునపురం ఉన్నాయి..రెండు గ్రామాల్లో కలిసి 180 మందికి ఆధార్ కార్డులు లేవు. ఆధార్ కార్డులు లేక అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పేదలు దూరమవుతున్నారు. కలెక్టర్ తో పాటు ఐటీడీఏ అధికారులు, ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించాం. సచివాలయ ఉద్యోగులు ఐదేళ్లు కార్యాలయాలకు పరిమితమై ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు . పేదల కోసం ఒక్కో సచివాలయం పరిధిలో 11 మందికి ప్రభుత్వం ఉద్యోగాలిస్తే ప్రజల కనీస అవసరాలను పట్టించుకోరా..అని ప్రశ్నించాం. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు లేని వారి వివరాలను సేకరించడంతో పాటు వారికి ఆధార్ నంబర్ జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించాం. సర్వేపల్లి నియోజకవర్గంలో సుమారు 40 వేల మందికి పైగా గిరిజనులున్నారు..ఆధార్ కార్డులు లేని వారిలో 90 శాతం మంది గిరిజనులే . ప్రతి పంచాయతీ పరిధిలో 100 శాతం మంది ఆధార్ కార్డులు పొందేలా లక్ష్యం పెట్టుకుని ముందుకెళుతున్నాం. అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కూడా పెద్దలు లాగేసుకుంటున్నారు. గత ఐదేళ్లలో గిరిజనులకు జరిగిన అన్యాయాలపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

# అమ్మకానికి అదిలాబాద్ సిమెంట్ కంపెనీ

అదిలాబాద్, మార్చి 13, (

ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ పరిశ్రమ పరికరాలు అమ్మేందుకు కేంద్రం టెండర్లు పిలిచింది. దీన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు పునఃప్రారంభించాలని అభ్యర్థిస్తున్నారు.ఒకప్పుడు అది ఆదిలాబాద్ జిల్లా వాసులకు ఉపాధి కల్పించిన పరిశ్రమ. ఆ పరిశ్రమ ప్రారంభమైన కొన్నేళ్ళకే మూతపడింది.ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తుక్కులో అమ్మేస్తామంటున్న కేంద్రం-భగ్గుమంటున్న జనంఇంతకీ ఆ పరిశ్రమ మూత పడటానికి గల ప్రధాన కారణమేంటి..? ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్



పరిశ్రమ ఇది. ఈ సిమెంట్ పరిశ్రమ (సీసీఐ) అదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 1977 లో శంకుస్థాపన జరిగింది. 1982లో అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి వెంగళరావ్ చేతుల మీదుగా ప్రారంభం అయింది. మొత్తం 772 ఎకరాల భూమిని స్థానిక రైతుల వద్ద ఎకరానికి 2 నుంచి 3 వేల రూపాయలకు ప్రభుత్వం కోనుగోలు చేసింది. ఇక్కడ 170 ఎకరాల టౌన్‌షిప్ నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. 48.18 మిలియన్ టన్నుల లైమ్ స్టోన్ నిల్వలు, సున్నపురాయి పుష్కలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో 4000 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు దక్కాయి. దేశ వ్యాప్తంగా అనేక చోట్ల ఈ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమ్మకాలు చేసింది. ఈ సిమెంట్‌తో అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టారు. అత్యంత నాణ్యత కలిగిన సిమెంటుగా పేరొచ్చింది. సిమెంట్ పరిశ్రమ కొన్నేళ్లపాటు బాగే నడిచి..తర్వాత వచ్చిన నష్టాలు కారణంగా 1995లో మూతపడింది. అప్పటి నుంచి ఎంతో మంది ఈ సిమెంటు పరిశ్రమను పునః ప్రారంభించాలని ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ అది జరగలేదు. అలా పరిశ్రమ మొత్తం మూత పడటంతో ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. ఎన్నికల వేళ అనేక సందర్భాల్లో ఈ సీసీఐ అంశం తెరపైకి వచ్చింది. ఎంతోమంది ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వం వస్తే పునః ప్రారంభిస్తామని హామీలు ఇచ్చారు. 2018లో కేంద్రమంత్రి అమిత్ షా ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం మళ్ళీ వస్తే సీసిఐని పునః ప్రారంభిస్తామన్నారు. అయినా దాని ఊసే లేదు. 2023 ఎన్నికల్లో కూడా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం కోసం ఆదిలాబాద్ వచ్చారు. దాని ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో చాలా మంది నిరాశ చెందారు. అయినా కూడా ప్రజలు అదిలాబాద్‌లో ఎమ్మెల్యే ఎంపి రెండు సీట్లు బీజేపీకే పట్టం కట్టారు. మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పరిశ్రమను పునరుద్ధరించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు కార్మికులు. ఆ సంస్థ ఆస్తులను విక్రయించాలన్న కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. కేంద్రం ఇటీవల యూనిట్ స్క్రాప్, పరికరాలు విక్రయించడానికి టెండర్లు ఆహ్వానించింది. దీని ప్రారంభ ధర రూ. 43.30 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ప్రజలు. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ సైతం తన చీ ఖాతాలో ట్వీట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. బిజేపీ స్థానిక ప్రజాప్రతినిధులు సైతం సీసీఐ ఆస్తులను వేలం వేయకుండా నిరోధించడంలో విఫలమయ్యారని, ఎన్నికల హామీని నెరవేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తేలేదని స్థానిక ప్రజలు కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారుయ సీసీఐని పునరుద్ధరించకపోతే భూమిని కేంద్రం రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 1970ల్లో రైతులు నామమాత్రపు ధరలకు భూములు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు భూముల ధరలు విపరీతంగా పెరిగినందున వారి భూములను తిరిగి ఇస్తే న్యాయం జరుగుతుందన్నారు. లేదంటే సీసీఐని పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల అభిప్రాయం ప్రకారం, సీసీఐ సిమెంట్ పరిశ్రమ గురించీ ప్లాంట్‌కు సొంత భూమి ఉంది. సిమెంట్ ఉత్పత్తికి ముడి పదార్థం, సున్నపురాయి సరిపడ ఉంది. అందుకే పరిశ్రమను పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ గా అమృత

హైదరాబాద్, మార్చి 13,

ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసుకు సంబంధించి న్యాయస్థానం తుది తీర్పు వెల్లడించింది. 2018లో జరిగిన ఈ హత్యకు సంబంధించి మొత్తం 8 మందిని పోలీసులు నిందితులుగా గుర్తించారు. ఏ1 అయిన అమృత తండ్రి మారుతి రావు విచారణ జరుగుతుండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. మిగతా ఏడుగురిలో ఏ2, హంతకుడు సుభాష్ శర్మకు ఉరిశిక్ష పడింది. అమృత బాబాయ్ శ్రవణ్ సహా ఇతర దోషులకు జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ జిల్లా రెండవ అదనపు సెషన్స్, ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ కేసు తీర్పుపై ప్రణయ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ప్రణయ్ హత్య కేసు తీర్పు వెలువడిన నేపథ్యంలో అమృత మరోసారి వార్తలోకి వచ్చింది. ఇంతకీ ఆమె ఏం చేస్తుంది? ఎక్కడ ఉంటుంది? అనే అంశాల మీద నెటిజన్లు ఆరా తీస్తున్నారు. ప్రణయ్ హత్య సమయంలోనే ఆమె ప్రెగ్నెంట్. పరీక్షల కోసం అమృతను హాస్పిటల్ కు తీసుకెళ్తుండగానే దుండగులు అతడిని హత్య చేశారు. అప్పుడు ఆమె 5 నెలల గర్భవతి. ఆ తర్వాత ఆమెకు ఓ బాబు పుట్టాడు. కొంతకాలం తర్వాత ఆమె అత్తామామల ఇంట్లోనే ఉన్నది. కొద్ది నెలల తర్వాత ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకోవడంతో మళ్లీ తన తల్లికి దగ్గర అయ్యింది.కొంతకాలం తర్వాత అమృత సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ గా మారింది. పలు రకాల బ్రాండ్లను సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రమోట్ చేస్తున్నది. తన ఛానెల్ లో వ్యక్తిగత జీవితం, కొడుకుతో గడిపే క్షణాలుతో పాటు లైఫ్ స్టైల్, ఫ్యాషన్ రంగాలకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నది. ఇన్ స్టా, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ఛానెల్ ద్వారా అనేక విషయాలను పంచుకుంటున్నది. ప్రస్తుతం అమృత కొడుక్కు సుమారు 6 ఏళ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె తన తల్లితో కలిసి హైదరాబాద్ లోనే ఉంటుంది. అప్పుడప్పుడు మిర్యాలగూడకు వెళ్లి వస్తుంటారు. ఇందుకు సంబంధిచిన వీడియోలను అమృత సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంటుంది. ఇప్పుడిప్పుడే ప్రణయ్ హత్యకు సంబంధించిన చేదు జ్ఞాపకాలను ఆమె మర్చిపోయే ప్రయత్నం చేస్తున్నది. తన కొడుకుతో కలిసి సంతోషంగా జీవిస్తోంది.అమృతతో ప్రణయ్ కి స్కూల్ డేస్ నుంచే పరిచయం ఉంది. చిన్నప్పటి నుంచే స్నేహితులు. ఆ తర్వాత నెమ్మదిగా ఒకరిపై మరొకరికి ఇష్టం ఏర్పడింది. ఇద్దరూ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ప్రేమలో పడ్డారు. పెళ్లి చేసుకుంటామని అమృత ఇంట్లో అడిగితే, ఆమె తండ్రి మారుతిరావు ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో జనవరి 31, 2018లో ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రణయ్ మాల కులానికి చెందిన అబ్బాయి కాగా, అమృతది వైశ్య సామాజిక వర్గం. అమృత తండ్రి రియల్ ఎస్టేట్ రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తనను కాదని పెళ్లి చేసుకున్నారనే కోపంతో మారుతిరావు కిరాయి హంతకులతో ప్రణయ్ ని హత్య చేయించాడు. ఈ కేసులో మారుతీరావును ఏ1గా చేర్చగా అతడి తమ్ముడు శ్రవణ్ ను ఏ6గా పేర్కొన్నారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి తుది తీర్పు వెల్లడైంది.

# ఓయూలో విద్యార్థుల అందోళన

సికింద్రాబాద్..

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించే అంతవరకు అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష నేటితో రెండవ రోజుకు చేరుకుంది. గ్రూప్ ఫలితాలను వెంటనే నిలిపివేయాలని ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. వర్గీకరణ లేకుండా ప్రభుత్వం గ్రూప్ ఫలితాలను విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. రిలే నిరాహార దీక్షను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఎంఎస్ఎఫ్ నాయకులను అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎంఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం చేసిన ఎంఎస్ఎఫ్ నాయకులను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలుపుతూ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.

# మహిళా సదస్సుకు హాజరయిన మంత్రి సీతక్క

సికింద్రాబాద్అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్, సోషల్ సైన్స్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రమోటింగ్ ఉమెన్స్ రైట్స్, జెండర్ ఈక్వాలిటీ అండ్ ఫాస్టరింగ్ ఎంపవర్మెంట్ అనే అంశంపై రూమ్ నెంబర్ 133 లో ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహించారు. సదస్సుకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అదేవిధంగా మహిళలు రాజకీయాలలో రావాలన్నారు. యువత రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు మంచి చేసే పాలసీలు తీసుకొస్తారని తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.


# బాలాజీ నగర్ లో వైకాపా ఆవిర్భావ వేడుకలు

రంగారెడ్డికూకట్ పల్లి బాలాజీ నగర్ లో వైఎస్ఆర్సిపి 15వ పార్టీ ఆవిర్భావ దినత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో పార్టీ అధికార ప్రతినిధి కార్మూరు వెంకటరెడ్డి మరియు శ్యామల పాల్గొన్నారు. మొదటగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివళు లర్పించారు.

# పవన్ ఫ్యాన్స్ జగ్గారెడ్డికి సపోర్ట్ చేస్తారా

మెదక్, మార్చి 13,

సంగారెడ్డికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి నటనా రంగంలోకి అడుగు పెడుతున్నారు. త్వరలోనే తాను సినిమా రంగంలోకి వస్తున్నానని జగ్గారెడ్డి స్వయంగా ప్రకటించారు. ఓ ప్రేమ కథలో తాను ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లుగా చెప్పారు. నా ఒరిజనల్ క్యారెక్టర్ కు సినిమాలోని రోల్ అద్దం పట్టేలా ఉంటుదని అందుకే సినిమాలో నటిస్తున్నానని తెలిపారు. పీసీసీ, సిఎం ల అనుమతి తీసుకుంటానన్నారు. అయితే ఈ సినిమా స్టోరీని ఇంత వరకూ వినలేదని.. ఈ ఉగాదికి సినిమా స్టోరీ వింటానన్నారు. వచ్చే ఉగాదికి సినిమా విడుదల కానుందని ముహూర్తం ఖరారు చేశారు. ఈ సినిమాను ఎవరు తీస్తున్నారు.. దర్శకుడు ఎవరు అన్నది జగ్గారెడ్డి చెప్పలేదు కానీ.. ఒక వ్యక్తి కలిసి.. నా క్యారెక్టర్ కు తగ్గట్టుగా క్యారెక్టర్ ఉన్న సినిమా ఉందని చెప్పాడన్నారు. సినిమాలో నటించమని అడిగారన్నారు. ఇంటర్వల్ ముందు మొదలయ్యే పాత్ర, సినిమా చివరి వరకు ఉంటుందన్నారు. జగ్గారెడ్డి సీనియర్ నేత. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇలా పలు పార్టీల్లో పని చేశారు. ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినా ఆయన ఓడిపోయారు. గెలిచి ఉంటే తనకు మంత్రి పదవి వచ్చేదని ఆయన ఫీలవుతున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పదవి కోసం ఆయన గట్టిగానే ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. అయితే జగ్గారెడ్డి మాత్రం తనకు ఎమ్మెల్సీ కోసం ప్రయత్నించలేదని జెట్టి కుసుమకుమార్ కోసం ప్రయత్నించానని చెబుతున్నారు. పార్టీలో ఆయనకు పెద్దగా పని లేదు.. ప్రభుత్వంలోనూ ఆయనకు ఎలాంటి పదవి లభించలేదు. దాంతో రాజకీయంగా ఖాళీగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన సినిమా రంగంపై అదీ కూడా నటనా రంగంపై దృష్టి పెట్టడం కాంగ్రె?స వర్గాలను ఆశ్చర్యపరుస్తున్నాయి. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గతంలో తనకు



జగ్గారెడ్డి అంటే చాలా ఇష్టమని చెప్పారు. ఆయన స్ట్రెయిట్ రాజకీయాలు చేస్తారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దాడులు చేస్తున్నారని తెలిసినా సరే జగ్గారెడ్డి సమైక్యవాదం వినిపించారు. అందుకే ఒక మాట మీద నిలబడే నాయకుడు అని ఆయనను పవన్ అభినందించేవారు. ఇప్పుడు నేరుగా జగ్గారెడ్డి సినిమాల్లోకే ఎంట్రీ ఇస్తున్నారు. ఆయనకు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అండగా నిలిచే అవకాశం ఉంది. సినీ ఇండస్ట్రీలో రామిరెడ్డి తర్వాత ఆ స్థాయి కటౌట్ ఉన్న విలన్ ఇప్పటి వరకూ లేరని .. సినీ ప్రేమికులు చెబుతూంటారు. ఇప్పుడు జగ్గారెడ్డి తన మొదటి సినిమాలో బలమైన ముద్ర వేస్తే.. చాలా సులువుగా ఆయన టాలీవుడ్ లో డిమాండ్ ఉన్న నటుడిగా మారే అవకాశం ఉంది. అయితే ఇది తన క్యారెక్టర్ కు దగ్గరగా ఉంది కాబట్టే అంగీకరించానని పూర్తి స్థాయిలో నటుడిగా మారే ఉద్దేశం లేదని జగ్గారెడ్డి అనుచరులకు చెబుతున్నారు. అయితే రాజకీయాలపై పూర్తిగా విముఖంగా ఉన్న ఆయన .. వారసులను ఇప్పటికే ప్రజల్లోకి పంపుతున్నారు. ఇక సినిమాలపై దృష్టి పెడతారేమో చూడాల్సి ఉంది.

# అలయంలో చోరీ అక్కాచెల్లెళ్లు అరెస్టు

హైదరాబాద్

హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ సమీపంలోని గురుమూర్తి నాగర్లోని శ్రీ వినాయక దేవాలయంలో విగ్రహాలు చోరీకి గురైన విషయం తెలిసిందే. ఈ విగ్రహాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. అక్కచెల్లెలు స్వర్ణలత, పావని శివపార్వతుల విగ్రహాలు దొంగతనం చేశారు. కుటుంబంలో తరచూ ఒకరు చని పోతుండటంతో విగ్రహాన్ని ప్రతిష్టించాలని బాబా చెప్పారు. బాబా మాటలు విని దేవుడు విగ్రహాలు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారు. విగ్రహాలు కొనేందుకు డబ్బులు సరిపోకపోవడంతో గుడిలో విగ్రహాలు కాజేసేందుకు స్కెచ్ వేశారు. ఎస్ఆర్ నగర్లో ఉన్న ఒక గుడిలో శివ పార్వతల విగ్రహాన్ని చోరీ చేసి ఎత్తుకెళ్లారు. స్వర్ణలత, పావనీలను ఎస్ఆర్ నగర్ పోలీసు అరెస్టు చేశారు.

హైదరాబాద్లోని ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురుమూర్తి నాగర్లోని శ్రీ వినాయక దేవాలయం ఉంది. అర్చకుడు నవీన్ కుమార్ గత శనివారం ఉదయం ఆలయానికి వచ్చి పూజలు చేసేందుకు శివాలయ గర్భగుడి తలుపులు తెరిచాడు. రోజూ మాదిరిగానే పూజలు చేస్తూ వచ్చిన భక్తులకు అర్చనలు చేస్తూ గర్భగుడిలో భక్తుల చేత అభిషేకాలు చేయిస్తున్నాడు. ఉదయం 10 గంటల సమయంలో టిఫిన్ చేయడానికి వెళ్లి వచ్చిన పూజారికి శివాలయం గర్భగుడిలో ఉన్న పంచలోహ విగ్రహాలు కనిపించలేదు. దీంతో కంగారుపడ్డ పూజారి.. ఆలయ ఈఓ నరేందర్ రెడ్డికి సమాచారం అందించాడు. శనివారం రాత్రి ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయం లోపల ఉన్న శివ పార్వతుల పంచలోహ విగ్రహాలు చోరికి గురికావడంతో పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీలను పరిశీలించారు.

# జాతీయ స్థాయిలో చత్తా చాటిన గిరి పుత్రుడు.

## ఘనంగా సన్మానించిన మణుగూరు నేతాజీ వాకర్స్ టీమ్.


మణుగూరు మార్చి 12 ;

జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మారాయి గూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ కి కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరు లో మార్చి 4 నుండి 9 వరకు మాస్టర్స్ అథ్లెటిక్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఓంఈఎ ) ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్ పోటీలో 100 మీటర్ల రన్నింగ్ విభాగంలో మూడవ స్థాయిలో నిలిచి కాంస్య పతకం గెలిపొందడం జరిగింది.మణుగూరు కి చెందిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ టీమ్ సభ్యులు ఫిబ్రవరి 23 న అపక సతీష్ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని బెంగుళూరు వెళ్ళడానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినందుకు గాను కృతజ్ఞతతో మణుగూరు వచ్చి వారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షో రూమ్ అధినేత ఔ. విజయ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామమూర్తి, ఃఖీూ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అపక సతీష్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపక సతీష్ మన ప్రాంతం నుండి జాతీయ స్థాయి పోటీలో పాల్గొని వేలాది మందిలో మూడవ స్థానంలో కాంస్య పతకం గెలవడం చాలా గర్వంగా ఉందని,ఇటువంటి పేద యువకులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు సెలక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని, అక్కడ కూడా పాల్గొని మరిన్ని పథకాలు సాధించి మన ప్రాంతానికి,మన జిల్లాకు,మన రాష్టానికి,దేశానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అపక సతీష్ కి నేతాజీ వాకర్స్ టీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు సామ శ్రీనివాసరెడ్డి, వడ్డాణం రమేష్,జొన్నలగడ్డ వెంకటేశ్వరావు,శంకర్ రెడ్డి,వాగబోయిన నాగేశ్వరరావు,శంకర్,వంగా సంతోష్,కాంపాటి ప్రసాద్,కొరిమిల్ల శ్రీనివాస్,కనుకు రమేష్,ఆర్,సుమన్,రామిరెడ్డి,అలవాల రాంబాబు,అమర కిరణ్,కాంట్రాక్టర్ రామకృష్ణ, బాబురావు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ రోబో పైనే ఆశలు

హైదరాబాద్, మహబూబ్ నగర్, మార్చి 13, (న్యూస్ పల్స్)

ఎస్ ఎల్ బీసీ టన్నెల్‌లో 18వ రోజు రెస్క్యూ టీం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఇప్పటికే కేరళ నుంచి రప్పించిన నీలో నైస్ జాతి డాగ్స్ సహకారంతో ఒకరి మృతదేహాన్ని గుర్తించగా.. సోమవారం ఉదయం నుంచి 157 మంది సభ్యులు, సాంకేతిక నిపుణులు, రెండు డాగ్స్ టెన్నల్‌లో వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు.లోకో ట్రైన్ ట్రాక్ పునరుద్ధరణ కావడంతో సహాయక చర్యలు మరింత వేగవంతం అయ్యాయి. 13.20 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్ వెళ్లగలుగుతోంది. సహాయక చర్యలు స్పీడప్ చేయడానికి ఇవాళ రోబోలను కూడా రంగంలోకి దించనున్నారు. దీంతో మృతదేహాలను గుర్తించడం ఈజీ అవుతుందని అధికారులు భావిస్తున్నారు. సిస్మాలజి, జియాలజీ బృందాలతో అన్వేషణ జరుగుతోంది. మొత్తం 150 మంది కార్మికులు నాలుగు బృందాలు షిఫ్టుల వైజ్‌గా పని చేస్తున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గుర్‌ప్రీత్ సింగ్ మృతదేహం ఆదివారం లభ్యమైంది. అదే ప్రదేశంలో మరికొందరి ఆచూకీ దొరకవచ్చని అధికారులు భావిస్తున్నారు. అందుకే అక్కడే తవ్వకాలు జరుపుతున్నారు. టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో ఇప్పుడా ప్రాంతమంతా రాళ్లు, మట్టి, టీబీఎం శకలాలతో నిండిపోయింది. అక్కడే దాదాపు 17 రోజులుగా 12 రకాల ఏజెన్సీలు, నిపుణులు సహాయక చర్యలు చేపడుతున్నారు.టన్నెల్‌లో 13.85 కిలోమీటర్ల దగ్గర ప్రమాదం జరిగింది. దీంతో.. 11వ కిలో మీటర్ వరకు నీరు, బురద పేరుకుపోయాయి. దీంతో 11వ కిలోమీటర్ వరకు మాత్రమే లోకో ట్రైన్ వెళ్లేది. అయితే.. పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి ప్రస్తుతం 13.20 కిలోమీటర్ల వరకు వెళ్లేలా లైన్ క్లియర్ చేశారు. ఇప్పుడు 13.20 కిలోమీటర్ల నుంచి 13.85 కిలోమీటర్ల మధ్య ముమ్మరంగా పనులు చేస్తున్నారు. 4 నుంచి 9 మీటర్ల మేర మట్టిదిబ్బలు పేరుకుపోయాయి.సొరంగంలో నిమిషానికి 5 వేల లీటర్ల నీటి ఊట వస్తోంది. ఆ నీటిని తోడటానికి ప్రతి రెండున్నర కిలోమీటర్లకు ఒక పంపింగ్ యూనిట్ ఏర్పాటు చేశారు. ఇవాళ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి టన్నెల్ దగ్గర అధికారంతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.డిజాస్టర్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , సోమవారం ూఃఅ టన్నెల్ ఆఫీసులో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్, సహాయక చర్యల్లో పాల్గొంటున్న విభాగాల అధికారులు హాజరయ్యారు.కాగా కొద్ది రోజుల క్రితం పంజాబ్ కు చెందిన గురు ప్రీత్ సింగ్ మృతదేహం లభ్యంమైంది. మరో రెండు చోట్ల తొమ్మిది మీటర్లకు పైగా న్న తవ్వకాలు చేస్తున్నారచు. నాలుగు షిఫ్టులుగా 150 మంది రక్షణ దళాలతో రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నారు. రేపటిలోగా మరొక మృతదేహం గుర్తించే అవకాశం. ఉంది. టన్నెల్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దగ్గరికి వెళ్లనున్నారు. ఎన్జీఆర్ఐ , జియాలజీ, రోబోటిక్ బృందం



సభ్యులు పరిస్థితిని అంచనా వేస్తున్నారు.ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదంలో మరణించిన పంజాబ్ కు చెందిన టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ మరణం పట్ల పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు. ప్రమాదంలో గురుప్రీత్ మరణించడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురుప్రీత్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించామని చెప్పారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తారని తెలిపారు. మిగతా కార్మికుల ఆనవాళ్ల కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# సర్కార్ తెలంగాణది.. ఆధిపత్యం కేంద్రానిది.

హైదరాబాద్, మార్చి 13,

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే, ఆ పార్టీకి రాజకీయంగా లాభమా, నష్టమా అని ఎవరూ కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అయినప్పటికీ, దాని చుట్టూ కేంద్రమే తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హైకమాండ్‌ను కలవడానికి మాత్రమే ఢిల్లీ వెళ్లేవారు. కానీ, రేవంత్ రెడ్డి హైకమాండ్‌ను కలవడం కంటే కేంద్ర మంత్రులతో భేటీల కోసమే ఎక్కువగా వెళ్తున్నారు. ప్రధానమంత్రిని కలిసేందుకు ఆయన తరచూ ప్రయత్నిస్తున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా వెళ్లి కలుస్తూ వస్తున్నారు. అంతేకాక, కేంద్ర మంత్రులు తెలంగాణకు వచ్చినప్పుడు వారిని ఇంటికి ఆహ్వానించి సన్మానిస్తున్నారు. అలా కుదరనప్పుడు విమానాశ్రయానికి పంపి స్వాగతం పలుకుతున్నారు. ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తనకు పరిచయం ఉన్న కేంద్ర నేతలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. సందర్భం వచ్చినప్పుడల్లా వెళ్లి కలిసి, పరిచయాలను విస్తరించుకుంటున్నారు. మరోసారి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. ఇతర మంత్రులు కూడా ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము ఎవరితోనైనా భేటీ అవుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీ పర్యటనల వల్లే కొన్ని పనులు సాధ్యమవుతున్నాయని వారి వాదన. అయితే, కాంగ్రెస్ మంత్రులు, సీఎం ఇలా అవసరానికి మించి కేంద్రంతో సన్నిహితంగా ఉంటున్నారని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తే, రాష్ట్ర నేతలకు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ, తమ నిజాయితీపై హైకమాండ్‌కు ఎలాంటి సందేహం రాదన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు తమ పనులను కొనసాగిస్తున్నారు. కానీ, కొన్ని విషయాల్లో తెలంగాణ ప్రభుత్వం తమ చేతుల్లోంచి జారిపోతుందేమోనన్న ఆందోళన హైకమాండ్‌లో కలిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# వెయిట్ లాస్.. పాయె... ప్రాణం పోయె

తిరువనంతపురం, మార్చి 13,

బరువు తగ్గాలనే ఉద్దేశంతో కేరళకు చెందిన 18 ఏళ్ల యువతి వాటర్ డైట్ ఫాలో అయిందట. అయితే సరైన అవగాహన లేకుండా చేసిన ఈ డైట్ ఆమె ప్రాణాలనే హరించింది. ఆమె చేసిన అతిపెద్ద బ్లండర్ మిస్టేక్స్ వల్లనే ఆమె చనిపోయిందని డాక్టర్లు చెప్తున్నారు. ఆ యువతి చేసిన తప్పులు ఏంటి? డైట్ చేస్తూ బరువు తగ్గాలనుకున్న వారు చేయకూడని తప్పులు ఏంటో? బరువు తగ్గడానికి డైట్ని ఫాలో అయ్యేవారు చేయాల్సిన పనులు ఏంటో ఇప్పుడు చూసేద్దాం. సోషల్ మీడియాలో ఓ డైట్ని చూసి ఓ యువతి దానిని ఫాలో అవ్వాలనుకుంది. ఆ డైట్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకోకుండా.. వాటర్ డైట్ని ప్రారంభించింది. ఆరు నెలల నుంచి కేవలం నీటిని తీసుకుని.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో చనిపోయింది. షాకింగ్ విషయం ఏంటంటే ఆమె భారీ బరువు ఉంది.. అందుకే ఇలా చేసిందనుకోవడానికి కూడా లేదు. ఆమె కేవలం 24 కేజీలు మాత్రమే ఉందట. అయినా సరే బరువు తగ్గాలనే ఉద్దేశంతో ఆమె చేసిన ఈ పని అందరినీ షాక్కి గురి చేసింది. బరువు తగ్గాలనే ఉద్దేశంతో కేవలం నీటిని తీసుకోవడం ప్రారంభించి.. పూర్తిగా శరీరానికి కావాల్సిన పోషకాలు ఇవ్వడం మానేసిందట. అలాగే ఎక్కువసేపు వ్యాయామం చేయాలనే చూసేదట. దీనివల్ల ఆమె వీక్ అవుతున్నా సరే.. వైద్యుల దగ్గరకు వెళ్లకపోగా.. ఆ డైట్ ఫాలో అవ్వడం మాత్రం ఆపలేదట. దీంతో చనిపోవడానికి 12 రోజుల ముందు ఐసీయూలో చేరాల్సిన పరిస్థితి వచ్చింది. వెంటిలేటర్పై ఉంచినా ట్రీట్మెంట్కి ఆమె శరీరం సహకరించక కన్నుమూసింది. బరువు తగ్గడానికి డైట్ ఫాలో అవ్వాలనుకోవడం మంచి విషయమే. కానీ ఇక్కడ తెలియకుండా చాలామంది చేసే అతి పెద్ద మిస్టేక్ ఏంటి అంటే.. శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తూ.. ఫుడ్ని కంట్రోల్ చేయడమే డైట్. కానీ దీనిని పక్కన పెట్టి.. శరీరానికి ఏమి కావాలో వాటిని అందించకుండా.. తీసుకునే ఆహారాన్ని కూడా పూర్తిగా కట్ చేస్తారు కొందరు. ఇదే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెప్తున్నారు నిపుణులు. వీటిని ఫాలో అవ్వడం వల్ల బరువు తగ్గుతున్నాము అనుకుంటారు కానీ.. దానికన్నా ఎక్కువగా వీక్గా మారిపోతారని హెచ్చరిస్తున్నారు.సోషల్ మీడియాలో మీరు ఏ డైట్ గురించి తెలుసుకున్నా.. దానిని ఫాలో అవ్వాలనుకున్నా.. దాని గురించిన పూర్తి విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. అలాగే మీ శరీరానికి ఆ డైట్ వర్క్ అవుట్ అవుతుందో లేదో నిపుణుల సలహాలు తీసుకోవాలి. లేదంటే మీరే వైద్యుల సహాయం తీసుకుని.. వారు ఇచ్చే డైట్ ప్లానింగ్ని ఫాలో అయితే ఆరోగ్యంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకానీ.. సోషల్ మీడియాలో ఎవరో చెప్పారు కదా అని వాటిని గుడ్డిగా ఫాలో అయితే మాత్రం ప్రాణాల మీదకి తెచ్చుకుంటారు. శరీరానికి కావాల్సిన పోషకాలను డైట్లో అందించాలి. మీరు చేసే డైట్లో అది కుదరక పోతే.. నిపుణుల సలహాలతో ఆ పోషకాలను సప్లిమెంట్స్ రూపంలో అయినా తీసుకోవాలి. డైట్లో ఏ ఫుడ్స్ని ఎక్కువగా తీసుకోవాలో.. ఏ ఫుడ్కి దూరంగా ఉండాలో తెలుసుకోవాలి. వాటి ప్రకారం సమతుల్యమైన డైట్ని తీసుకోవాలి. ఫుడ్ తీసుకోవడం మానేయడం డైట్ కాదు. శరీరానికి అవసరమైన ఫుడ్ని తగినంత మోతాదులో అందిచడమే నిజమైన డైట్.బరువు తగ్గడానికి డైట్ మేజర్ పాత్ర పోషించినా.. మీ లైఫ్ స్టైల్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. మీ నిద్ర, మీరు చేసే పనులు, మీ జాబ్, స్ట్రెస్.. ఇలా ఎన్నో కారణాలు బరువు పెరిగేలా చేస్తాయి. కాబట్టి.. వాటన్నింటిపై కూడా ఫోకస్ చేయాలి. వ్యాయామం, మెడిటేషన్ కూడా మీ డైలీ రొటీన్లో భాగంగా ఉండాలి. శరీరానికి తగినంత నిద్ర కూడా అందించాల్సి ఉంటుందని మరిచిపోకూడదు. అప్పుడే మీరు హెల్తీగా బరువు తగ్గగలుగుతారు. ఏ డైట్ ఫాలో అవ్వాలనుకున్నా.. డైటీషియన్లు, నిపుణులు, వైద్యుల సహాయం కచ్చితంగా తీసుకోవాలని మరచిపోకండి. గుర్తించుకోవాల్సిన మరో విషయం ఏంటంటే.. అందరీ శరీరతత్వం ఒకేలా ఉండదు. కాబట్టి ఎవరికైనా ఓ డైట్ వర్క్ అయితే దానిని మీరు గుడ్డిగా ఫాలో అవ్వకండి. అలాగే వైద్యులు సూచించినా లేదా మీరు ఫాలో అయ్యే డైట్ కూడా మీకు రిజల్ట్స్ లేట్గా ఇవ్వొచ్చు. కాబట్టి కంగారు పడొద్దు. ఆలస్యంగా ఫలితాలు వచ్చినా.. మంచి ఫలితాలు వస్తాయి. ఎక్కడ మిస్టేక్స్ చేస్తున్నారో తెలుసుకుని.. వాటిని కరెక్ట్ చేసుకుని.. హెల్తీగా బరువు తగ్గేలా చూసుకుంటే మంచిది.

# ఓయూలో విద్యార్థుల అందోళన

సికింద్రాబాద్ మార్చి 13,

ఓయూలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్స్ లో కలుషిత ఆహారం అందిస్తున్నారని, కనీస మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారని రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. తినే అన్నంలో బ్లేడు రావడంతో విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. నాణ్యమైన ఆహారం అందించడం లేదని, కనీస మౌలిక వసతులు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన ఆహారం అందించాలని, తమ సమస్యను పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన చేపడుతామని విద్యార్థులు హెచ్చరించారు. కనీస సౌకర్యం కల్పించలేని పరిస్థితిలో ఓయూ అధికారులు ఉన్నారని విద్యార్థులు మండిపడ్డారు.

# ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

కోదాడ మార్చి 13,

యాసంగి సీజన్ లో సాగునీరు విడుదల చేయకపోవడంతో వరి పొలాల రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని సిపిఎం పార్టీ నాయకులు బుర్రి శ్రీరాములు అన్నారు.సూర్యాపేట జిల్లా మునగాల మండలం నెలమర్రి గ్రామంలో ఎండిపోయిన వంట పొలాలను,ఎస్సారెస్పీ కాలువను పరిశీలించారు. ఎండిపోయిన పంట పొలాలకు ఎకరాకు ముప్పై వేల రూపాయల నష్టపరిహారం కేటాయించలని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కౌలు రైతులను సైతం ప్రభుత్వ ఆదుకొని నష్టపరిహారం అందించాలన్నారు. పంట పొలాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వ తీసుకోవాలని కోరారు.తక్షణమే ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు విడుదలచేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.రైతులకు నష్టపరిహారం అందికపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నష్టాల్లో ఐటీ స్టాక్స్...

ముంబై మార్చి 13,

భారత ఐటీ కంపెనీల షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం కుప్పకూలడంతో దేశీయ టెక్ స్టాక్స్ పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌ల ప్రకటన, అమలుతో అమెరికాలో మాంద్యం వస్తుందనే కొత్త భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అక్కడి స్టాక్ మార్కెట్లో పడిపోతున్నాయి. అలాగే అమెరికా మాంద్యంలోకి వెళ్లే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ సమాధానం దాటవేయడం ఇన్వెస్టర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. అగ్రరాజ్యంలో ఆర్థిక వృద్ధి మందగించిన క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల పడుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ల పని తీరుపైనే భారత ఐటీ స్టాక్స్ ఆధారపడి ఉంటాయి.అమెరికా వృద్ధి నెమ్మదించినట్లయితే భారత ఐటీ కంపెనీల రెవెన్యూ పడిపోతుంది. అందుకే భారత ఐటీ కంపెనీల షేర్లపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఐటీ స్టాక్స్ నష్టాల్లో ట్రేడయ్యాయి. నిఫ్టీ ఐటీ సూచీ 2.2 శాతం తగ్గి 36,826 పాయింట్ల స్థాయికి పడిపోయింది. 2024, జులై తర్వాత ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారి. నిఫ్టీ ఐటీ సూచీలో ఉన్న 10 స్టాక్స్ నెగిటివ్ గానే ట్రేడయ్యాయి. అత్యధికంగా ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు 3.2 శాతం మేర పడిపోయాయి. విప్రో, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, కోఫోర్జ్ వంటి కంపెనీల షేర్లు 1 నుంచి 2 శాతం మేర క్షీణత నమోదు చేశాయి. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికాలో మాంద్యం ముప్పు పొంచి ఉందా? అని అడగగా.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమాధానం చెప్పలేదు. ఇన్వెస్టర్లంతా ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ప్రతీకార సుంకాలు పెంచడం కన్స్యూమర్ డిమాండ్ తగ్గిస్తోంది. కార్పొరేట్ పెట్టుబడులు సైతం తగ్గుముఖం పడతాయి. ఈ ఆందోళన క్రమంలో అమెరికా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు నమోదు చేస్తున్నాయి.

3 నెలల్లో 20 శాతం తగ్గిన నిఫ్టీ ఐటీ సూచీ

అమెరికా ఆర్థిక వృద్ధి మందగమనం, మాంద్యం భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఐటీ స్టాక్స్ భారీగా అమ్మేస్తున్నారు. నిఫ్టీ ఐటీ సూచీ మూడు నెలల్లోనే దాదాపు 20 శాతం మేర పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత ఆలస్యం చేస్తుందనే అంచనాలు సైతం ఐటీ స్టాక్స్ పై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి.

# రైతులను ఆదుకోండి

యాదాద్రి మార్చి 13,

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని చెరువులు, బోరు బావులు నమ్ముకుని సాగుచేసిన వరి పంట పొలాలు పుట్ట దశలోనే ఎండిపోతున్నాయి. చెరువుల్లో మీరు ఇంకిపోవడం, భూగర్భ జలాలు అంతకంతకు కిందకి పడిపోవడంతో.. బోర్ల ద్వారా సరిపడ మీరు పొలాలకు అందడం లేదు. దీంతో వాటి మీదనే ఆధారపడి సాగు చేసిన వరి పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఒక్కో ఎకరాకు విత్తనాలు, ట్రాక్టర్ దున్నకం, వరి నాట్లు, పురుగుమందులు, యూరియా, డిఏపి ఎరువులు, కలుపు కూలీల ఖర్చులు మొత్తం దాదాపు 30 వేల రూపాయల పైగా ఖర్చు పెట్టామని.. ఇప్పుడు ఆవులు గేదెలకు వేపాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి బాధిత రైతులకు అండగా నిలవాలని వేడుకుంటున్నారు

# వేములవాడ ఆలయంలో ఆదివారం నుంచి శివ కళ్యాణ మహోత్సవాలు

వేములవాడ మార్చి 13,

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 16 నుండి ఐదు రోజులపాటు శ్రీ శివ కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఆదివారం ఉదయం స్వస్తి పుణ్యా వచనం, అంకురార్పణ, దేవతాహ్వానం, 17 న శ్రీ శివ కళ్యాణం, 19 వ తేదీన రథోత్సవం, 20వ తేదీ రోజున ధర్మగుండంలో త్రిశూలయాత్ర, రాత్రి దేవాలయంలో ఏకాదశావరణలు జరుగుతాయి. ఐదు రోజులపాటు దేవాలయంలో అన్ని ఆర్జిత సేవలు, నిత్య కళ్యాణం, అభిషేకాలు, అన్న పూజలు తదితర పూజలు అన్నిటిని రద్దు చేసినట్లు ఆలయ ఈఓ వినోద్ రెడ్డి తెలిపారు. కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

========================

# మహిళా సాధికారతతోనే సమాజ అభ్యున్నతి

## మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావాలనే పట్టుదలతో సీఎం చంద్రబాబు ఉన్నారు ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

అమరావతి, వెలగపూడి (సచివాలయం): 12 మార్చి 2025

మహిళా సంక్షేమం, భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని ఏపీ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు వివరించారు. బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మహిళా సాధికారత పై సుదీర్ఘంగా మాట్లాడారు.

మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించామని గుర్తుచేశారు. తాజాగా 2025-26 వార్షిక బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ.4,332 కోట్లు కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్‌వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు గారు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం అని పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మార్కాపురంలో రికార్డు స్థాయిలో రూ.5.13కోట్లమేర లక్షకుపైగా డ్వాక్రా ఉత్పత్తులు విక్రయించారు. ఇదొక గిన్నిస్ రికార్డు. అలా సాధించిన గిన్నిస్ రికార్డును సీఎం చంద్రబాబుకు అందచేశారనీ గుర్తు చేశారు. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈలో స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 73 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ.15వేలు ఇస్తామన్నారు. ఈ మేరకు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.9,407 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. గత వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి మహిళలను అవమానించారని దాని పర్యవసానమే 11 సీట్లకు పరిమితమై ఈరోజు శాసనసభకు కూడా రాలేని పరిస్థితికి వచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్త్రీ కంట కన్నీరు రాకుండా చేయాలని సభాముఖంగా విన్నవించారు.నందిగామ నియోజకవర్గంలో ఐదుగురు మహిళలు తోటి కోడళ్ళు తీసుకొని స్వీట్ల వ్యాపారం ప్రారంభించి నెలకు 15000 రూపాయలు సంపాదిస్తున్నారని చెప్పారు. చిన్న మొత్తంలో పచ్చళ్ళ వ్యాపారం ప్రారంభించి విజయం పొంది కుటుంబానికి ఆసరా అయ్యారని గుర్తు చేశారు. మస్తాన్వలి గ్రూప్స్ వారు వైర్లతో బుట్టలు అమ్మి స్టాల్స్ కి వెళ్లి విక్రయించి సంపాదించుకునే పరిస్థితికి వచ్చారని తెలిపారు.

# రేణుకా ఎల్లమ్మ ఆలయంలో తలసాని పూజలు

సికింద్రాబాద్‌పద్మారావు నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయంలో చోరీ జరిగిన నేపథ్యంలో బుధవారం వేద పండితుల సూచనల మేరకు శాస్త్రోక్తంగా ఆలయ సంప్రోక్షణ, అమ్మవారికి అభిషేకం, పంచ హారతులు నిర్వహించారు.

# జియోను చావుదెబ్బకొట్టిన ఎయిర్ టెల్

బెంగళూరు, మార్చి 13

ముఖేష్ అంబానీకి చెందిన జియో సినిమా డిస్నీ గ్రూప్ కు చెందిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్ జట్టు కట్టింది. ఇవి రెండు కలిసి జియో హాట్ స్టార్ గా ఏర్పడ్డాయి. వినోద రంగంలో ఇవి రెండు పెద్ద సంస్థలు కావడంతో.. పోటీ సంస్థలు ఒక్కసారిగా షాక్ కు గురయ్యాయి.ఎంటర్టైన్మెంట్ రంగంలో నెట్ ఫ్లిక్స్, అమెజాన్, ఎయిర్టెల్ వంటివి కూడా ఉన్నాయి. జియో హాట్ స్టార్ కలయికతో పై సంస్థలు ఒకింత కలత చెందాయి. మార్కెట్ మొత్తాన్ని జియో హాట్ స్టార్ దున్నేస్తుందని భయపడ్డాయి. అయితే ఇందులో ఎయిర్టెల్ ముందుగానే మేల్కొంది. జియో హాట్ స్టార్ తో ముప్పు రాకముందే సరికొత్త ప్రణాళిక రూపొందించింది. ప్రపంచ ధనవంతుడు ఎలాన్ మస్క తో జట్టు కట్టింది. మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్‌అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.. దీనిద్వారా స్టార్ లింక్ శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ఎయిర్టెల్ భారత్ లో అందిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలను ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో ఎయిర్టెల్ వివరించింది.. స్టార్ లింక్ కు భారత్ లో ఉన్న నిబంధనలకు లోబడి ఈ ఒప్పందం ఉంటుందని ఎయిర్టెల్ వెల్లడించింది.. ఇరు సంస్థల సంబంధించి ఇటీవల ఒప్పందం కుదరడంతో.. పరస్పరం సహకరించుకుంటామని అంగీకారం తెలిపాయి.. దీని ద్వారా భారత్లో ఎయిర్టెల్ కస్టమర్లకు స్టార్ లింక్ సేవలు అందుతాయి. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీ యూజర్లకు లభిస్తుంది. ప్రపంచ స్థాయి హై స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ సేవలు యూజర్లకు లభిస్తాయి. మారుమూల గ్రామాలకు సైతం వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు లభిస్తాయి.. ఈ ఒప్పందంలో భాగంగా ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ కలిసి స్టార్ లింక్ పరికరాలను యూజర్లకు అందిస్తాయి. హై స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తారు. స్టార్ లింక్ ద్వారా ఎయిర్టెల్ తన నెట్వర్క్ ను విస్తరిస్తుంది. నెట్వర్క్ సామర్థ్యాలను పెంచుకుంటుంది. స్పేస్ ఎక్స్ కూడా ఎయిర్టెల్ కు క్షేత్రస్థాయిలో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటుంది.అమెరికాతో పోల్చుకుంటే భారత్లో ఎంటర్టైన్మెంట్ రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతోంది. దీని ఆధారంగా ప్రతి ఏడాది లక్షల కోట్ల వ్యాపారం జరుగుతోంది. ముఖేష్ అంబానీకి చెందిన జియో సినిమా హాట్ స్టార్ తో జట్టు కట్టింది. భారతదేశంలోనే ఈ ఎంటర్టైన్మెంట్ పరంగా అతిపెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ఇందులో అపరిమితమైన కంటెంట్ యూసర్లకు లభించనుంది. అయితే ఇప్పుడు ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ కలిసి పనిచేస్తున్న నేపథ్యంలో.. త్వరలో ఎంటర్టైన్మెంట్ రంగంలోకి ఇవి రెండు కలిసి బలమైన సంస్థగా ఏర్పడతాయని తెలుస్తోంది. ఇప్పుడైతే వేగవంతమైన నెట్వర్క్ మీద దృష్టి సారించి.. ఆ తదుపరి ఎంటర్టైన్మెంట్ రంగంలోకి ప్రవేశించాలని ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ భావిస్తున్నాయి. జియో రాకముందు మార్కెట్లో ఎయిర్టెల్ దే ఆధిపత్యం ఉండేది. జియో వచ్చిన తర్వాత ఎయిర్టెల్ మార్కెట్ ను కోల్పోవడం మొదలుపెట్టింది. అయితే ఇప్పుడు స్పేస్ ఎక్స్ తో కలిసి జియో నెట్వర్క్ ను మాత్రమే కాకుండా.. జియో హాట్ స్టార్ పై కూడా ప్రతీ కారం తీర్చుకోవాలని ఎయిర్టెల్ భావిస్తోంది. "వేగవంతమైన నెట్వర్క్ త్వరలో సాధ్యమవుతుంది.. తర్వాత ఎంటర్టైన్మెంట్ రంగంలో అసలైన సినిమా మొదలవుతుందని" ఎయిర్టెల్ వర్గాలు చెబుతున్నాయి.

# బెంగళూర్ లో ఐటీ ఉద్యోగుల ఆందోళన బాట

బెంగళూరు, మార్చి 13,

దేశంలో గత కొన్నిరోజులుగా ఉద్యోగుల పని గంటలపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేయాలని ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాగా.. ఆ తర్వాత ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఏకంగా వారానికి 90 గంటలు పనిచేయాలని పేర్కొనడం మరిన్ని తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే వివిధ వర్గాల నుంచి రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నారాయణమూర్తి, ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ లాంటి ప్రముఖులు.. పని గంటలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉద్యోగులు.. దేశంలోనే సిలికాన్ సిటీగా పేరు గాంచిన కర్ణాటక రాజధాని బెంగళూరులో రోడ్డెక్కారు.ఇటు ఉద్యోగం.. అటు కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకోలేక తీవ్ర సతమతం అవుతుంటే.. అదనపు గంటలు పని చేయాలని పరిశ్రమ పెద్దలు పిలుపునివ్వడంపై టెక్ ఉద్యోగులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఇప్పటివరకు తమ అభిప్రాయాలను కేవలం సోషల్ మీడియాలో వెల్లడించి.. తమ నిరసన వ్యక్తం చేయగా.. ఇప్పుడు ఏకంగా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. తాజాగా బెంగళూరు నగరంలోని ఫ్రీడమ్ పార్క్ వద్ద ఇటీవల ఐటీ ఉద్యోగులు ధర్నా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ టెకీల ఆందోళనకు కార్మిక సంఘాల యూనియన్ అయిన సీఐటీయూ మద్దతు తెలపడంతో ఐటీ ఉద్యోగుల ఆందోళనలు మరింత తీవ్ర రూపం దాల్చినట్లు అయింది.టెక్ ఉద్యోగులు వారానికి 70 నుంచి 90 గంటలు పని చేయాలని పలు కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు పేర్కొంటున్నారు. అదే సమయంలో ఉద్యోగుల పని గంటలను ఇప్పుడు ఉన్న 8 గంటల నుంచి 14 గంటలకు పెంచాలని.. బెంగళూరులోని కంపెనీలు కర్ణాటకలో అధికారంలో ఉన్న సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. దీంతో ఐటీ ఉద్యోగులు కన్నెర్ర చేసి.. పని గంటలకు వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని విప్పాయి. ఆరోగ్యకరమైన పని గంటలు-జీవన సమతుల్యత ప్రతి ఉద్యోగి హక్కు అనే నినాదంతో టెకీలు ఇప్పుడు బెంగళూరు నగరంలో ఆందోళన బాట పట్టారు.అయితే టెక్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ మద్దతుగా నిలిచింది. దీంతో ఈ పని గంటల ఉద్యమం క్రమంగా మరింత తీవ్రతరం కాబోతున్నదా అనే చర్చ ఇప్పుడు కర్ణాటకలోని రాజకీయ, కంపెనీల్లో నెలకొంది.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మార్చి 12(భారత శక్తి ): ప్రభుత్వ నిబంధనలకు లోబడే.. గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు హెచ్చరికలు జారీచేశారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో.. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో జేసీ అదితి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదలకు వంటగ్యాస్ భారం కాకుండా.. దీపం-2 పథకం ద్వారా.. వంట గ్యాస్ సిలిండర్ ధర మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తూ.. సంవత్సరానికి 3 సిలిండర్లను ఉచితంగా అందిస్తోందన్నారు. ఈ నేపథ్యంలోరాష్ట్రంలో గ్యాస్ సరఫరా ఎలా జరుగుతోందన్న విషయమై.. ఇవీఆర్ఎస్ సర్వే నిర్వహిస్తోందన్నారు. అయితే.. జిల్లాలో గ్యాస్ సరఫరాపై ప్రభుత్వానికి వినియోగదారుల నుండి అసంతృప్తి కరమైన సందేశాలు అందడం జరిగిందన్నారు. గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్లను ఇంటికి సరఫరా చేసే సమయంలో డెలివరీ బాయ్స్ అదనపు ఛార్జీలను వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు అందడంపై మొత్తాన్ని.. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా పరిగణించడంతో వెంటనే.. క్షేత్ర స్థాయిలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ద్వారా విచారించడం



జరిగిందన్నారు. జిల్లాలో.. అదనపు చార్జీల వసూళ్లకు పాల్పడుతున్న 15 ఏజెన్సీలకు ఇప్పటికే నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వారినుండి సంజాయిషీలను కూడా స్వీకరించడం జరుగుతోందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే గ్యాస్ ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఎస్ఓ రెడ్డి చంద్రిక, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న కడపలో మాజీ సైనికుల భారీ ర్యాలీ

కడప, మార్చి 12(భారత శక్తి ): మాజీ సైనికులు చేసిన సేవలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మాజీ సైనికుల భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి యం.డి.రఫీక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక సేవలు, సంక్షేమ పథకాలు, వితంతువుల గౌరవం, ఆర్థిక సహాయం, వైద్య, ఆరోగ్యసేవలు, పింఛన్, భూ సమస్యలు, విద్యా అవకాశాలు, వైకల్య పింఛన్, సీఎస్డీ సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం, సేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ సైనికుల ర్యాలిని నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

1. గ్రీవెన్స్ పరిష్కారం స్టాళ్లు:

ఈ ర్యాలీలో గ్రీవెన్స్ పరిష్కారం స్టాళ్లు ఏర్పాటు చేయబడతాయి. పింఛన్, %ఋూూాూ% సంబంధిత సమస్యలు, వైకల్య పింఛన్, కుటుంబ పింఛన్, పెండింగ్ అరియర్స్ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. సంబంధిత సమస్యలను తక్షణ పరిష్కారం చూపబడతాయి.

%జుజుూ%, బ్యాంకులు, రికార్డు కార్యాలయాలు, %ూజుజూ (గ్రవఅంశశీఅ%) నుండి అధికారులు హాజరై సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరిస్తారు.

%జుజుూ% మెడికల్ క్యాంప్: వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచిత వైద్య పరీక్షలులు చేసి మందుల పంపిణీ చేయబడుతాయి.

%జుణ% స్టాల్: %జుణ% క్యాంటీన్ కార్డుల పునరుద్ధరణ, అర్హత సమస్యలు, అందుబాటులో ఉన్న వస్తువులు గురించి అవగాహన కల్పించబడుతుంది

రికార్డ్ ఆఫీస్: సర్వీస్ డాక్యుమెంటేషన్, %ూాౠ ××% ఆర్డర్ల సాధ్యం

ఆర్థిక సహాయం బ్యాంక్ స్టాళ్లు: ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సాయం

2. వీరనారీమణులు గౌరవ కార్యక్రమం:

యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల భార్యలకు (వీరనారీమణులు), శౌర్య అవార్డు గ్రహీతలకు ప్రత్యేకంగా సన్మానం. ఈ కార్యక్రమం ద్వారా వారి సేవలను గుర్తించి, వారికి పౌరసత్కా, గౌరవం మరియు సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించడం ముఖ్యమైనది.

3. భూ సమస్యలు %ఐ% చట్టపరమైన పరిష్కారం:

మాజీ సైనికుల కుటుంబాలు వ్యవసాయ భూములు, భూసమస్యలు, విద్య, ఉద్యోగ అవకాశాలు వంటి సమస్యలపై తగు సూచనలు, సలహాలు అందించడంతో పరిష్కారం చూపబడును. వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై సహాయం పొందవచ్చు.

4.ఉద్యోగ %ఐ% పునరుద్యోగ అవకాశాలు:

%DGR (Directorate General Resettlement%), ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు.

5. ఇతర సదుపాయాలు :ఉచిత భోజనం, రవాణా సౌకర్యం అందించబడుతుంది.

మరిన్ని వివరాలకు జిల్లా సైనిక సంక్షేమ అధికారి. కడప మరియు అన్నమయ్య జిల్లా 8688817828 సంప్రదించగలరు.ఉమ్మడి జిల్లాలోని మాజీ సైనికులు, వీరనారీమణులు వారి కుటుంబ సభ్యులు ఈ ర్యాలీకి హాజరై విలువైన సలహాలు, సూచనలు పొంది తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లాల జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# 10 వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి.

## అల్పాహారం పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి







కరీంనగర్, మార్చి 12(భారత శక్తి):విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. బుధవారం బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సేవా సంస్థను అభినందించి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన కలెక్టర్ తిన్న ప్లేట్ ను కడిగి, వారితో కాసేపు



ముచ్చటించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలాజీ సేవాసమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ నంద్న సేవలు అభినందనీయమని అన్నారు. సమయాభావం వల్ల పదో తరగతి విద్యార్థులు ఇంటి నుండి ఏమీ తినకుండా పాఠశాలకు వస్తారని, ఈ అల్పాహారం తీసుకోవడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం వల్ల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింప చేయాలని సేవాసమితి సభ్యులను కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, బాలాజీ సేవా సమితి అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

# జిల్లాను పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తాం: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి







వైయస్సార్ జిల్లా, మార్చి 12(భారత శక్తి ) : జిల్లా సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని, వాటి విలువలు అందరికీ తెలిపే విధంగా ప్రసిద్ధ ప్రదేశాలు ఆలయాలను కలుపుతూ పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ఇంటాక్ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న పురాతన కట్టడాలు, ప్రసిద్ధ ఆలయాలు, బౌద్ధ జైన వారసత్వ ప్రదేశాలు, కళలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక అంశాలపై జిల్లా సంస్కృతి గొప్పదనాన్ని తెలిపే విధంగా సంవత్సరంలో నాలుగు రకాల ఉత్సవాలను జరిపే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు.. ఇందులో కడప ఉత్సవాలు, గండికోట ఉత్సవాలు, పురాతన వారసత్వ ఉత్సవాలు , గుడి సంబరాలు వంటివి ఉండాలని సూచించారు. గుడి సంబరాల్లో భాగంగా సంవత్సరంలో ప్రసిద్ధ ఆలయాల వాటి గొప్పతనాన్ని ప్రజలకు వివరించేలా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.జిల్లాలో వున్న ప్రత్యేకమైన సంస్కృతి, సాంప్రదాయ ఆహార అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే జిల్లాలో ఉన్న టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేసే విధంగా టూరిజం సర్క్యూట్ ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న జానపదాలు, సాహిత్యాలు, కళలు, ఫోక్ డాన్సులు వంటి వాటిపై విద్యార్థుల్లో అవగాహన పెంచాలన్నారు. జిల్లా ప్రాముఖ్యతను తెలిపే విధంగా న్యాచురల్ హెరిటేజ్ టెంపుల్ హెరిటేజ్ కడప సంస్కృతి వంటి వాటిపై పిక్టోరియల్ బుక్ లెట్స్ ను తయారు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఆదిమానవుడు అవశేషాలు కలిగిన ఎర్రగుడిపాడు, చింతకుంట ప్రదేశాలను కలుపుతూ గండికోట పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇంటాక్ కన్వీనర్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో ఇంటాక్ ఆధ్వర్యంలో వారసత్వ సంపద, ఆలయాల పరిరక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వారసత్వ సంపదపై అవగాహన కల్పించే విధంగా హెరిటేజ్ వాక్ లు, పర్యాటక టూర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటాక్ ఆధ్వర్యంలో ఇది మన చరిత అనే మ్యాగజైన్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు జిల్లాలో ఉన్న ప్రజలకు సాంప్రదాయాలు సంస్కృతి పట్ల అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు జిల్లాలో ఉన్న దర్శనీయ స్థలాలు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అలాగే గండికోట వరల్డ్ హెరిటేజ్ గా యునెస్కో గుర్తింపుకోసం కృషి చేస్తున్నట్లు ఇందుకు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలు అందించాలని కోరారు.పర్యాటక ప్రాంతాలను కలుపుతూ కడప దర్శిని అనే సందర్శనలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ ఇంచార్జీ అధికారి సురేష్ కుమార్, టూరిజం మేనేజర్ రామ్ కుమార్,ఇంటాక్ సభ్యులు వీర సుదర్శన్ రెడ్డి,గౌరీ శంకర్, కొండారెడ్డి, లెక్చరర్ గురుమోహన్‌రెడ్డి,రాఘవేంద్రవర్మ, వై జోజి రెడ్డి,పై.వి సుబ్బారెడ్డి, డా.రంగనాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

## - ఆలయ కమిటీ చైర్మన్ గా మద్ది ప్రతాపరెడ్డి





సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, మార్చి 12 :సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరన్న గూడెం గ్రామంలో అతి పురాతనమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో నూతన పాలకమండలిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ కంటెస్టెంట్ పార్లమెంట్ సభ్యులు నీలం మధు ముదిరాజ్, టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈప్రాంతంలో ఎంతో పేరుగాంచిన దేవాలయంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఉందని భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తుంటారు. కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకల్పన చేయాలని పాలకమండలి సభ్యులకు సూచించారు. గతంలో లాగా కాకుండా దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. దేవునికి ఎల్లప్పుడూ సేవచేయాలనే దృక్పథంతో ఉండాలని కోరారు. ప్రతి ఏడాదిలాగా ఈసారి కూడా ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వహించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం వసతి, నీటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి,డైరెక్టర్లుగా యాదగిరి గౌడ్,వీరస్వామి,పోతురాజు ఆశ,గడ్డం జంగారెడ్డి,ఎం.శ్రీనివాస్ గౌడ్,భజరంగ్ సింగ్,పొన్నబోయిన రాజు,పూజారికృష్ణ,ఎం.వీరమల్లేష్,జి. కోటేశ్వర్ గౌడ్,బి. భాస్కర్ గౌడ్,యు.అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ భవిష్యత్ కార్యాచరణను వివరించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్,టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి. నీలం మధు.బీరం గూడ టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్, బొంతపల్లి టెంపుల్ చైర్మన్ లు సురభి నాగేందర్, గౌడ్,సద్ది భాస్కర్ రెడ్డి,గటాటి భద్రప్ప,చంద్రరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి రవీందర్ గౌడ్ పుట్ట నర్సింగరావు వడ్డె కృష్ణ,పటాన్చెరు జిన్నారం గుమ్మడిదల నాయకులు మాజీ ఆలయ డైరెక్టర్లు యాదగిరి గౌడ్ ,వీరస్వామి, ఆషా,శ్రీనివాస్ గౌడ్,బజరంగ్ సింగ్ ,రాజు ,కృష్ణ, కోటేశ్వర్ గౌడ్ ,భాస్కర్ గౌడ్ ,అశోక్ గౌడ్ ,శివ నాగులు ,కార్యకర్తలు భక్తులు భారీ సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేశారు .

# శిశు మందిర్ విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పై శిక్షణా తరగతులు

కరీంనగర్, మార్చి 12(భారత శక్తి):శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు, ఆచార్యులకు భగవాన్ దాస్ హ్యాండ్ రైటింగ్ పై. శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వాచార్యులు, రిటైర్డ్ టీచర్ ఇంగ్లీష్ ఇటాలిక్ హ్యాండ్ రైటింగ్ స్కిల్ డెవలప్మెంట్ విషయంలో 4 రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆచార్యులకు ఇంగ్లీష్ ఫొనెటిక్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగితుందని చెప్పారు.

కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు గాను పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు శ్రీనివాస్, రాపర్తి



శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, తాటి రాజేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మానేర్ ప్రీప్రైమరీ అకాడమిక్ ఎక్స్‌పో%-2025

## ప్రారంభించిన మానేర్ డైరెక్టర్ సునీతా రెడ్డి








కరీంనగర్, మార్చి 12(భారత శక్తి): సాయి మానేరు పాఠశాలలో ప్రీప్రైమరీ అకాడమిక్ ఎక్స్‌పో 2025 పేరిట నిర్వహించిన కార్యక్రమం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. బుధవారం మంకమ్మతోటలోని సాయి మనేర్ లోగల పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు తమ మేధస్సుకు పదను పెట్టి అద్భుతమైన ప్రదర్శనలను చేశారు. రైతుల వేశాధారణలో పలువురు చిన్నారులు హాజరుకాగా ఇస్రో పంపించే స్పేష్ రాకెట్, సేవ్ వాటర్, సేవ్ ట్రీస్, అన్ని రకాల ఫ్రూట్స్, ఆర్మీ సైనికులు, స్పైడర్ మ్యాన్, రాణిరుద్రమాదేవి, జంక్‌పుట్‌కు బైబై లాంటి తదితర ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతకుముందు ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి ప్రారంబించి మాట్లాడారు. చిన్నారి విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శనలు చేశారన్నారు. తల్లిదండ్రులు సైతం రోజుల తరబడి తమ పిల్లల ప్రదర్శనకు తోడుగా నిలువడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశలోనే అన్ని రంగాలపై, అన్ని విషయాలపై అవగాహన కల్పించేందుకే అకాడమిక్ ఎక్స్‌పో 2025 కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి సరితా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలను %ST% జాబితాలో కలపవద్దు :గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి బిమాసాహెబ్

కరీంనగర్, మార్చి 12(భారత శక్తి):ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వీరిని ఎస్టీ జాబితాలో కలపాలని మహబూబ్ నగర్ బిజెపి ఎంపి డీకే అరుణ పార్లమెంట్ లో వ్యాఖ్యానించడాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోడ మోహన్ నాయక్, భీమా సాహెబ్ లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు ఒకే సంయుక్త ప్రకటన విడుదల చేశారు. బిజెపి పార్టీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు గిరిజన తెగలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిందని ఆరోపించారు.గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీకి బోయల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి డిమాండ్ చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

గిరిజన తెగల జాబితాలో కలపాలంటే ఆర్థిక వెనుకబాటు ఒక్కటే ప్రామాణికం కాదన్న విషయం డీకే అరుణ తెలియదని,. గిరిజన తెగల జాబితాలో ఒక కులాన్ని కలపాలంటే రాజ్యాంగ బద్దంగా నియమించిన అనేక కమిషన్లు కొన్ని లక్షణాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పారు. నాగరిక సమాజానికి దూరంగా ప్రత్యేకంగా జీవించాలని, ఏవి వాల్మీకి బోయలకు లేవని గిరిజన సంస్కృతిక అధ్యయన సంస్థ సెంట్రల్ యూనివర్సిటీ ఆంత్రోపాలజీ ద్వారా చేయించిన నివేదికను 2007లోనే ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి నివేదిక నమర్పించిందని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెల్లప్ప కమిషన్ ద్వారా అధ్యయనం చేయించి అసెంబ్లీలో తీర్మానం చేయించారని చెప్పారు.చెల్లప్ప కమిషన్ చల్లని చిత్తు కాగితం అని ఆనాడే గిరిజన సంఘాలు అడ్డుకొని నిలదీశాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్లనే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు బుద్ధి చెప్పారని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి గిరిజన తెగల లక్షణాలు లేకున్నా తన రాజకీయ అవసరాల కోసం తెగల జాబితాలో కలపాలని అనేక కుట్రలు చేస్తోందన్నారు.

దేశంలో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండానే 2023లో దేశవ్యాప్తంగా 15 కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అటువంటి కుట్రలో భాగంగానే తిరిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీసీ జాబితాలో ఉన్న వాల్మీకి బోయలను బలవంతంగా ఎస్టీ జాబితాలో కలిపేందుకు బిజెపి పార్టీ కుట్రపూరితంగానే ప్రశ్నిస్తున్నదని చెప్పారు. వ్యతిరేకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గిరిజన తెగల ప్రజలు,గిరిజన సంఘాలు, గిరిజన మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించాలని బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

# ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు ప్రత్యేక బోధన

## యూనిఫామ్ తో పాటు బ్యాగు, షూ అందజేస్తాం

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్, మార్చి 12(భారత శక్తి): వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేక బోధన అందిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటుక బట్టి కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ చదువుతున్న సుమారు 50 మంది కార్మికుల పిల్లలతో ఒడియా, హిందీలో భాషల్లో మాట్లాడారు. వారికి ఇస్తున్న ఆహారం, బోధన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికుల పిల్లల కోసం యూనిఫామ్, షూ సాక్సులు, బ్యాగు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు పలు రాష్ట్రాల్లో సంచరించే అవకాశం ఉందని, అందువల్ల వారికి ఇంగ్లీషులో బోధించాలని, సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రత్యేక బోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలకు వైద్య పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి సరైన చికిత్స, అనుబంధ ఆహారం అందించాలని ఆదేశించారు. డెంటల్ క్యాంపు నిర్వహించి పరీక్షలు చేయించాలని తెలిపారు. పరిశుభ్రతను, నాణ్యతను గురించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు.

::ఆరవ తరగతి విద్యార్థులకు బోధించిన జిల్లా కలెక్టర్::

గట్టుపుత్కూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇక్కడి ఆరవ తరగతి పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. ఉన్నత రంగాల్లో రాణించేందుకు ఇంగ్లీష్ ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యా రంగానికి బడ్జెట్లో 30శాతం నిధులు కెటాయించాలి




కరీంనగర్, మార్చి 12(భారత శక్తి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కెటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగ ప్రాముఖ్యతను వివరించారు. సమాజం ముందుకు వెళ్ళాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం వుందని అన్నారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ, విద్యారంగంలో చివరి స్థానంలో వుందని తెలిపారు.

ప్రజా పాలకులమని అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత పాలకుల మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయొద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల నిలిపివేసి,మౌలిక సౌకర్యాలు పెంపొందించాలన్నారు.రానున్న బడ్జెట్లో విద్యా రంగానికి అధిక నిధులు కెటాయించి, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశ బోయిన రాము యాదవ్, జిల్లా నాయకులు సురేష్ ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చామనపెల్లిలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ పట్నాలు.

## పాల్గొని పూజలు చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి





కరీంనగర్, మార్చి 12(భారత శక్తి):గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ పట్నాలు, ఎల్లమ్మ మునిరాజ్ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర గంగయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ పట్నాలు వేడుకలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు వడ్లకొండ మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర గంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాలు ఆదివారం రోజు ప్రారంభమై బుధవారం పెద్దపట్నం, ఎల్లమ్మ మునిరాజ్ ల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి.

ఈ సందర్బంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని గౌడ సంఘం నాయకులు గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఆహ్వానించి శ్రీ రేణుక ఎల్లమ్మ పసుపు బొట్టుపెట్టుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, గౌడ సంఘం డైరెక్టర్లు బండపల్లి కొమురయ్య గౌడ్, కైరి నారాయణ గౌడ్, వడ్లకొండ నారాయణ గౌడ్, భూసారపు కొమురయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, గుర్రం ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ





గుమ్మడిదల,(సంగారెడ్డి) భారత శక్తి ప్రతినిధి, మార్చి 12 : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన పాలక మండలి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం పాలక మండలి సభ్యులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి, వారి సలహాలు సూచనలను తీసుకొని బ్రహ్మోత్సవాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సోమయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు యాదగిరి గౌడ్, వీరస్వామి, పోతురాజు, ఆశ శ్రీనివాస్ గౌడ్, బజరంగ్ సింగ్ రాజు కృష్ణ, కోటేశ్వర్ గౌడ్, భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్,సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన వేణు, శంకర్ యాదవ్, లక్ష్మీనారాయణ, గణేష్, మోహన్, రమేష్, ఆంజనేయులు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్





కరీంనగర్, మార్చి 12(భారత శక్తి):అలీం కో సంస్థ సహకారంతో, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని భవిత కేంద్రాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా పంపిణీ చేశారు. ముఖరం పురాలోని భవిత కేంద్రంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు సహాయపకరణాలు పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని భవిత కేంద్రాలలో దివ్యాంగుల ఆలనా పాలన చూస్తున్న సిబ్బంది సేవలు గొప్పవని కొనియాడారు. 108 మంది పిల్లలకు సహాయ ఉపకరణాలు అవసరంగా గుర్తించి, కాలిపర్, వీల్ చైర్, ట్రై సైకిల్ వంటి ఉపకరణాలు అందజేశామని తెలిపారు.

భవిత కేంద్రాల్లో దివ్యాంగుల కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. భవిత సిబ్బందికి కేంద్రంలోఎలాంటి అవసరం ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, భవిత కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ సీపీ ని కలిసిన సుజాతా రెడ్డి



కరీంనగర్, మార్చి 12(భారత శక్తి):కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సీపీ గౌస్ అలంను బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి, అమ్మ స్వచ్ఛంద సంస్థ అధినేత డాక్టర్ పోతుగంటి సుజాత రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేతో స్వాగతం పలికారు.




# రోహిత్ కెప్టెన్సీలో ప్రత్యేకత అదే: సెహ్వాగ్

వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలను టీమ్ఇండియా గెలుచుకుంది. రోహిత్ శర్మనాయకత్వంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని నెగ్గిన భారత్.. అంతకుముందు టీ20 ప్రపంచకప్‌ను సొంతం చేసుకుంది. ఇక గత వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కూ దూసుకెళ్లింది. 37 ఏళ్ల రోహిత్ భవిష్యత్తులో కొనసాగడంపై ఇప్పటికీ సందిగ్ధత నెలకొంది. రిటైర్‌మెంట్ తీసుకోవడం లేదని ప్రకటించినా.. 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్ వరకూ కొనసాగడం కష్టమేనన్న వాదనా ఉంది. అయితే, అతడి కెప్టెన్సీ తీరుపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా రోహిత్‌ను అభినందించాడు. సారథిగా వ్యవహరించిన తీరు అద్భుతమని కొనియాడాడు.

''చాలామంది రోహిత్ కెప్టెన్సీని తక్కువగా అంచనా వేశారు. కానీ, అతడు వరుసగా రెండు ట్రోఫీలను భారత్‌)కు అందించాడు. ఎంఎస్ ధోనీ తర్వాత నిలిచాడు. తన బౌలర్లను వినియోగించుకొనే తీరు, జట్టును హ్యాండిల్ చేసే విధానం బాగుంది. రిజర్వ్ బెంచ్‌కే పరిమితమైన వారితో మాట్లాడే విధానం అద్భుతం. తొలి మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చాడు. ఆ తర్వాత వరుణ్ చక్రవర్తికి ఛాన్స్ ఇచ్చాడు. ఆ సమయంలో తుది జట్టులో అవకాశం రానివారిని సముదాయించాడు. అదే, అతడిని అత్యుత్తమ కెప్టెన్‌గా నిలిపింది. వ్యక్తిగతంగా అతడి గురించి తక్కువగా ఆలోచిస్తాడు. జట్టు కోసం, సహచరుల కోసం ఎక్కువగా ఆలోచించే సారథి. వారిని కమ్‌ఫర్ట్‌గా ఉంచేందుకు ప్రయత్నిస్తాడు. ఎవరైనా అభద్రతాభావంతో ఉంటే సరైన ప్రదర్శన చేయలేరని రోహిత్‌కు తెలుసు. అందుకే, జట్టులో ఏ ప్లేయర్‌లోనూ అభద్రతాభావం ఉండకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటాడు. ఇలా చేయడం వల్ల నాయకుడిగా మెరుగైనట్లే. ఆ విషయంలో రోహిత్ బాగా పనిచేస్తున్నాడు'' అని సెహ్వాగ్ వెల్లడించాడు.

# బీసీసీఐ ఇచ్చేది బ్యాంకుల్లో పెట్టుకొనేందుకా?: రాష్ట్ర సంఘాలపై గావస్కర్ ఫైర్



దేశవాళీ క్రికెట్ వృద్ధి కోసం భారత క్రికెట్ బోర్డు ( ఎద్దఎత్తున నిధులు అందజేస్తోంది. రాష్ట్ర క్రికెట్ సంఘాలకు సబ్సిడీలను ఇస్తోంది. ఫస్ట్ క్లాస్, లిస్ట్ %ూ% క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలనేది బీసీసీఐ ఆలోచన. సెంట్రల్ కాంట్రాక్ట్ క్రికెటర్లు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో దేశవాళీలో ఆడాలని ఇప్పటికే బీసీసీఐ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా పలువురు గత రంజీ ట్రోఫీ మ్యాచ్‌ల్లో ఆడారు. క్రికెట్ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను కొన్ని రాష్ట్ర సంఘాలు సద్వినియోగం చేసుకోకుండా.. సొమ్మును బ్యాంకుల్లో ఉ ంచుకొనేందుకు మొగ్గు చూపడం భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్( %ాబఅఅశ్రీ +ుజుుంఝతీ%)కు ఆగ్రహం తెప్పించింది. ఆటగాళ్లకు భత్యాలు చెల్లించడంతో పాటు మైదానాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉ ందని సూచించారు.

''బీసీసీఐ నుంచి ప్రతి రాష్ట్ర క్రికెట్ బోర్డుకు భారీగానే నిధులు వస్తున్నాయి. వీటిల్లో ఎక్కువ భాగం రాయితీల రూపంలోనే అందుతున్నాయి. కొన్ని సంఘాలు మాత్రం వాటిని వినియోగించకుండా బ్యాంకుల్లో భద్రంగా ఉంచుకుంటున్నాయి. ఆట మెరుగుదల కోసం ఇచ్చిన వాటిని ఎందుకు వాడుకోవడం లేదు. కాబట్టి.. రంజీ మ్యాచ్‌ల్లో ఆడే టీమ్‌లకు బీసీసీఐ ఇచ్చే ఫీజులను ఇకనుంచి స్టేట్ బోర్డులే భరించగలవని అనుకుంటున్నా'' అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

''రంజీల్లో ఆడే ప్లేయర్లకు వచ్చే సీజన్ నుంచి మ్యాచ్ ఫీజును పెంచి ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. అయితే, ఐపీఎల్‌కు ఎంపికైన అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఆర్జించే దానికి.. దేశవాళీలో టాప్ ప్లేయర్ దక్కించుకొనే మ్యాచ్ ఫీజుల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆ లోటును పూరించాలంటే ముంబయి క్రికెట్ అసోసియేషన్‌ను ఇతర రాష్ట్రాల క్రికెట్ సంఘాలు ఫాలో కావాలి. బీసీసీఐ ఇచ్చే భత్యానికి సమానంగా ఆటగాళ్లకు రాష్ట్ర బోర్డులూ ఫీజును ఇవ్వగలిగితే.. డొమెస్టిక్‌లో ఆడే రోజులను బట్టి ప్లేయర్లకు మంచి మొత్తమే దక్కుతుంది. అలా చేయాలంటే బీసీసీఐ ఇచ్చే రాయితీ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలి'' అని సునీల్ గావస్కర్ వెల్లడించారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనలిస్టులు.. ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకొచ్చారు




ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు భారత్, న్యూజిలాండ్ చేరిన సంగతి తెలిసిందే. తుది పోరులో కివీస్‌పై టీమ్ఇండియా ( విజయం సాధించి కప్‌ను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో ఐసీసీ ర్యాంకుల్లోనూ ఫైనలిస్ట్‌లు దూసుకెళ్లారు. మరీ ముఖ్యంగా కీలకమైన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించి జట్టు విజయం సాధించడానికి కారణమైన రోహిత్ శర్మ (756 పాయింట్లు) రెండు స్థానాలను మెరుగుపర్చుకుని టాప్-3లోకి వచ్చాడు. వన్డే బ్యాటర్ల జాబితాలో శుభ్‌మన్ గిల్ (784) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. పాక్ బ్యాటర్ బాబర్ అజామ్ (770) రెండో స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో తక్కువ స్కోరుకే పరిమితమైన విరాట్ కోహ్లీ (736) ఒక్క ర్యాంక్ దిగజారి ఐదుకు పడిపోయాడు. ఫైనల్‌తో సహా ఇతర మ్యాచుల్లో విలువైన పరుగులు చేసిన కేఎల్ రాహుల్ (638) స్థానం కిందికి పడిపోవడం గమనార్హం. అతడు ప్రస్తుతం 16వ ర్యాంకులో ఉన్నాడు.

టాప్ -10 బౌలర్లలో ఇద్దరు భారత ఆటగాళ్లు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (657) ఏకంగా ఆరు స్థానాలను మెరుగుపర్చుకుని రెండులోకి దూసుకొచ్చాడు. భారత చైనామన్ బౌలర్ కుల్‌దీప్ యాదవ్ (650) కూడా మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంకులో నిలిచాడు. శ్రీలంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ (680) అగ్రస్థానంలో ఉన్నాడు. రవీంద్ర జడేజా (616) మూడు స్థానాలను పైకి చేరి పదో ర్యాంక్ సాధించాడు. ఇక వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా ఒక్కడే టాప్ -10లో ఉన్నాడు. అతడు 220 పాయింట్లతో పదో స్థానంలో నిలిచాడు. అఫ్గాన్ ఆటగాడు అజ్మతుల్లా ఒమర్జాయ్ (296)దే అగ్రస్థానం.

# ఆ ట్రెండ్‌కు తెరదించిన గౌతమ్ గంభీర్




భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా వచ్చిన తర్వాత ఎవరూ ఆ బాధ్యతలను నిర్వర్తించలేదు. కానీ, ఇప్పుడు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం పాత పద్ధతులకు స్వస్తి చెబుతూ తనదైన శైలిలో దూసుకుపోతున్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్ఇండియా గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఐపీఎల్ కోసం భారత క్రికెటర్లు సిద్ధమవుతున్నారు. ప్రధాన కోచ్‌గా గంభీర్‌కు దాదాపు రెండున్నర నెలలపాటు జట్టుతో ఉండాల్సిన అవసరం లేదు. కానీ, తదుపరి సిరీస్‌ల కోసం వ్యూహాలను సిద్ధం చేసుకొనేందుకు వెళ్తున్నారు. తాజా కథనాల ప్రకారం.. గౌతమ్ గంభీర్ భారత్ %ూ% జట్టుతో వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. సీనియర్ జట్టు జూన్‌లో ఇంగ్లాండ్‌కు వెళ్లనుంది. ఆలోగా ఇండియా %ూ% జట్టు పర్యటన ఉండనుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

''గత ఆస్ట్రేలియా పర్యటన తర్వాత నుంచి బీసీసీఐ పెద్దలతో గంభీర్ ఇదే విషయంపై చర్చించాడు. భారత్ %ూ% జట్టుతోపాటు అతడు ప్రయాణిస్తే.. రిజర్వ్ బెంచ్‌ను మరింత బలంగా మార్చుకొనే అవకాశం ఉంటుందనేది అతడి అభిప్రాయం. అలాగే భారత్ %ూ% పర్యటనల్లో ఓ కీలక విషయం గుర్తించాడు. ద్రవిడ్ ప్రధాన కోచ్‌గా వచ్చాకనే పరిపూర్ణమైన సిరీస్‌లను నిర్వహించారు. అవి ప్రధాన సిరీస్‌లకు ప్రతిబింబంగా నిలిచేవి. అందుకే, ఇండియా %ూ% జట్టుతో కలిసి వెళ్తే ప్రయోజనం ఉంటుందని గంభీర్ భావిస్తున్నాడు'' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

అప్పుడు ద్రవిడ్.. ఆ తర్వాత వీవీఎస్ లక్ష్మణ్

భారత జట్టు ప్రధాన కోచ్‌గా రవిశాస్త్రి ఉన్నప్పుడు 'ఇండియా %ూ%' టీమ్‌తో కలిసి రాహుల్ ద్రవిడ్ వెళ్లేవాడు. ద్రవిడ్ ప్రధాన కోచ్ అయిన తర్వాత వీవీఎస్ లక్ష్మణ్‌కు ఆ బాధ్యతలు అప్పగించడం జరిగింది. అప్పుడు వీరిద్దరూ ఎన్‌సీఏ చీఫ్‌గా ఉండేవారు. ద్రవిడ్ కోచ్‌గా వెళ్లిపోయిన తర్వాత అంతా లక్ష్మణ్‌కు అవకాశం వస్తుందని భావించారు. కానీ, లక్ష్మణ్‌ను కాదని బీసీసీఐ గంభీర్‌ను ఎంపిక చేసింది.

# ఒకేఒక్క ఫొటో.. విరాట్ రికార్డును అధిగమించిన హార్దిక్



మూడు రోజుల కిందట ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా టీమ్ఇండియా నిలిచింది. ఫైనల్‌లో కివీస్‌ను చిత్తు చేసిన భారత్ మూడోసారి కప్‌ను సొంతం చేసుకుంది. గత (2017) ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరినప్పటికీ పాక్ చేతిలో ఓటమితో రన్నరప్‌కే టీమ్ఇండియా పరిమితం కావాల్సి వచ్చింది. ఆ జట్టులో భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య కూడా ఉన్నాడు. ఇప్పుడు విజేతగా నిలిచిన టీమ్‌లోనూ పాండ్య సభ్యుడే. ఈ క్రమంలో కప్‌ను అందుకొన్న భారత క్రికెటర్లు చేసిన సంబరాలు ఆకాశాన్నంటాయి. ఛాంపియన్స్ ట్రోఫీతో హార్దిక్ పాండ్య దిగిన ఓ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. సోషల్ మీడియాలో గత రికార్డులను అధిగమిస్తూ పాండ్య ఘనత సాధించినట్లు వార్తలు వస్తున్నాయి.

గత టీ20 ప్రపంచకప్‌ను భారత్ గెలిచిన సంగతి తెలిసిందే. ఆ కప్‌తో విరాట దిగిన ఫొటోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశాడు. కేవలం ఏడు నిమిషాల వ్యవధిలోనే మిలియన్ లైక్స్‌ను సొంతం చేసుకుంది

# ఢిల్లీదే ఫైనల్ బెర్తు

ముంబయి

డబ్ల్యూపీఎల్‌లో బెంగళూరుకు ఊరట విజయం. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన ఆ జట్టు ముంబయి ఇండియన్స్‌ను 11 పరుగుల తేడాతో ఓడించింది. మంగళవారం మొదట ఆర్సీబీ 3 వికెట్లకు 199 పరుగులు చేసింది. కెప్టెన్ స్మృతి మంధాన (53బీ 37 బంతుల్లో 6ఐ4, 3ఐ6), ఎలీస్ పెర్రీ (49 నాటౌట్‌బీ 38 బంతుల్లో 5ఐ4, 1ఐ6) సత్తా చాటారు. ఛేదనలో నాట్ సీవర్ (69బీ 35 బంతుల్లో 9ఐ4, 2ఐ6) మెరిసినా.. ముంబయి 9 వికెట్లకు 188 పరుగులే సాధించగలిగింది. స్నేహ్‌రాణా (3/26), ఎలీస్ పెర్రీ (2/53), కిమ్ గార్త్ (2/33) ప్రత్యర్థిని కట్టడి చేశారు.

సీవర్ బాదినా..: భారీ ఛేదనలో ముంబయి ఆరంభంలో మెరుగ్గానే ఆడింది. రెండో ఓవర్లో మూడు ఫోర్లు బాదిన హేలీ మాథ్యూస్ (19) ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చింది. కానీ స్నేహ్‌రాణా ఓవర్ తేడాతో ఓపెనర్లు హేలీ, అమేలియా కెర్ (9)లను ఔట్ చేసి ముంబయిని దెబ్బ కొట్టింది. ఈ స్థితిలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (20), నాట్ సీవర్ నిలిచారు. వీరు కొన్ని షాట్లు ఆడి ముంబయి మరీ వెనుకబడకుండా చూసుకున్నారు. కానీ సాధించాల్సిన రన్‌రేట్‌ను మాత్రం నియంత్రణలోకి తీసుకు రాలేకపోయారు. 60 బంతుల్లో 122 పరుగులు చేయాల్సిన స్థితిలో హర్మన్‌ప్రీత్ ఔట్ కావడంతో ముంబయికి ఎదురు దెబ్బ తగిలింది. నాట్ సీవర్ మాత్రం తగ్గలేదు. సిక్స్‌లతో చెలరేగి స్కోరు పెంచింది. అర్ధసెంచరీ చేసి ప్రమాదకరంగా మారుతున్న ఆమెను పెర్రీ పెవిలియన్ చేర్చింది. 30 బంతుల్లో 71 పరుగులు చేయాల్సి రాగా.. యాస్తిక (4), అమన్‌జ్యోత్ కౌర్ (17), కమలిని (6) తక్కువ స్కోర్లకే వెనుదిరగడంతో ముంబయి ఓటమి అంచున నిలిచింది. ఆఖరి ఓవర్లో 28 పరుగులు అవసరం కాగా.. సజన (23) రెండు సిక్స్‌లు బాది జట్టులో ఆశలు రేపింది. కానీ ఆమెను ఔట్ చేసిన పెర్రీ.. ముంబయి కథ ముగించింది.




మెరిసిన స్మృతి, పెర్రీ: అంతకుముందు బెంగళూరు ఇన్నింగ్స్‌లో స్మృతి మంధాన, ఎలీస్ పెర్రీ ఆటే హైలైట్. ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలిచిన ఈ ఇద్దరూ.. ఆర్సీబీకి భారీ స్కోరు అందించారు. ముఖ్యంగా ఈ సీజన్లో వరుసగా విఫలమైన స్మృతి.. ఆఖరి మ్యాచ్‌లో సత్తా చాటింది. సబ్బినేని మేఘన (26)తో కలిసి తొలి వికెట్‌కు 41 పరుగులు జత చేసి శుభారంభం అందించింది. మేఘన ఔటైనా.. ఎలీస్ పెర్రీ తోడుగా స్మృతి స్కోరు పెంచింది.




# ఎయిర్‌టెల్ బాటలో జియో.. మస్క్ స్టార్‌లింక్‌తో జట్టు


దిల్లీ: ఎలాన్‌మస్క్‌కు చెందిన ఏరోస్పేస్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన డిజిటల్ సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ జట్టు కట్టింది. స్పేస్‌ఎక్స్‌కు పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా ఉన్న స్టార్‌లింక్ సర్వీసెస్.. శాటిలైట్ ఆధారిత టెలికాం సేవలను అందిస్తోంది. వినియోగదార్లకు అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించే దిశగా ఎయిర్‌టెల్ ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకోగా.. తాజాగా జియో అదే బాటలో నడిచింది. భారత్‌లోనూ స్టార్‌లింక్‌కు అనుమతులు లభించిన తర్వాత ఈ రెండు సంస్థలు ఆ సేవలను అందుబాటులోకి తేనున్నాయి.

ఈ ఒప్పందం గురించి జియో నుంచి ప్రకటన వెలువడింది. ''అందరికీ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందేలా చూసేందుకు ఈ భాగస్వామ్యం ఒక కీలక అడుగు. జియో బ్రాడ్‌బ్యాండ్ వ్యవస్థతో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా మా పరిధిని మరింత విస్తరించనున్నాం. ఈ ఒప్పందం ఏఐ ఆధారిత యుగంలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ విశ్వసనీయతను పెంచనుంది'' అని పేర్కొంది. జియో తన రిటైల్ అవుట్‌లెట్లు, ఆన్‌లైన్ వేదికగా స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి తేనుంది. ఈ రెండు కంపెనీలు పరస్పరం తమ ప్రయోజనాలను అందిపుచ్చుకొని ముందుకుసాగనున్నాయని తన ప్రకటనలో పేర్కొంది.

ఇక స్టార్‌లింక్‌తో ఒప్పందంపై స్పందించిన ఎయిర్‌టెల్.. భారత్‌లోని తమ కస్టమర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేయడం వైలురాయిగా అభివర్ణించింది. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీని అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉందని తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా ప్రపంచస్థాయి హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను మారుమూల గ్రామాలకు సైతం అందించేందుకు వీలుపడుతుందని వెల్లడించింది. ఎయిర్‌టెల్ రిటైల్ స్టోర్‌లలో స్టార్‌లింక్ పరికరాలను అందించడం, వ్యాపార వినియోగదారులకు ఎయిర్‌టెల్ ద్వారా స్టార్‌లింక్ సేవలు, మారుమూల గ్రామీణ ప్రాంతాలల్లోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించే అవకాశాలను ఈ కంపెనీలు అన్వేషిస్తాయి. అలాగే, స్టాక్ లింక్.. ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్యాల పెంపుపై పనిచేస్తుంది.

# 6 ఆండ్రాయిడ్ అప్‌డేట్స్‌తో శాంసంగ్ F16

ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ శాంసంగ్ భారత్‌లో తక్కువ ధరలో మరో 5జీ ఫోన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఎఫ్15కి కొనసాగింపుగా గెలాక్సీ ఎఫ్16 5జీ ఖీ) మొబైల్‌ను లాంచ్ చేసింది. ఆరు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో ఈ ఫోన్ విడుదల చేస్తుండడం విశేషం. ప్రారంభ ధర రూ.11,499గా కంపెనీ నిర్ణయించింది.




శాంసంగ్ కొత్త మొబైల్ ఫీచర్ల విషయానికొస్తే.. 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లేతో వస్తోంది. 90రిఫ్రెష్ రేటు, 800నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగిఉంటుంది. మీడియా టెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌తో తీసుకొచ్చారు. ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ7తో పని చేస్తుంది. 50 ఎంపీ ప్రధాన కెమెరా, 5 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా, 2 ఎంపీ మాక్రో కెమెరా ఇచ్చారు. ముందువైపు సెల్ఫీ కోసం 13 ఎంపీ కెమెరా ఇచ్చారు. 5,000%పొూష్ట్ర% బ్యాటరీ, 25%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. యూఎస్‌బీ టైప్– సీ పోర్ట్, అదనపు స్టోరేజీ కోసం మైక్రో ఎస్‌డీ కార్డ్ స్లాట్ సదుపాయం కూడా ఉంది. మార్చి 13 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయని ఫ్లిప్‌కార్ట్ బ్యానర్ చూస్తే స్పష్టమవుతోంది. బింగ్ బ్లాక్, కామ్ గ్రీన్, వైబింగ్ బ్లూ రంగుల్లో లభిస్తుంది.

# అమెరికా మాంద్యం భయాలు వెంటాడాయ్

ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో సూచీలు మిశ్రమంగా ముగిశాయి. సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోగా, నిఫ్టీ లాభంతో ముగిసింది. అమెరికాలో మాంద్యం రావొచ్చనే భయాలతో అంతర్జాతీయ మార్కెట్లు తగ్గాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. ప్రైవేటు రంగ ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేరు 27 శాతానికి పైగా పడటంతో, ఆరంభంలో బీఎస్‌ఈ సెన్సెక్స్ బాగా నష్టపోయినా, తర్వాత కోలుకుని స్వల్ప నష్టాలకు పరిమితమైంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 10 పైసలు లాభపడి 87.21 వద్ద స్థిరపడింది. ఆసియా మార్కెట్లలో టోక్యో, సియోల్ ప్రతికూలంగా ముగియగా, హాంకాంగ్ సూచీ ఫ్లాట్‌గా ముగిసింది. ఐరోపా సూచీలు నష్టాల్లో ముగిశాయి. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు 0.71 శాతం పెరిగి 69.77 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.40,000 కోట్లు పెరిగి రూ.394.25 లక్షల కోట్ల (4.51 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.ూసెన్సెక్స్ ఉదయం 73,743.88 పాయింట్ల (క్రితం ముగింపు 74,115.17) వద్ద ప్రతికూలంగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,663.60 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని, 74,195.17 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 12.85 పాయింట్ల నష్టంతో 74,102.32 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 37.60 పాయింట్ల లాభంతో 22,497.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 షేర్లలో 16 నష్టపోయాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్ 27.17%, ఇన్ఫోసిస్ 2.48%, ఎం అండ్ ఎం 2.08%, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.81%, జొమాటో 1.52%, పవర్‌గ్రిడ్ 1.49%, హెచ్‌యూఎల్ 1.35%, యాక్సిస్ బ్యాంక్ 0.98% చొప్పున పడ్డాయి. సన్‌ఫార్మా 2.76%, ఐసీఐసీఐ బ్యాంక్ 2.49%, భారతీ ఎయిర్‌టెల్ 1.93%, హెచ్‌సీఎల్ టెక్ 1.22% మేర లాభపడ్డాయి.

ఫ్రాన్స్‌కు చెందిన యాంప్లిట్యూడ్ సర్జికల్‌లో మెజార్టీ వాటా (85.6%)ను 256.8 మిలియన్ యూరోల (సుమారు రూ.2,500 కోట్ల)కు కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు జైడస్ లైఫ్ సైన్సెస్ వెల్లడించింది. ఐఐఎఫ్‌ఎల్ క్యాపిటల్ సర్వీసెస్‌కు చెందిన మర్చంట్ బ్యాంకింగ్ విభాగం నిర్వహించే రుణ సమస్యలపై తగిన శ్రద్ధ వహించడం లేదని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ హెచ్చరిక జారీ చేసింది.

# స్వల్ప నష్టాల్లో సూచీలు.. ఐటీ షేర్లలో అమ్మకాలు



ఎ ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. అమెరికాలో వృద్ధి నెమ్మదించడం, ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందనే భయాల నేపథ్యంలో దేశీయ ఐటీ స్టాక్స్ నేడు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అదే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్ యాజమాన్యం నుంచి మదుపర్లలో నమ్మకాన్ని పాదుగొల్పే ప్రకటనలు రావడంతో నిన్న భారీగా పతనమైన బ్యాంక్ షేర్లు.. ఇవాళ 5 శాతం మేర రాణించాయి.

సెన్సెక్స్ ఉదయం 74,270.81 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,102.32) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. తర్వాత స్వల్పంగా కోలుకుంది. ఇంట్రాడేలో 73,598.16 – 74,392.15 మధ్య చలించింది. చివరికి 72.56 పాయింట్ల నష్టంతో 74,029.76 వద్ద ముగిసింది. నిఫ్టీ 27.40 పాయింట్లు కోల్పోయి 22,470.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.21గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.23 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2,922 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# మార్కెట్ల క్షీణత.. ఈక్విటీ ఫండ్స్‌లోకి 26% తగ్గిన పెట్టుబడులు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలు ఎదుర్కొంటున్న వేళ మ్యూచువల్ ఫండ్స్‌లో ఎట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. జనవరితో పోలిస్తే మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు 79 శాతం మేర క్షీణించాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులైతే 26 శాతం తగ్గి రూ.29,303 కోట్లకే పరిమితమైంది. జనవరిలో ఈ మొత్తం రూ.39,687 కోట్లుగా ఉంది. ఈ మేరకు భారత మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను బుధవారం విడుదల చేసింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో జనవరిలో నెలలో అత్యధికంగా రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా.. ఫిబ్రవరి నెలలో తిరోగమనం కనిపించింది. ఈ కేటగిరీ నుంచి రూ.6,525 కోట్ల మేర పెట్టుబడులు తరలిపోయాయి.



ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలోని 11 ఫండ్స్‌లో సెక్టోరల్/ థీమాటిక్ ఫండ్స్ అత్యధికంగా రూ.5,711 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. ఫ్లెక్సీక్యాప్ ఫండ్స్‌లోకి రూ.5,104 కోట్ల ఫండ్స్ తరలివచ్చినట్లు యాంఫీ డేటా పేర్కొంది. డివిడెండ్ ఈల్డ్స్ ఫండ్స్‌లోకి కనిష్ఠంగా రూ.68.75 కోట్లు మాత్రమే వచ్చాయి. ఫోకస్డ్ ఫండ్స్‌లో మాత్రం కొద్ది మొత్తంలో పెట్టుబడులు పెరిగాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడులు 35 శాతం తగ్గాయి. జనవరిలో రూ.5,720 కోట్లుగా ఉన్న ఈ మొత్తం ఫిబ్రవరిలో రూ.3,722 కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోనూ 34 శాతం క్షీణత నమోదైంది. రూ.5,147 కోట్ల నుంచి రూ.3,406 కోట్లకు తగ్గింది.

లిక్విడిటీ ఫండ్స్ మినహా డెట్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీ దాదాపు అన్ని ఫండ్స్‌లోనూ ఫిబ్రవరి నెలలో పెట్టుబడుల్లో క్షీణత నమోదైంది.

మ్యూచుఫల్ ఫండ్స్ ఇండస్ట్రీ పరిధిలో ఉన్న ఏయూఎం 4 శాతం క్షీణించి రూ.64.26 లక్షల కోట్లకు చేరింది.

క్రమానుగత పెట్టుబడి విధానంలో (%వాూ%) పెట్టుబడులు సైతం 2 శాతం క్షీణించి మూడు నెలల కనిష్ఠానికి చేరాయి. జనవరిలో రూ.26,400 కోట్లుగా ఉన్న సిప్ పెట్టుబడులు ఫిబ్రవరిలో రూ.25,999 కు తగ్గుముఖం పట్టాయి.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నడుమ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో సూచీలు తొలుత లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టినప్పటికీ కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం 9:30 గంటలకు సెన్సెక్స్ 3 పాయింట్లు నష్టంతో 74,018 వద్ద.. నిఫ్టీ ( 41 పాయింట్లు కుంగి 22,456 వద్ద ఉన్నాయి.



సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జొమాటో, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బీఐ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇన్ఫోసిస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యాక్సిస్ బ్యాంక్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్సు 2,924.70 డాలర్ల వద్ద కదలాడుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 87.28 వద్ద కొనసాగుతోంది.

అమెరికా మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. ఎస్అండ్‌పీ సూచీ 0.75 శాతం, డోజోన్స్ 1.14 శాతం, నాస్‌డాక్ 0.18 శాతం నష్టపోయింది. ఆసియా–పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 1.67 శాతం, షాంఘై 0.33 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 0.20 శాతం నష్టంతో కదలాడుతుంటే.. జపాన్ నిక్కీ 0.29 శాతం లాభంతో ట్రేడవుతుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు ) మంగళవారం నికరంగా రూ.2,824 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు ( నికరంగా రూ.2,002 కోట్ల షేర్లు కొనుగోలు చేశారు.



# కార్తిక్ ఆర్యన్, శ్రీలీల డేటింగ్ వార్తలు.. హీరో తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు

%ముంబయి: బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ ( నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. "ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం" అని ఆమె తెలిపారు.

నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు వాటికి మరింత ఆజ్యం పోసేలా ఉన్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు.

దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు.

# ఆ సమయంలో నూడుల్స్ తిని బతికాం: నటి

మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు గుర్తుచేసుకున్నారు నటి దియా మీర్జా (. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. కుటుంబసభ్యుల నుంచి అంతగా సపోర్ట్ ఉండేది కాదన్నారు. చాలీచాలని డబ్బుతో జీవితాన్ని కొనసాగించానని తెలిపారు.

"2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబసభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించినప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు.



చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం" అని దియామీర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు.

2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మీర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మీర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' అనే తెలుగు సినిమాలో ఆమె నటించారు.

# తా బాలీవుడ్ బిజినెస్ విధానంలోనే: ఆమిర్ ఖాన్

బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ 60వ పుట్టిన రోజు సందర్భంగా పీవీఆర్ ఐనాక్స్ 'ఆమిర్ ఖాన్ : సినిమా కా జాదూగర్' వేడుకను నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత జావేద్ అక్తర్, ఆమిర్ ఖాన్‌ల మధ్య సంభాషణ జరిగింది. ముంబయి చిత్ర పరిశ్రమ ప్రస్తుత పరిస్థితి ఏమిటి? అసలు సినిమాల్లో ఎందుకు వెనకపడ్డారు? అని అడగ్గా, ఆమిర్ స్పందించారు.. ''ప్రపంచంలో ఎవరైనా ఏదైనా అమ్మడానికి ప్రయత్నించినప్పుడు మనకు అది అవసరమైతేనే తీసుకుంటాం కదా.. ప్రస్తుతం సినీ పరిశ్రమలో కూడా అదే జరుగుతోంది. మా సినిమా వస్తోందని ప్రామోషన్స్ చేస్తున్నాం.. టికెట్ కొనుక్కోని సినిమా చూడండి అంటున్నాం.. ఒకవేళ థియేటర్లకు రాలేదు అనుకోండి. అదే సినిమాను ఎనిమిది వారాల తర్వాత ఓటీటీల్లో ఉచితంగా చూసేలా చేస్తున్నాం. గతంలో నేను సినిమాను కచ్చితంగా థియేటర్‌కు వెళ్లి చూసేవాణ్ని ఎందుకంటే నాకు మరో ఆప్షన్ లేదు. ఇప్పుడలాంటి పరిస్థితి లేదు . అందుకే ప్రేక్షకులు థియేటర్లకు రావడం మానేశారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా మన బిజినెస్‌ను మనమే నాశనం చేస్తున్నాం." అని ఆయన అన్నారు.



# అన్ని సినిమాలకు సంతకం.. ఇంటికివెళ్లి ఏడ్చేవాడిని: ఆమిర్‌ఖాన్

అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్ ( ) పుట్టినరోజును పీవీఆర్ ఐనాక్స్ 'ఆమిర్ ఖాన్ : సినిమా కా జాదూగర్' పేరుతో ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఆమిర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో అవగాహన లేక 10 సినిమాలకు సంతకం చేసి ఇబ్బంది పడినట్లు చెప్పారు.



"నేను నటించిన ఓ సినిమా భారీ విజయాన్ని సాధించింది. ఆ తర్వాత నాకు 300– 400 సినిమా ఆఫర్లు వచ్చాయి. ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలో తెలియక ఒకేసారి చాలా వాటికి సంతకం చేసేశాను. అప్పట్లో కొందరు నటులు ఒకేసారి 50 సినిమాల వరకూ వర్క్ చేసేవారు. అనిల్ కపూర్ 33 సినిమాలు చేశారు. అది చూసి నేను కూడా ఒకేసారి 10 సినిమాలు అంగీకరించాను. కానీ, నేను పనిచేయాలని కలలు కన్న దర్శకులు ఎవరూ నాకు అవకాశాలు ఇవ్వలేదు. నేను సంతకం చేసిన సినిమాల షూటింగ్ ప్రారంభమయ్యాక తప్పు చేశానని అర్థమైంది. రోజుకు మూడు షిఫ్ట్‌లు వర్క్ చేసేవాడిని. ఒత్తిడితో ఇంటికి వెళ్లి ఏడ్చేవాడిని" అని చెప్పారు.

తన పరాజయాల విషయంలో ఎవరినీ నిందించనని ఆమిర్ అన్నారు. "నేను నటించిన ఎన్నో సినిమాలు బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేకపోయాయి. ఒకే ఏడాదిలో మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఈ మూడు సినిమాల ప్రభావం తర్వాత నటించిన ఆరు చిత్రాలపై ఉంటుందని కచ్చితంగా తెలుసు. నేను ఈ విషయంలో ఎవరినీ నిందించను. ఎందుకంటే ఈ పరిశ్రమలో ఇలాంటివి సహజం" అని అన్నారు.

# ఏడిస్తేనే హిట్టయితే పది గంటలు ఏడుస్తా

'యువతరంతో పాటు కుటుంబ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే సినిమా 'దిల్‌రూబా'(. దీంట్లో ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టే అసభ్యకరమైన సన్నివేశాలు, మాటలు ఒక్కటి కూడా ఉండవు. సినిమా ఆద్యంతం ఎక్కడా బోర్ కొట్టదు" అన్నారు హీరో కిరణ్ అబ్బవరం. 'క' విజయం తర్వాత ఆయన నుంచి వస్తున్న చిత్రమే 'దిల్‌రూబా'. విశ్వ కరుణ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఈ నెల 14న రానున్న నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు కిరణ్.



"ఇదొక న్యూఏజ్ కమర్షియల్ సినిమా (%ణఅశ్రీతీబఝ%). 'క' తరహాలో దీంట్లో ఏదో ఉంటుందనైతే ప్రేక్షకులు అంచనాలు పెట్టుకోకూడదని మేము ముందే కథేంటో చెప్పేశాం. ఇది పూర్తిగా హీరో క్యారెక్టరైజేషన్‌పై నడిచే కథగా ఉంటుంది. ఈ రోజుల్లో మనం 'సారీ', 'థ్యాంక్స్' అనే పదాల్ని ఎలా పడితే అలా వాడేస్తున్నాం. కానీ, దీంట్లో హీరోకి అలా చెప్పడం నచ్చదు. ఆ రెండు మాటలకు ఓ గొప్ప విలువ ఉందనేది తన భావన. అలా అతను ఓసారి సారీ చెప్పకపోవడం వల్ల ఎలాంటి పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వచ్చింది.. అసలు తను సారీ చెప్పకపోవడానికి వెనకున్న బలమైన కారణమేంటన్నది ఆసక్తికరంగా ఉంటుంది. మాజీ ప్రేయసి వచ్చి హీరో ప్రేమను గెలిపించడమనే పాయింట్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఇది తప్పకుండా మహిళలు గర్వంగా ఫీలయ్యే చిత్రంలా ఉంటుంది''.

మాజీ ప్రేయసి శత్రువు కాదు!

"సంక్రాంతికి వస్తున్నాం', 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' చిత్రాల్లాగే ఇది కూడా మాజీ ప్రేయసితో ముడిపడి ఉన్న కథైనప్పటికీ వాటికీ దీనికి ఏమాత్రం పోలిక ఉండదు. ఇప్పటిదాకా వచ్చిన సినిమాల్లో మాజీ ప్రేయసి వల్ల గొడవలు జరగడం లేదంటే ఆ పాత్రను వినోదాత్మకంగా చూపించడం చూశాం. కానీ, ఈ చిత్రంలో మాజీ ప్రేయసితోనూ స్నేహాన్ని పంచుకోవచ్చు.. వాళ్లేమీ శత్రువులు కాదనే మంచి పాయింట్‌ను చూస్తారు. ఈ చిత్రం చేసే క్రమంలో నేను కూడా వ్యక్తిగతంగా కొంత మారాను (%ణఅశ్రీతీబఝ ౯శీతీఎ%). ప్రతి చిన్న దానికి సారీ, థ్యాంక్స్ చెప్పి ఆ మాటలకు ఉన్న విలువ తీయొద్దు అనుకున్నా. తన పాత్ర పూరి జగన్నాథ్ సినిమాల్లోని హీరోల్లా బలమైన క్యారెక్టరైజేషన్‌తో ఉంటుంది".

అది బాధాకరం!

''సింపతీ వల్ల సినిమాలు ఆడతాయనడంలో అర్థం లేదు. 'క' సినిమా అమ్మ కడుపు మీద చేసిన సినిమా. ఆ నేపథ్యంలోనే నాకోసం మా అమ్మ పడిన కష్టాన్ని గుర్తు చేసుకుంటూ 'క' వేడుకలో భావోద్వేగభరితంగా మాట్లాడా. కానీ, బాధాకరంగా దాన్ని కొందరు సింపతీ అన్నారు. నిజానికి చాలా మంది హీరోలు వాళ్ల తల్లిదండ్రుల గురించి.. కుటుంబ నేపథ్యాల గురించి ఏదో సందర్భంలో చెప్తుంటారు. అది తప్పేం కాదు. కానీ, కొందరు దీన్ని సింపతీ కోణంలో చూడటం వల్ల.. భవిష్యత్తులో నా వాళ్ల గురించి ఏమైనా చెప్పాలన్నా మనస్ఫూర్తిగా ఏం మాట్లాడలేనేమోనని అనిపిస్తోంది. ఈరోజుల్లో ప్రేక్షకులు చాలా తెలివైనవాళ్లు. బలమైన కంటెంట్ ఉంటేనే సినిమాలు చూస్తారు. 'క'లో అలాంటి కంటెంట్ ఉంది కాబట్టే విజయం సాధించింది. అలా కాదు.. ఓ హీరో అరగంట మైకు పట్టుకుని ఏడిస్తేనే సినిమా హిట్టవుతుందంటే నేను పది గంటలు ఏడుస్తా. సింపతీతో సినిమాలైతే ఆడవు".

# అందుకే వేరే పరిశ్రమపై దృష్టి పెట్టలేదు: మోహన్‌లాల్

ఇండస్ట్రీలో సూపర్ స్టార్‌గా ఎదగడం కంటే ఆ స్టార్‌డమ్‌ను నిలబెట్టుకోవడం కష్టం. మలయాళ హీరో మోహన్‌లాల్ ఇప్పటికీ నాలుగున్నర దశాబ్దాలుగా అగ్ర కథానాయకుడిగా కొనసాగుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తనకు ఇంత గుర్తింపు రావడానికి కారణం మలయాళ పరిశ్రమ అని, అందుకే దీన్ని వీడి మరో పరిశ్రమపై దృష్టిపెట్టలేదని తెలిపారు. మలయాళ ప్రేక్షకులు మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎప్పుడూ ఆదరిస్తారన్నారు.

మలయాళంలో నటించడం వల్లే మీకు గుర్తింపు వచ్చిందని భావిస్తున్నారా అనే ప్రశ్నకు మోహన్‌లాల్ ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అవునన్నారు. "ఇతర భాషల్లో అవకాశాలను వెతుక్కుంటూ వెళ్లకుండా ఇక్కడే నటించాలని నిర్ణయించుకున్నాను. ఇతర భాషల్లో ఎన్నో అవకాశాలు వచ్చాయి. మలయాళ పరిశ్రమ ఉత్తమ చిత్రాలను తెరకెక్కిస్తుంది. సాంకేతికంగానూ అభివృద్ధి చెందాం. ఇక్కడి ప్రేక్షకులకు సినిమాలపై ఉన్న అభిమానం వల్లే గొప్ప చిత్రాలు వస్తున్నాయి. కళాత్మక చిత్రాలు నిర్మించడంలోనూ ఈ ఇండస్ట్రీ ఎప్పుడూ ముందుంటుంది. అందుకే ఇతర పరిశ్రమలతో పోలిస్తే ఇక్కడ గొప్ప సినిమాలు తెరకెక్కుతున్నాయి. ఈ మార్పు రాత్రికి రాత్రే వచ్చింది కాదు.. కాలక్రమేణా అభివృద్ధి చెందింది. ఇలాంటి గొప్ప పరిశ్రమలో భాగమైన నేను మరో ఇండస్ట్రీ వైపు ఎందుకు చూడాలి?" అని మోహన్‌లాల్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

# పొట్ట కుడివైపు నొప్పికి కారణం?

ఇక్కడ కొంత స్పష్టత అవసరం. ఆకలి ఎలా ఉంది? సాధారణంగానే ఉందా, పూర్తిగా మందగించిందా? రెండో విషయం, బరువు ఏమైనా తగ్గిపోయారా? ఈ రెండు లక్షణాలు కనుక ఉంటే, వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. ముట్లు ఆగిపోయి అయిదేండ్లు దాటింది కాబట్టి, ఒవేరియన్ మాస్ (అండాశయ కణుతుల్లాంటివి) ఏమైనా ఉందా అనేది పరీక్షించాలి. అందుకు, అల్ట్రాసౌండ్ స్కాన్ చేయించుకోవాలి. ఫలితాల్లో తేడా కనిపిస్తే కొన్ని రక్తపరీక్షలు రాస్తారు. అవీ చేయించుకోండి. ఈ సమయంలో కణుతులు ఏర్పడే అవకాశం ఉంది. ఒక వేళ కణితి ఉంటే, అది ఏ రకమన్నది రక్త పరీక్షలో తేలుతుంది.



దాదాపు 75 శాతం కణుతులు క్యాన్సర్‌కు సంబంధించినవి కాకపోవచ్చు. మిగతా 25 శాతమే ప్రమాదకరం. వెంటనే మంచి గైనకాలజిస్టును సంప్రదిం చండి. ఏం భయం లేదు.

# గుండె నుంచి చర్మం వరకు..

# గుడ్డుతో బోలెడు ప్రయోజనాలు..

గుడ్డు.. వెరీగుడ్ ఫుడ్. తక్కువ ఖరీదైనది.. ఎన్నో పోషకాలు కలిగి ఉన్నది. దీనిలో అతి తక్కువగా 78 క్యాలరీలు ఉంటాయి. గుడ్డులో విటమిన్ ఏ, బీ2, బీ5, బీ12, ఫోలేట్, ఫాస్పరస్, సెలీనియం ఉండి మనకు కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి. అన్ని వయసుల వారు తినే ఏకైక ఆహారం ఇది. పచ్చసొనలో ఉండే కోలెస్ట్రాల్ అన్ని రకాల జీవక్రియలకు ఉపయోగపడుతుంది. వీటిని తినడం ద్వారా స్ట్రోక్, కార్డియాక్ మరణాలు, కార్డియోవాస్కులార్ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ నివారణకు తెల్ల సొన ఎంతో తోడ్పడుతుంది. ఉదయం వేళ గుడ్డును అల్పాహారంగా తీసుకుంటే ఊబకాయం నుంచి బయటపడొచ్చు.



గుడ్లలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువసేపు ఆకలికాకుండా మనల్ని ఉంచడంలో సాయపడుతుంది. శరీరం బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు పెరగాలనుకునే వారు కూడా గుడ్లను తినొచ్చు.

విటమిన్ డీ దొరుకుతుంది..

గుడ్డు సొనలో విటమిన్ డీ ఉంటుంది. విటమిన్ డీ.. ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా అవసరం. కండరాల పనితీరును ప్రోత్సహించడంలో కూడా సాయపడుతుంది.

మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది..

ఇది మెదడును అభివృద్ధి చేయడంలో సాయపడుతుంది. నాడీ వ్యవస్థ ప్రభావవంతంగా పనిచేయడంలో తోడ్పడుతుంది. ఇందులో లభించే కోలిన్, లూటిన్ మంటలను తగ్గిస్తాయి. జ్ఞాపకశక్తి సమస్యలను దూరం చేస్తాయి.

రోగనిరోధక వ్యవస్థ మెరుగవుతుంది..

గుడ్లలో లభించే సెలీనియం, విటమిన్ఏ, బీ12, జింక్ కారణంగా రోగనిరోధక శక్తి మెరుగవుతుంది. మనకు సత్వరమే శక్తి అందాలంటే గుడ్లు తినాలి.

గుండెకు ఎంతో ఆరోగ్యం..

గుడ్లు తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది. గుడ్డులోని కోలిన్ గుండె జబ్బులకు కారణమయ్యే అమినో యాసిడ్ హోమోసిస్టీన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది. అంతేకాకుండా శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది.

గర్భిణులకు మంచిది..

గర్భిణులు నిత్యం గుడ్లు తప్పనిసరిగా తీసుకోవడం అలవర్చుకోవడం ద్వారా ఫోలిక్ యాసిడ్ అందుతుంది. ఫోలిక్ యాసిడ్ పుట్టుకతో వచ్చే లోపాలను నివారిస్తుంది. అయితే, పూర్తిగా ఉడికినవి మాత్రమే తినాలి.

కళ్ల ఆరోగ్యం మెరుగు..

కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఆహారంలో గుడ్లను చేర్చుకోవడం అత్యుత్తమం. గుడ్లలో ఉండే లూటిన్, జియాక్సంతిన్ కండరాల క్షీణతను, కంటి శుక్లం సమస్యలను నివారించడంతోపాటు కంటి చూపును మెరుగుపరుస్తుంది.

చర్మానికి మంచిది..

గుడ్లు తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఆరోగ్యకరమైన చర్మాన్ని కూడా వృద్ధి చేస్తుంది. ఇది కణజాలం విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. చర్మానికి అవసరమైన తేమను అందిస్తుంది.

చివరగా..

ఫ్రై చేసిన గుడ్లు తినాలా లేక ఉడకబెట్టిన గుడ్లు తినాలా..? పచ్చి కోడిగుడ్డు తినొచ్చా..? అని చాలా మందిలో ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమవుతుంటాయి. అయితే, బాగా ఉడకబెట్టిన గుడ్లను తినడమే చాలా మంచిది. పచ్చిగా తింటే బయోటిన్‌తో కలిసిపోయి దాన్ని శరీరం వినియోగించుకోకుండా అడ్డుకుంటుంటుంది. పచ్చ సొన, తెల్ల సొన రెండూ తిన్నా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే, మందులతో పెరిగే ఫారం కోడి గుడ్లను తినడం తగ్గించాలి. ఇకపోతే గుడ్డు పెంకుకు అందులోని పోషకాలకు ఎలాంటి సంబంధం ఉండదని గుర్తుంచుకోవాలి.

# కిడ్నీ కిల్లర్స్

నొప్పిని తగ్గిస్తాయనో, హానికర సూక్ష్మజీవులను నాశనం చేస్తాయనో.. రోగులు దీర్ఘకాలం పాటు ఉపయోగించే పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ ప్రాణాంతకంగా మారుతున్నాయి. మూత్రపిండ వ్యాధులకు దారితీస్తున్నాయి. కాబట్టి, ఆ తరహా ఔషధాలు అనివార్యం అయినప్పుడు.. తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా.. మూత్రపిండ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని చెబుతున్నారు వైద్య నిపుణులు.

శరీరంలో ప్రధాన వ్యవస్థ.. మూత్ర పిండాలు. రక్తాన్ని శుద్ధి చేయడంలో, రక్త పోటును నియంత్రించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో లేకపోతే కిడ్నీలు ప్రమాదంలో పడినట్టే. కాబట్టి బీపీ, షుగర్ ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, జీవితకాలం మందులు వాడేవారు, పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్‌కు అలవాటుపడిన వారు.. తరచూ మూత్ర పిండాల పనితీరును పరీక్షించుకోవడం ఉత్తమం. అందులోనూ, ఈ మధ్యకాలంలో కిడ్నీ వ్యాధులు పెరిగిపోతున్నాయి. డయాలసిస్ రోగుల సంఖ్య కూడా అధికం అవుతున్నది. మనదేశంలో 17 శాతం మందికి కిడ్నీ జబ్బులు ఉన్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఎందుకు వైఫల్యం?

మూత్రపిండాల వైఫల్యానికి తొలికారణం మధుమేహం. రెండో కారణం హైపర్‌టెన్షన్. మూడో కారణం కిడ్నీలో రాళ్లు.. ఇవన్నీ కాకుండా.. విచ్చలవిడిగా మందుల వాడకమూ రోగుల పాలిట గండంగా మారుతున్నది. అందులోనూ పెయిన్ కిల్లర్స్ తొలి ముద్దాయిగా నిలుస్తున్నాయి. బీపీ, షుగర్, క్యాన్సర్, హెచ్ఐవీ, టీబీ, కాలేయ వ్యాధులు, గుండె రుగ్మతలు, థైరాయిడ్, ఆర్థరైటిస్ హైరిస్క్ రుగ్మతల కేటగిరీలోకి వస్తాయి. ఈ వ్యాధి గ్రస్తులు చాలాకాలం పాటు శక్తిమంతమైన మందులు, పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. అవన్నీ శరీరంపై దుష్ప్రభావం చూపుతాయి. మూత్రపిండాలనూ దెబ్బతీస్తాయి. కాబట్టి, ఆ పరిధిలోకి వచ్చేవారు కనీసం సంవత్సరానికి ఒకసారి కిడ్నీ ఫంక్షనింగ్ టెస్ట్‌లు చేయించుకోవాల్సిందే.

రెండురకాల ప్రభావాలు

మూత్రపిండాలపై మందుల ప్రభావం రెండు రకాలుగా ఉంటుంది. అందులో ఒకటి.. అక్యూట్ కిడ్నీ డిసీజ్, సంక్షిప్తంగా ఏకేడీ. రెండోది.. క్రానిక్ కిడ్నీ డిసీజ్. దీన్నే సీకేడీగా వ్యవహరిస్తారు. తరచూ ఏకేడీకి గురయ్యేవారు సీకేడీ దశలోకి వెళ్లిపోయి అంతిమంగా డయాలసిస్ స్థితికి చేరుకుంటారు. సాధారణంగా, తొంభై రోజుల్లోపు కిడ్నీ సమస్యలతో బాధపడే వారిని ఏకేడీ రోగులుగా పరిగణిస్తారు. తొంభై రోజులు దాటితే సీకేడీ రోగుల కింద లెక్క కడతారు.



అక్యూట్ కిడ్నీ డిసీజ్ (ఏకేడీ)

కొన్నిరకాల మందులు వాడుతున్న సమయంలో మూత్రపిండాల పనితీరు మందగిస్తుంది. అలా రోగి మూత్రపిండాల సామర్థ్యం తగ్గిపోయిన మొదటి ఏడు రోజుల కాలాన్నీ 'అక్యూట్ కిడ్నీ ఇంజురీ'గా పరిగణిస్తారు. ఆ తరువాత నుంచి.. 90 రోజుల లోపు వరకు 'అక్యూట్ కిడ్నీ డిసీజ్' అంటారు. మందులు మానేసిన తర్వాత, అక్యూట్ కిడ్నీ డిసీజ్ రోగుల్లో మూత్రపిండాల పనితీరు మళ్లీ మెరుగుపడవచ్చు.

ఈ మందులు విషాలే..

తాత్కాలికంగా రోగికి ఉపశమనాన్ని కలిగించే కొన్ని ఔషధాలు మూత్రపిండాల విషయంలో మాత్రం.. దీర్ఘకాలంలో విషతుల్యంగా మారుతాయి. ప్రాణాంతకం అవుతాయి.

పెయిన్ కిల్లర్స్.

యాంటిబయాటిక్స్.

ఎసిడిటీ కోసం వాడే పీపీఐఎస్ (ప్రొటాన్ పంప్ ఇన్‌హిబిటాస్)

నాటు వైద్యం (కషాయాలు, మూలికలు, పసర్లు వంటివి)

హెచ్ఐవీ, క్యాన్సర్ ఔషధాలు.

క్రానిక్ కిడ్నీ డిసీజ్(సీకేడీ)

దీర్ఘకాలం నుంచీ కిడ్నీ సమస్యలు ఉన్న రోగి క్రమంగా డయాలసిస్ వైపు వెళ్తాడు. అంటే, మూత్రపిండాల వైఫల్యానికి చేరువ అవుతాడు. మనదేశంలో ఏటా కొత్తగా 2 లక్షల నుంచి 5 లక్షల మంది డయాలసిస్ దశకు చేరుతున్నారు. వీరిలో సంవత్సరానికి 10 వేల మందికి మాత్రమే మూత్రపిండాల మార్పిడి జరుగుతున్నది. మిగిలిన 4.9 లక్షల మంది డయాలసిస్‌పైనే ఆధారపడాల్సి వస్తున్నది. దీనికి ప్రధాన కారణం డయాబెటిస్, హైపర్‌టెన్షన్ తదితర కారణాలతో పాటు విచ్చలవిడిగా పెయిన్

కిల్లర్స్, యాంటిబయాటిక్స్ వాడటం. దీంతో కిడ్నీలు పూర్తిగా దెబ్బతింటాయి. ఆ ఫలితంగా, అక్యూట్ ఆన్ క్రానిక్ కిడ్నీ డిసీజ్‌కు గురవుతున్నారు. అంటే, పదేండ్ల తర్వాత రావాల్సిన డయాలసిస్ దశ రెండేండ్లకే వచ్చేస్తున్నది.

డయాలసిస్ సంకేతాలివే..

శరీరంలో వ్యర్థ జలాలు పేరుకుపోయి (యూరినిక్ టాక్సిన్స్).. పొటాషియం, ఆమ్లాలు పెరిగిపోయి.. రక్తంలో పోగైన సీరం క్రియాటిన్ శరీరంలోని ఇతర భాగాల పనితీరుమీద దుష్ప్రభావం చూపినప్పుడు.. రక్తంలో విషపూరిత పదార్థాలు అధికమైపోయి, ఆకలి పూర్తిగా మందగించినప్పుడు.. వాటినిడయాలసిస్ సంకేతాలుగా చెప్పవచ్చు.

కిడ్నీల పనితీరు ఆధారంగా..

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మూత్రపిండాల పనితీరు పరీక్షలు చేయించుకోవాలి. ఆ నివేదికల ఆధారంగా నిపుణులు మందుల డోసేజీ నిర్ణయిస్తారు. కిడ్నీలపై చెడు ప్రభావం చూపే మందులను మార్చడమో, డోసేజీ తగ్గించడమో చేస్తారు. అదే సమయంలో..

సీరం క్రియాటిన్

ఈజీఎఫ్ఆర్

యూరినరీ ప్రొటీన్ ఎస్టిమేషన్ .. పరీక్షలు రుగ్మతను బేరీజు వేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి.

రక్తంలో క్రియాటిన్ పెరిగినా, యూరిన్‌లో ప్రొటీన్ పెరిగినా మందులు మార్చాల్సి ఉంటుంది.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు 'నెఫ్రో టాక్సిక్' మందులు వాడకూడదు. ఇవి నేరుగా మూత్రపిండాలను దెబ్బతీసే ఔషధాలు.

వైద్యుడి సిఫారసుతో సంబంధం లేకుండా.. ప్రతి చిన్నదానికి మందులు వాడటం మంచిదికాదు. అందులోనూ పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ అస్సలు వాడకూడదు

తరచూ ఎసిడిటీ మందులు (పాంటాప్రాజాల్, ప్యాన్ తదితర మందులు) వేసుకోవడం ప్రమాదకరం.

ఏ వ్యాధి విషయంలో అయినా.. చికిత్సలు, శస్త్ర చికిత్సలకంటే.. ముందస్తు జాగ్రత్తలే ఉత్తమం. ప్రతి రుగ్మతకు ముందూ శరీరం కొన్ని సంకేతాలను పంపుతుంది. వాటిని అర్థం చేసుకోవాలి. జాగ్రత్తపడాలి. జీవనశైలిని మార్చుకోవాలి. దురలవాట్లను వదిలించుకోవాలి. మూత్రపిండాలకు సంబంధించి.. మూత్ర విసర్జనలో వచ్చే మార్పులను గమనంలోకి తీసుకోవాలి. తరచుగా మూత్ర విసర్జన జరిగినా, మూత్రంలో రక్తం కనిపించినా, మూత్రంలో బుడగలు, నురగలు ఎక్కువైనా, కళ్ల చుట్టూ ఉబ్బు ఏర్పడినా.. ప్రమాద సంకేతాలుగానే అర్థం చేసుకోవాలి. తక్షణం వైద్యులను సంప్రదించాలి. చిట్కాలు, పసరు మందులను ఆశ్రయించడమంటే.. నిండు ప్రాణాలను బలిపెట్టడమే.

# బాల్యానికి.. కీళ్ల నొప్పులు!

బడి వయసు బాలబాలికల్లో ముప్పై శాతానికిపైగా కీళ్ల నొప్పులతో బాధపడుతున్నట్టు తాజా అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలో పిల్లల్లో కీళ్ల నొప్పుల లక్షణాలు, చికిత్సపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. చిన్నారులలో కనిపించే ప్రధాన సమస్యలివి.. గ్రోయింగ్ పెయిన్స్ మూడు నుంచి ఏడేండ్ల చిన్నారుల్లో మోకాళ్లు, కాళ్లు, తల, ఛాతీలో నొప్పిగా, పొడుస్తున్నట్లుగా ఉండే సమస్యను 'గ్రోయింగ్ పెయిన్'గా పిలుస్తారు. ఇది సాయంత్రం లేదా రాత్రివేళల్లో తలెత్తి.. తెల్లారేసరికి మాయమైపోతుంది.



ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్లలో నొప్పి లేదా వాపు ఉంటే.. 'జువెనైల్ ఇడియోపతిక్ ఆర్థరైటిస్' అంటారు. ఇది పిల్లల కదలికలు, శారీరక పటుత్వంపై ప్రభావం చూపిస్తుంది. సమస్యను సకాలంలో గుర్తించి, చికిత్స అందించకపోతే.. ఎముకల పెరుగుదల మీద దుష్ప్రభావం పడుతుంది. తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.

ల్యుకేమియా

రక్తం, అస్థిమజ్జకు వచ్చే క్యాన్సర్ ఇది. ఈ వ్యాధి ప్రధానంగా ఎముకలు, కీళ్ల నొప్పులకు కారణమవుతుంది.

లూపస్

రోగ నిరోధక శక్తి క్షీణతకు సంబంధించిన ఆటోఇమ్యూన్ రుగ్మత ఇది. చాలావరకు, అమ్మాయిల్లో టీనేజ్‌లో వస్తుంది. జ్వరం, వెంట్రుకలు రాలిపోవడం, కీళ్లనొప్పులు, వాపులు, అలసట, చర్మం, ముక్కు మీద దద్దుర్లు ప్రధాన లక్షణాలు.

పశువులను పీడించే పిడుదుల నుంచి వ్యాపించే బొరేలియా బర్గ్‌డార్ఫెరి అనే బ్యాక్టీరియా ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్ ఇది. పిడుదులు కుట్టడం ద్వారా పిల్లలకు వ్యాపిస్తుంది. కీళ్లనొప్పులు, అలసట, జ్వరం, వణుకు, ముఖ పక్షవాతం (ఫేషియల్ పెరాలసిస్) ప్రధాన లక్షణాలు.పరిస్థితి తీవ్రతను బట్టి డాక్టర్లు రక్త పరీక్షలు చేయిస్తారు. ఎక్స్‌రే తీయిస్తారు. ఈ నొప్పులకు ఎసిటామినాఫెన్ లేదా ఐబుప్రొఫెన్ లాంటి పెయిన్ కిల్లర్లు కొంత ఉపశమనాన్ని ఇస్తాయి. కాలి, తొడ కండరాలను సాగదీసే వ్యాయామాలను చేయిస్తారు.

# మరో మార్గమూ ఉంది!

కొందరిలో చనుమొన రొమ్ముల్లోకి పూర్తిగా చొచ్చుకుపోయి.. ఆ ప్రదేశంలో చిన్నపాటి గుంతలా కనిపిస్తుంది. అలాంటప్పుడు స్తన వ్యాయామంతో కొంతమేర సమస్య పరిష్కారం అవుతుంది. అయినా ఇబ్బంది తీరకపోతే 'నిపిల్‌షీల్డ్' అనే పరికరాన్ని ఉపయోగించవచ్చు. ఇది సాసర్ ఆకారంలో ఉంటుంది. మధ్యలో రంధ్రం ఏర్పాటుచేసి ఉంటారు. ఈ రంధ్రాన్ని చనుమొనపై వచ్చేలా రొమ్ముపై ఉంచి బిగుతైన బ్రా ధరించాలి. దీనివల్ల ఎరియోలా చుట్టూ ఒత్తిడి కలిగి చనుమొన బయటికి వచ్చేసి.. నిపిల్‌షీల్డ్‌లోని రంధ్రంలోకి వెళ్తుంది. దీన్ని గర్భధారణ మధ్యదశ నుంచి వాడాలి. మొదట్లో ఒకటి రెండు గంటలు ధరిస్తూ.. క్రమంగా రోజంతా వాడాలి.

గర్భధారణ సమయంలో చనుమొన కొంత మొద్దుబారి ఉంటుంది. దీంతో నొప్పిగా అనిపించదు. ఒకవేళ నొప్పిపుడితే కాసేపు తీసివేయవచ్చు. డిస్పోజబుల్ సిరంజ్‌తో చేసే ఇన్వెర్టెట్ నిపిల్ వైద్యం కూడా మంచి ఫలితాన్ని ఇస్తుంది.10 మి.లీ. ప్లాస్టిక్ డిస్పోజబుల్ సిరంజ్ ముందు భాగాన్ని బ్లేడుతో కోసిన తర్వాత పిస్టన్‌ను తీసేసి.. కోసిన వైపు రంధ్రంగుండా బయటి గొట్టంలోకి దూర్చాలి. సిరంజ్‌లోకి ప్రవేశించేలా.. గాలి దూరకుండా రొమ్ముపై ఉంచి, పిస్టన్‌ను కొంత బయటికి లాగి, ఒక నిమిషం పాటు ఉంచాలి. దీనివల్ల చనుమొన పొడవు పెరుగుతుంది. ఆ తరువాత సిరంజ్ తీసి శిశువుకు పాలు తాగించవచ్చు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy